తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 294 పేజీలు : 10+4 వెల : 6.50




ఉత్తరాఖండ్‌లోని టెన్నెల్‌లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ పరిశీలిస్తున్న సిఎం పుష్కర్ సింగ్


టెన్నెల్ వద్ద కూలీలు

# తుదిదశకు 'టన్నెల్' రెస్క్యూ ఆపరేషన్

డెహ్రాడూన్, నవంబర్ 23: ఉత్తరాఖండ్ సిల్క్యారా టన్నెల్ కుప్పకూలిన ఘటనలో అందులో చిక్కుకుపోయిన 41 మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. విదేశీ నిపుణులతో పాటు ఎన్డిఎంఏ, ఇతర ఏజెన్సీలు గత 12 రోజులుగా వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా వారి ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 52 మీటర్ల దూరంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు మరో 10 మీటర్లు డ్రిల్లింగ్ చేస్తే సరిపోతుంది. వారిని విజయవంతంగా బయటకు తీసుకురావచ్చు. తాము మిమ్మల్ని రక్షించే పనుల్లో దగ్గరకు వచ్చామని కార్మికులకు ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉత్తరకాశీ సొరంగం వద్దకు స్థానిక గ్రామస్తులు దేవతామూర్తులను పల్లకీలో అక్కడికి తీసుకువచ్చారు. టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుపోయినప్పటి నుంచి స్థానికంగా ఉన్న ప్రజలు వారిని రక్షించాలంటూ దేవతలను ప్రార్థిస్తున్నారు. ఈ రోజు డోలీలో దేవీదేవతలను సొరంగం ఉన్న ప్రాంతానికి తీసుకువచ్చారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ 41 మందిని రక్షించడానికి డ్రిల్లింగ్ పనులు మరో రెండు గంటల్లో పూర్తవుతాయని, కార్మికులు, రెస్క్యూ టీం ఇద్దరూ ప్రమాదంలో ఉన్నారని అన్నారు. కార్మికులను చేరుకోవాలంటే మొత్తం 57 మీటర్ల డ్రిల్లింగ్ చేయాల్సి ఉంటే ప్రస్తుతం 47 మీటర్ల లోతు వరకు పనులు పూర్తయ్యాయి. కార్మికుల చికిత్స కోసం ఇప్పటికే ప్రమాదం జరిగిన స్థలంలో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయి. వీరికి చికిత్స అందించేందుకు 41 బెడ్లతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

# కెసిఆర్ నకిలీ నోటు

>> ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని, ఆ బాధ్యత మీరు గెలిపించబోతున్న మీ ఎమ్మెల్యే ఒడితల ప్రణవ్‌బాబు చేతులమీదుగా శ్రీకారం చుట్టనున్నట్లు నియోజకవర్గ ఓటర్లకు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అభయం ఇచ్చారు. ఎమ్మెల్సీ పదవి కోసం, కమీషన్ల కోసం కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసినవాళ్లు ఈ ప్రాంతంలో ఉన్నారని, ఎమ్మెల్యే పదవికంటే ఎమ్మెల్సీ పదవి పెద్దదని ఆ విషయాన్ని మరిచి, దొరగారి గడిలో గ్లాసులో మందు పోసి గ్లాసులు కడుగుతున్నారని రేవంత్‌రెడ్డి పరోక్షంగా బిఆర్ఎస్ నాయకునిపై విరుచుకుపడ్డారు. ఆత్మ గౌరవం పేరిట ఈటల నయవంచన.. హుజూరాబాద్ నియోజకవర్గం నుండి ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్‌ను ఈ ప్రాంత ప్రజలు ఒక్కొ చేసి గెలిపిస్తే ఆత్మ గౌరవ పేరిట నయవంచనకు గురిచేసాడని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్న మూడు సంవత్సరాల నుండి నయాపైస తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పాపాన పోలేదని ఈటల రాజేందర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. హుజూరాబాద్ అభివృద్ధిని మరిచి, గాలిలో తిరుగుతున్నాడని, అసమర్థ నాయకుడని, ఆయన చురకలు అంటించారు. హుజురాబాద్ ప్రజలకు ఏమి చేయనోడు..ఏకుట్లో రాయి తీయలేనివాడు.. ఎట్లో రాయి తీస్తానన్న చందంగా" హుజురాబాద్ ప్రజలను విడిచిపెట్టి గజ్వేల్‌లో పోటి చేయడం విడ్డూరంగా ఉందని రేవంత్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈటల రాజేందర్ సానుభూతి మాటలకు మరోసారి మోసపోవద్దని రేవంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టాలని ఆయన కోరారు. హుజురాబాద్ ప్రజలు తమ ఓటు హక్కుతో కేసిఆర్‌కు గుణపాఠం చెప్పాలని ఆయన సూచించారు. హుజురాబాద్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురాలని ఈ ప్రాంతం కోసం తనతో పాటు ప్రొఫెసర్ కొదండరాం, బల్మూరి వెంకట్‌లు పార్టీ విస్తృత కోసం ప్రణవ్‌బాబును గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే దేశ మాజీ ప్రధాని పివి నర్సింహారావు అని, ఎం సత్యనారాయణరావు, చొక్కారావు, శ్రీపాదరావు, దామోదర్‌రెడ్డి గొప్ప గొప్ప నాయకులు పాలించిన గడ్డ అన్నారు. ఈ సారి జరుగుతున్న ఎన్నికల్లో కేసిఆర్ పాలనను బొందపెట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలన్నారు. ఇక్కడ కోవర్ట్ నాయకులు ఎక్కువ.. కేసిఆర్‌తో ఎక్కడ జెడిసికొట్టింది.. పంపకాల కాడ వచ్చిందా..? స్థిరచరాస్తుల కాడ వచ్చిందా..? తెలియదు కానీ, కేసిఆర్‌తో యుద్ధం చేస్తున్నానంటూ కేంద్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గానికి ఎమైన నిధులు తెచ్చావా..? అని రేవంత్‌రెడ్డి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించారు. ప్రణవ్‌బాబు లాంటి యువకుడు రాష్ట్రంలో 30లక్షల మంది యువకులకు ఆదర్శమని, నిరుద్యోగులంతా ఆదివిత ప్రభుత్వంపై సైనికుల మాదిరిగా తిరుగుబాటు చేసి, ఓటు హక్కుతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హుజురాబాద్‌లో ప్రణవ్‌బాబును ఎమ్మెల్యే గెలిపిస్తే పివిజిల్లా ఏర్పాటును నా బాధ్యతగా తీసుకుంటానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కొదండరాం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నర్సింహారావు, ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు నాగ మధుయాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె సుగుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 847221
2nd Prize Rs.7000/- 57325
3rd Prize Rs.3500/-
23500 24286 43469 53261 56281
57860 62787 65043 94525 97577
4th Prize Rs.200/-
0597 1967 2191 2588 5419 5849 6569
7511 8617 9044
5th Prize Rs.100/-
0003 0814 2223 2551 3939 4070 6775
8863 9266 9467
6th Prize Rs.50/-
0113 2069 3859 5518 7202 8049 9293
0149 2276 3910 5688 7265 8249 9345
0331 2360 3923 5929 7281 8272 9400
0404 2417 4048 6047 7399 8285 9422
0596 2504 4105 6092 7555 8386 9514
0708 2516 4188 6230 7567 8480 9727
1105 2820 4193 6497 7639 8553 9764
1363 2840 4395 6522 7786 8570 9904
1448 2970 4554 6564 7880 8695 9933
1466 3013 4563 6711 7907 8783 9947
1596 3376 4632 6739 7955 8935
1607 3462 4679 6860 7957 8963
1839 3474 5051 7010 7999 9057
1845 3719 5132 7046 8018 9123
2029 3738 5287 7132 8027 9234

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 198318
2nd Prize Rs.7000/- 20327
3rd Prize Rs.3500/-
06763 12250 17131 23930 32379
35102 42218 52778 60969 75407
4th Prize Rs.200/-
0363 0738 2202 2601 6484 6746 8051
8442 8551 9404
5th Prize Rs.100/-
0105 1811 3282 4445 5191 5416 5554
6829 7603 8197
6th Prize Rs.50/-
0116 1711 3462 4778 6088 7061 8325
0136 1775 3538 4822 6105 7117 8345
0151 1893 3615 4847 6220 7137 8545
0163 2090 3836 4904 6307 7153 8951
0211 2143 3935 4959 6423 7289 8961
0277 2192 4153 5082 6427 7336 9550
0358 2350 4214 5083 6664 7543 9741
0399 2370 4231 5113 6692 7547 9756
0492 2431 4237 5218 6741 7665 9785
0815 2575 4282 5356 6883 7779 9894
1167 2629 4285 5434 6975 7792
1313 2867 4292 5482 7036 7901
1458 3083 4443 5559 7044 8011
1564 3149 4562 5644 7046 8218
1599 3166 4722 5833 7053 8322

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 739775
2nd Prize Rs.7000/- 63588
3rd Prize Rs.3500/-
05857 20569 40174 57829 65051
69842 69996 70368 84236 95407
4th Prize Rs.200/-
0355 3708 3742 3862 3935 4950 5314
5430 6806 7401
5th Prize Rs.100/-
0189 1726 3741 4528 4997 5496 6928
7603 7681 8327
6th Prize Rs.50/-
0391 2081 3212 4270 5500 7663 8870
0787 2106 3324 4317 5576 7697 9184
0873 2192 3349 4335 5800 7703 9221
0962 2193 3479 4463 5875 7708 9257
1032 2213 3565 4552 5969 7772 9269
1040 2355 3587 4633 6251 7961 9495
1091 2418 3707 4755 6304 7976 9553
1118 2485 3812 4926 6354 7986 9708
1370 2608 3836 4963 6391 8077 9772
1402 2624 3842 5191 6531 8115 9941
1691 2681 3848 5361 6893 8455
1728 2931 3993 5401 6975 8457
1966 3055 4130 5411 7100 8597
2013 3064 4176 5434 7405 8714
2037 3168 4259 5471 7411 8854

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 669350
2nd Prize Rs.7000/- 34000
3rd Prize Rs.3500/-
19054 30660 38154 38821 49446
63219 65396 68915 84269 92139
4th Prize Rs.200/-
0267 0468 0603 2786 2860 3735 4898
5754 8597 8868
5th Prize Rs.100/-
0066 0205 0463 1492 1690 5066 5231
7019 8170 9075
6th Prize Rs.50/-
0005 1563 2805 4315 5780 6557 8831
0234 1597 2819 4319 5791 6758 8954
0237 1716 3286 4365 5801 6962 9220
0248 1740 3341 4645 5887 7217 9358
0415 1877 3393 4743 5941 7348 9394
0460 1956 3600 4861 5946 7358 9519
0510 1957 3644 5081 5976 7371 9710
0527 2031 3745 5083 6014 7540 9789
0765 2184 3797 5235 6046 7550 9812
0925 2266 3930 5308 6381 7827 9843
1036 2372 4022 5407 6427 8241
1258 2395 4115 5529 6449 8255
1360 2516 4117 5547 6490 8405
1389 2726 4204 5559 6536 8557
1469 2758 4242 5732 6556 8728

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 223349
2nd Prize Rs.7000/- 18496
3rd Prize Rs.3500/-
20289 34797 39715 43759 44895
48828 72526 90354 92959 95559
4th Prize Rs.200/-
1288 2342 2413 2908 2996 3739 5117
5972 6192 7072
5th Prize Rs.100/-
0958 1101 1661 2223 2565 3238 3440
6356 7166 8849
6th Prize Rs.50/-
0043 1452 2956 4247 6324 8241 9496
0248 1611 2981 4511 6372 8474 9508
0250 1723 2998 4558 6546 8479 9518
0270 1725 3185 4659 6678 8580 9521
0279 1885 3231 4740 6725 8638 9558
0301 2180 3283 4819 6886 8737 9572
0539 2260 3484 4856 6955 8777 9708
0716 2302 3494 5228 7439 8865 9742
0769 2386 3526 5252 7571 8906 9901
0881 2517 3544 5438 7650 9012 9988
1070 2599 3600 5737 7902 9148
1139 2621 3613 5740 7981 9173
1156 2625 3628 5863 8118 9291
1289 2695 3955 5927 8130 9334
1401 2869 4019 5971 8189 9484

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 469909
2nd Prize Rs.7000/- 56752
3rd Prize Rs.3500/-
01425 06313 51269 53748 54579
60546 78711 88764 90869 95966
4th Prize Rs.200/-
0484 0714 0987 1264 1943 2190 2662
5885 6075 9407
5th Prize Rs.100/-
0308 2901 5018 5155 6110 6502 7259
8687 9801 9956
6th Prize Rs.50/-
0027 1745 3313 4632 6178 8037 9183
0086 1837 3506 4738 6232 8198 9219
0191 1892 3610 4773 6306 8343 9220
0192 1900 3623 4862 6480 8593 9288
0297 1968 3688 4918 6542 8718 9352
0311 2084 3953 5246 6817 8760 9380
0509 2107 3955 5294 6887 8892 9464
0531 2138 4044 5364 6927 8904 9629
0610 2174 4080 5491 7065 8910 9890
0664 2344 4165 5552 7072 9000 9944
0801 2413 4180 5583 7168 9040
1031 2914 4228 5615 7431 9062
1227 3034 4325 5862 7517 9077
1262 3070 4468 5871 7847 9085
1631 3213 4524 6096 8015 9173

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 619270
2nd Prize Rs.7000/- 68917
3rd Prize Rs.3500/-
10951 39250 42350 45582 47657
61227 67140 68480 79706 87599
4th Prize Rs.200/-
0377 0943 1401 3360 4350 4878 5390
7942 9136 9480
5th Prize Rs.100/-
0108 0865 1155 3179 7738 8088 9021
9079 9868 9873
6th Prize Rs.50/-
0018 0616 2652 3674 5467 7634 9190
0082 0656 2655 3680 5544 7644 9244
0143 0826 2661 3716 5674 7660 9280
0144 0997 2684 3943 5801 7745 9448
0158 1045 2714 4064 6216 7815 9494
0178 1087 2939 4132 6238 8129 9509
0186 1207 3050 4175 6587 8136 9556
0209 1438 3055 4341 6787 8168 9652
0278 1527 3072 4398 6983 8290 9940
0284 1857 3192 4503 7073 8308 9989
0374 2182 3316 4711 7192 8727
0404 2213 3355 5071 7318 8889
0468 2312 3518 5122 7356 8922
0536 2318 3641 5195 7484 8984
0592 2479 3662 5455 7499 9000

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 169514
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
07056 14455 24270 25595 26257
28506 36614 42048 73370 90953
4th Prize Rs.200/-
0390 0832 3644 4326 6100 7478 9127
9341 9666 9990
5th Prize Rs.100/-
0834 1908 4067 4907 5367 6307 6944
7664 8121 8143
6th Prize Rs.50/-
0088 1380 2939 4134 5816 7473 9068
0222 1410 3041 4411 5836 7725 9091
0260 1478 3099 4494 6132 7751 9563
0271 1662 3235 4769 6272 7945 9625
0290 1863 3255 4817 6288 7952 9709
0394 1892 3344 4844 6329 8180 9770
0425 1961 3362 4896 6427 8355 9804
0487 2334 3444 4919 6534 8417 9814
0593 2457 3636 4928 6613 8435 9900
0679 2463 3716 4981 6736 8465 9937
0961 2512 3745 5362 7031 8514
1140 2673 3821 5614 7156 8657
1178 2747 3915 5741 7277 8669
1211 2755 3944 5790 7282 8674
1362 2790 4048 5814 7301 8706

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 157750
2nd Prize Rs.7000/- 59732
3rd Prize Rs.3500/-
10071 13726 18034 25223 25939
45983 70105 92526 97240 99009
4th Prize Rs.200/-
0173 2251 2274 2829 3488 3975 4820
6784 7465 8678
5th Prize Rs.100/-
1293 2451 2953 3280 4659 5835 6015
7267 8802 9258
6th Prize Rs.50/-
0015 1761 2580 4214 5550 6706 8654
0174 1838 2586 4240 5722 6828 8658
0387 1858 2683 4500 5766 7030 8677
0553 1866 2751 4551 5876 7039 8820
0555 1948 2801 4767 6007 7305 8916
0731 1956 2974 4879 6082 7352 9280
0838 1988 3034 4929 6328 7417 9322
0963 2009 3176 4961 6391 7626 9829
0970 2171 3413 5039 6447 7705 9949
1082 2201 3633 5097 6458 7841 9984
1099 2424 3636 5162 6460 7851
1113 2428 3720 5316 6496 7868
1227 2447 3889 5390 6517 8262
1315 2455 4020 5469 6523 8427
1671 2552 4046 5481 6559 8618

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 454153
2nd Prize Rs.7000/- 68250
3rd Prize Rs.3500/-
09830 38366 45549 46065 54152
71614 79972 80025 83522 96752
4th Prize Rs.200/-
0977 1341 1444 2370 2531 2680 5673
7624 7653 8267
5th Prize Rs.100/-
0782 2735 4267 4373 4687 5352 5720
6224 7996 9329
6th Prize Rs.50/-
0003 1781 3290 4966 6393 7770 9134
0304 1811 3433 4972 6588 7854 9208
0320 1890 3476 5106 6717 7877 9343
0413 1920 3499 5242 6757 7934 9382
0439 2175 3527 5434 6795 7968 9442
0732 2460 3578 5465 6825 7988 9640
0734 2470 3599 5683 6887 8216 9778
0761 2486 3683 5812 6988 8450 9795
0770 2597 3735 5864 7006 8475 9870
0964 2630 4320 5931 7041 8477 9996
1105 2768 4363 6002 7100 8547
1135 2864 4630 6009 7111 8658
1360 2896 4700 6117 7156 8671
1503 2918 4730 6132 7160 8929
1665 2932 4944 6332 7227 9102

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 859758
2nd Prize Rs.7000/- 72290
3rd Prize Rs.3500/-
15938 26182 26700 37625 48285
48884 59560 61341 61720 83331
4th Prize Rs.200/-
0673 1009 1876 4093 5420 5730 6630
6691 8342 8509
5th Prize Rs.100/-
0132 0832 1667 2117 4789 5490 6095
6689 7977 8639
6th Prize Rs.50/-
0033 1695 2877 4613 6139 7949 9082
0081 1699 2879 4759 6382 8103 9092
0148 1743 2884 4847 6412 8148 9157
0191 1795 3231 4946 6497 8324 9334
0314 1912 3427 5066 6615 8334 9537
0424 1933 3514 5158 6739 8412 9576
0464 1959 3585 5213 6873 8561 9611
0485 2018 3625 5282 7188 8641 9696
0516 2091 3648 5429 7229 8695 9740
0524 2103 3761 5496 7247 8727 9957
0552 2107 4159 5709 7301 8758
0608 2108 4289 5718 7392 8817
0765 2154 4392 5850 7501 9033
1153 2794 4418 5856 7511 9061
1253 2810 4592 5880 7660 9071

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 647350
2nd Prize Rs.7000/- 47403
3rd Prize Rs.3500/-
14729 25301 36565 47886 58355
58868 69779 82448 82896 93311
4th Prize Rs.200/-
4711 4762 4803 7100 7343 7379 7504
8030 8306 9770
5th Prize Rs.100/-
0164 0460 2871 3628 4193 4485 4668
4967 5707 9127
6th Prize Rs.50/-
0045 1573 3429 4496 6149 7750 9279
0056 1790 3459 4851 6257 7832 9417
0093 1847 3488 4863 6319 7888 9455
0253 1856 3507 4919 6511 8088 9488
0818 2349 3571 4920 6564 8107 9544
0827 2493 3648 5002 6625 8120 9683
1056 2525 3700 5022 6677 8222 9692
1128 2536 3734 5064 6690 8227 9725
1147 2576 3756 5310 6876 8558 9771
1156 2884 3822 5312 7064 8784 9917
1187 2923 4022 5603 7322 8873
1274 2963 4077 5700 7338 9034
1380 3156 4276 5721 7449 9151
1490 3256 4446 5824 7642 9161
1563 3276 4490 6106 7673 9253

# తెలంగాణలో క'ర్ణాటకం'!

>> ఉపముఖ్యమంత్రి పోయి శివకుమార్ ప్రచారం చేయడం విడ్డూరమని కుమారస్వామి విమర్శలతో దాడులు చేస్తున్నారు.కర్నాటకలో ఐదుగంటలు వ్యవసాయంకు ఇస్తామని చెప్పి రెండుగంటలు కూడా ఇవ్వడంలేదని కుమారస్వామి ఆరోపణలు గుప్పిస్తున్నారు. కర్నాటక ముఖ్యమంత్రి సిఎం సిద్ధరామయ్య కొడుకు యతీంద్ర సమాంతర ప్రభుత్వ నడుపుతూ ట్రాన్స్‌ఫర్‌లు కూడా ఆయన రూపొందించిన జాబితాతోనే జరగుతున్నాయని విడియో సాక్ష్యాలతో బయటపెట్టారు. యతీంద్ర ఆధ్వర్యంలో క్యాష్ ఫర్ ట్రాన్స్‌ఫర్ స్కామ్,ఉపముఖ్యమంత్రి శివకుమార్ పై కార్పొరేట్ సోషనల్ రెస్పాన్స్‌బిలిటి ఫండ్ దుర్వినియోగంపై కుమాస్వామి విమర్శలకు సమాధానంచెప్పుకోలేని పరిస్థితి దాపురించింది. రైతలుకు బోగస్‌హామిలు జాతీయ పార్టీలు ఇస్తున్నాయని ఆరోపిస్తూ ఇందిరాపార్కు వద్ద కర్నాటక రాజ్యరైతు సంఘం బుధవారం ధర్నా నిర్వహించినారు. కనీస మద్దతు ధర ఇవ్వడంలో జాతీయపార్టీలు విఫలమైనాయని ఆరోపణలు చేస్తూ నిరసన చేశారు.కర్నాటక రైతులు మోసమోయారని మీరు మోసపోవద్దని తెలంగాణ రైతలకు ధర్నాలతో విజ్ఞప్తిచేశారు. దేశంలో ఉన్న రైతులు జాతీయ పార్టీలను తిరస్కరించాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నా చేయడాన్ని తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఇబ్బందిగా మారింది. ధర్నా ప్రదేశంకు కాంగ్రెస్ శ్రేణులు చేరుకొని వారిని అడ్డుకొనే ప్రయత్నం చేశారు. మొత్తానికి కర్నాటక ఆరు గ్యారెంటీలు బలం అనుకుంటే వాటిని సరిగా అమలు చేయడంలేదని పొరుగు రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షం తెలంగాణ గడ్డపై గట్టిగా వినపడేలా విమర్శల దాడి మొదలు పెట్టింది. దీనితో కర్నాటక మంత్రులు వచ్చి గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశం పెట్టి వివరణ ఇచుఉ్చకోవాల్సి వస్తున్నది. మంత్రులు మునియప్ప, ప్రియాంకఖర్గే , కర్నాటక విద్యుత్ శాఖ మంత్రి ,కె.సి.జార్జ్, ఎమ్మెల్సీ బికె హరిప్రసాద్, వంటి నాయకులు వివరణ ఇచ్చుకుంటున్నారు. కర్నాటక విద్యుత్‌శాఖ మంత్రి కర్నాటకలో ఎంత సమయం విద్యుత్ ఇస్తున్నారనే అంశాన్ని స్పృశించకుండా తెలంగాణలో ఇచ్చే కరెంటుకు కారణం కాంగ్రెస్ గత పాలన వైభవం వల్లే అని భాష్యం చెప్పుకున్నారు.కర్నాటక విద్యుత్ పాలసిపై కెసిఆర్ కెటిఆర్ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరి గాంధీభవన్‌లో గురువారం వేట్ చేశాడు కూడా..

# ధర్మయుద్ధం చేస్తున్నాం

>> సంక్షేమానికై పనిచే స్తున్న బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాల సాధనకు జనసేన పాటుపడుతుందన్నారు. రాష్ట్రంలోని 100 స్థానాల్లో బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తుండగా 8 స్థానాల్లో జనసేన పోటీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీ స్థాపించడానికి గల కారణాన్ని పవన్‌కళ్యాణ్ గుర్తు చేశారు. నల్లగొండ జిల్లాలో తమ్ముడు సినిమా విజయవంతానికి వచ్చినప్పుడు ఫ్లోరోసిస్ భాదితులను చూడగానే తన మనస్సు కలచివేసిందన్నారు. సూర్యాపేట జిల్లాలోని బిజెపి, జనసేన అభ్యర్థులందరినీ గెలిపించాలని కోరారు. జై తెలంగాణ జై భారత్ నినాదంతో పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని ప్రారంభించారు. సూర్యాపేటకు చేరుకోగానే ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన అభ్యర్థులు సంకినేని వెంకటేశ్వరరావు, మేకల సతీష్‌రెడ్డి, కడియం రామచంద్రయ్య, శ్రీలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నటుడు ప్రకాశ్‌రాజ్‌కు ఇడి నోటీసులు

>> యజమానుల ఇళ్లపై ఈడీ దాడులు చేసింది. ఈ క్రమంలోనే రూ.100 కోట్ల మేర మోసం జరిగినట్లు గుర్తించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా విచారణకు హాజరు కావాలని ప్రకాశ్‌రాజ్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈడీ,బిజెపిపై ఆయన తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో నోటీసులు రావడం గమనార్హం. ఇన్వెస్టర్లకు డబ్బులు తిరిగి ఇవ్వడంలో ప్రణవ్ జువెలర్స్ విఫలమైంది. బంగారు ఆభరణాలు కొనుగోలు పేరిట షెల్ కంపెనీలకు డబ్బులు తరలించి ప్రజల్ని మోసం చేసింది. ప్రణవ్ జువెలర్స్ ఖాతాల్లో బోగస్ ఎంట్రీలు సృష్టించినట్లు సప్లయిర్ పార్టీలు అంగీకరించారు. బ్యాంక్ పేమెంట్లకు బదులుగా కంపెనీ నుంచి డబ్బు తీసుకున్నట్లు ఒప్పుకున్నారు అని ఈడీ తెలిపింది. కాగా, తిరుచ్చికి చెందిన ప్రణవ్ జువెలర్స్ అనే పార్ట్‌నర్‌షిప్ కంపెనీపై నవంబర్ 20న ఈడీ దాడులు చేసింది. ఆ జువెలరీ సంస్థ నుంచి లెక్కల్లో చూపని 23.70 లక్షలు నగదు,కొన్ని బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. తమిళనాడు పోలీస్ ఆర్థిక నేరాల విభాగం నమోదు చేసిన కేసు ఆధారంగా మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ విచారణ జరుపుతోంది. బంగారంపై పెట్టుబడుల పథకం పేరుతో ప్రజల నుంచి రూ.100 కోట్లు... ప్రణవ్ జువెలర్స్ సేకరించిందని పోలీసులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధిక రిటర్న్ ఇస్తామని ఈ మొత్తం సేకరించామని పేర్కొన్నారు.

# టికెట్ రాని నేతలు 'ఎఫ్‌బి' నుంచి పోటీ!

>> కావడంతో ముఖ్య పార్టీల్లో టికెట్లు దక్కని నాయకులు ఫార్వార్డ్ పార్టీ తరపున పోటి చేసేందుకు ఇష్ట పడతారు. అంతేగాక పార్టీ గుర్తు సింహం కావడంతో తిరుగుబాటు పౌరుషం చాటేందుకు ఈ పార్టీ తరపున పోటి చేస్తారు. ఈ నెల 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో ఈ పార్టీ తరపున 42 నియోజక వర్గాలలో అభ్యర్థులు బరిలో ఉన్నారు. ముఖ్యంగా కొత్తగూడెం నుంచి బిఆర్ఎస్ టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు టికెట్ రాకపోవడంతో ఫార్వార్డ్‌నుంచి పోటి చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి వనమావెంకటేశ్వరరావుకు చుక్కలు చూపిస్తున్నారు. అదే విధంగా షాద్‌నగర్ బిజెపి టికెట్ ఆశించి భంగపడిన విష్ణువర్ధన్ రెడ్డి ఇదే పార్టీ నుంచి రంగంలో ఉన్నారు. పార్టీ అభ్యర్థికి తిప్పలు పెడుతున్నారు. గద్వాల నుంచి రంజిత్‌కుమార్, నల్గొండ నుంచి పిల్లి రామరాజు యాదవ్, కోరుట్ల నుంచి చెన్నమనేని శ్రీనివాసరావు, హుజుర్‌నగర్ నుంచి పిల్లుట్ల రఘు, ముధోల్ నుంచి బోజిరెడ్డి, కరీంనగర్ నుంచి జోగిరెడ్డితో పాటు చాలా నియోజనవర్గాలలో ప్రధాన పార్టీలకు తీసిపోనివిధంగా ప్రచారం చేస్తూ అభ్యర్థులకు సవాల్ విసురుతున్నారు. తిరుగుబాటు అభ్యర్థులు చీల్చనున్న ఓట్లపై అభ్యర్థులు భయపడుతున్నారు. అభ్యర్థుల గెలుపోటములు నిర్దేశించే స్థాయిలో వాళ్లు ఉండడంతో గెలుపుకోసం తంటాలు పడుతున్నారు.


టాటా సన్స్ చైర్‌పర్సన్ చంద్రశేఖరన్ గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ దృశ్యం

# రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు 35,655

>> ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద 777 కేసులు నమోదు అయ్యాయని, అందులో 166 ప్రలోభాలకు సంబంధించి కేసులు ఉన్నాయని తెలిపారు. నమూనా పోలింగ్ స్టేషన్లు,యువత,దివ్యాంగులు నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ రోజు సెలవు రోజుగా చూడరాదన్న... ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో 40వేల రాష్ట్ర పోలీసులు, 25వేల ఇతర రాష్ట్రాల పోలీసులు,375 కంపెనీల కేంద్ర బలగాలు ఉంటాయన్నారు.శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీ జిల్ యాప్‌ను ఇప్పటి వరకు 6648 మంది వినియోగించినట్లు సీఈవో వికాస్‌రాజ్ చెప్పారు. ఈవీఎంలు తీసుకెళ్లే ప్రతి వాహనానికి జీపీఎస్ సౌకర్యం ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.669 కోట్లుగా పేర్కొన్న వికాస్‌రాజ్ స్వాధీనాలకు సంబంధించి 10,106 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 60 మంది వ్యయ పరిశీలకులను నియమించామని వికాస్‌రాజ్ తెలిపారు. 3 కేటగిరీల వారికి హోం ఓటింగ్ అవకాశం కల్పించామని, ఇప్పటికే 9వేలకు పైగా ఓటరు హోం ఓటింగ్ వేశారు. ఇప్పటికే 86శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేశామన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ కేంద్రంలోనే అన్ని సదుపాయాలు కల్పిస్తామని, ప్రతి కౌంటింగ్ సెంటర్‌కు ఒక పరిశీలకులు ఉంటారన్నారు.

# మాణిక్ సర్కార్ రాక

>> మాణిక్ సర్కార్ పాల్గొననున్నారు. అలాగే పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలీ ప్రచారంలో పాల్గొననున్నారు. నేడు(శుక్రవారం) ఉదయం జనగాం నియోజకవర్గంలో జరిగే సభలో పాల్గొంటారు. సాయంత్రం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గంలో జరిగే సభలో సుభాషిణీ అలీ పాల్గొననున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.06, రేవతి సా.4.00,
వర్జ్యం లేదు, దు.ఉ.8.31-9.16,
2) మ.12.16-1.06
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలం గుర్తుండిపోయే పనులు చేయడానికి అనుకూలం. సాంప్రదాయాలపైన మక్కువచూపుతారు.

**వృషభం :** లౌక్యం లోపించడం వలన కొన్ని సమస్యలు ఏర్పడినా దైవానుగ్రహం వలన ఇబ్బందులేర్పడవు.

**మిథునం :** వైజ్ఞానిక విషయాలు ఆకర్షిస్తాయి. రచనా,వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**కర్కాటకం :** శుభకార్యాలకు సంబంధించిన విషయంలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

**సింహం :** ఆరంభశూరత్వంతో కొత్త పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. ధనలాభం.

**కన్య :** కార్యాలయంలో సమర్థవంతంగా విధులను నిర్వహించగలుగుతారు.

**తుల :** పొదుపు పథకాలకు శ్రీకారం చుడతారు. ఋణం ఇవ్వడం తీసుకోవడం రెండూ తగదు.

**వృశ్చికం :** కాలానుగుణంగా మార్పులు అవసరమని భావిస్తారు. మనోబలం అధికంగా కలిగి ఉంటారు.

**ధనుస్సు :** మిత్రబృందాలతో జరిపే చర్చలు ఆహ్లాదకరంగా సాగుతాయి. పనిభారం అధికంగా ఉంటుంది.

**మకరం :** తగిన చర్యలను చేపడతారు. ఇతరుల మితిమీరిన సలహాలు విసుగుపుట్టిస్తాయి.

**కుంభం :** నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక సందర్భంలో మానసికోద్రేకాన్ని కలిగి ఉంటారు.

**మీనం :** ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యే శ్రద్ధను కనబరుస్తారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రియాంక ప్రచారం

>> కేటాయించాలని నిర్ణయించారు. ప్రియాంక రెండు రోజులు, రాహుల్ ఒక్క రోజు పర్యటన చేయబోతున్నారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ, శుక్రవారం,శనివారం ప్రచారం చేస్తారు. బుధవారం 12గంటలకు పాలకుర్తిలో, హుస్నాబాద్‌లో 1 :30లో, సాయంత్రం 3గంటలకు కొత్తగూడెంలో ప్రచారం చేసి రాత్రి ఖమ్మంలోనే పడుకొంటారు. శనివారం 11గంటలకు ఖమ్మం,12గంటలకు పాలేరు 1:30కు సత్తుపల్లిలో 2:40 నుంచి 3:40 వరకు మధిరలో ప్రచారం చేస్తారు. విజయవాడ గన్నవరం చేరుకొని ఢిల్లీకి వెళ్తారు. రాహుల్ గాంధీ శనివారం ఉత్తర తెలంగాణలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నినల ప్రచారసభల్లో పాల్గొని ప్రసంగిస్తారు. నాందేడ్ నుంచి రాహుల్ హెలికాప్టర్‌లో 12 గంటలకు బోధన్ కు చేరుకుంటారు. బోధన్ ప్రచారసభలో ప్రసంగిస్తారు. అక్కడి నుంచి ఆదిలాబాద్‌కు మధ్యాహ్నం రెండు గంటలకు వెళ్ళి అక్కడ ఎన్నికల సభలో ప్రసంగిస్తారు. ఆదిలాబాద్ నుంచి వేములవాడకు సాయంత్రం 4గంటలకు చేరుకొని అక్కడ ప్రచార సభలో ప్రసంగిస్తారు. అనంతరం హెలికాప్టర్‌లో బేగంపేటకు చేరుకుంటారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**Triveni Complex, ABIDS, HYDERABAD**
**O.A. No.382 of 2023**

Between :
Dhanlaxmi Bank Limited,
Trendset Towers, 8-2-289/10,
Road No.2, Banjarahills,
Hyderabad - 500 034, rep. by its Branch Head .... Applicant
AND
ASMITHA MICROFIN LIMITED:
Rep. by its Director,
Registered office: 1-2-58, Plot No.1-3,
N-Block, Kakatiya Nagar,
Habsiguda, Hyderabad: 500007 and 31others ...Defendants
To,
Indian Bank (Erstwhile Allahabad Bank):
Industrial Finance Branch,
6-3-850/3, Srinivasa Plaza, First Floor,
Ameerpet, Hyderabad - 500 016,

Whereas, the Hon'ble Tribunal is pleased to issue summons on the said Application u/s 19(4) of the RBD Act, 1993 filed against you for recovery of a sum of **Rs.57,12,847.87ps** together with future interest, costs and for other reliefs (application along with copies of documents etc., annexed/ can be obtained from the counsel).

In accordance with sub-section(4) of the section 19 of the Act, you the defendants are directed as under:-

1. To show cause within 30 days of the service of summons as to why the reliefs prayed for should not be granted;
2. to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial No.3A of the original application pending hearing and disposal of the Application for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and of the assets and properties specified or disclosed under serial No. 3A of the original application without the prior approval of the Tribunal;
5. You shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before The Debts Recovery Tribunal-II at Hyderabad on **02.01.2024** at 10:30 AM failing which the application shall be heard and decided in your absence.

(BY ORDERS OF THE HON'BLE DRT-II, AT HYDERABAD)
N.V.SUBBA RAJU
ADVOCATE: # 6-4-471, Krishna Nagar Colony, Opp : Gandhi Hospital, Bholakpur, Secunderabad – 500 080, Phone : 040-29705178, 9246580178
Counsel for Applicant/Bank

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 294 పేజీలు : 10+4 వెల : 6.50

సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత 5లో
తొలి టి-20లో భారత్ ఘనవిజయం 7లో

## రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు
# 35,655

### మహిళా ఓటర్లు అధికం
### రైతుబంధు, డిఎ చెల్లింపుల వివరాలు సిఇసికి పంపాం: సిఇఒ వికాస్ రాజ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** రైతుబంధు,డిఏ చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పంపిన వివరణలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామని, ఈసీ అనుమతి కోసం ఎదురు చూస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. పోలింగ్ కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయని... ప్రస్తుతం హోం ఓటింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ ఓటింగ్ జరుగుతోందని చెప్పారు. పోలింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై గురువారం సాయంత్రం బిఆర్కేఆర్ భవన్‌లో ఆయన మీడియాతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో 18-19 ఏళ్ల మధ్య ఉన్నఓటర్లు 9.9లక్షల మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు ఇప్పటికే ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. ఓటర్ల నిష్పత్తి 1000:1002గా ఉన్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్,ఈవీఎం బ్యాలెట్లు, టెండర్,చాలెంజ్ ఓట్ల కోసం బ్యాలెట్లు కలిపి మొత్తం 14లక్షలకు పైగా ముద్రణ పూర్తయిందని, శనివారంతో ఈవీఎం, వీవీప్యాట్‌ల కమిషనింగ్ పూర్తవుతుందని చెప్పారు. 35,655 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 59,779 బ్యాలెట్ యూనిట్లు వాడుతున్నట్లు వికాస్‌రాజ్ వివరించారు. అభ్యర్థులకు ఓటరు జాబితాలు అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 51లక్షల ఓటరు గుర్తింపు కార్డులు ముద్రించి తపాలాశాఖ ద్వారా పంపిణీ చేశామని చెప్పారు. ఇప్పటి వరకు 86శాతం ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందని ఎన్నికల ప్రధాన అధికారి వివరించారు. ఒకటి,రెండు రోజుల్లో స్లిప్పుల పంపిణీ పూర్తవుతుందని తెలిపారు. 49 చోట్ల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆరు నియోజకవర్గాల్లో 500కు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ కౌంటింగ్ కేంద్రాల్లో టేబుళ్ల రెట్టింపు సంఖ్యలో ఉంటాయని సీఈవో తెలిపారు. సువిధ యాప్ ద్వారా అనుమతుల కోసం 37,422 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ≫2

## యేడాదిలో 'పాలమూరు'
# పూర్తి చేస్తాం




గురువారం వికారాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్. సభకు హాజరైన జనం

### ఆ ప్రాజెక్టులో వికారాబాద్ వాటా ఉంది
### ఒకే విడతలో దళిత బంధు అమలు
### పార్టీల మంచి చెడ్డలు ప్రజలే బేరీజు వేసుకోవాలి
### ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**వికారాబాద్,నవంబర్ 23, ప్రభాతవార్త:** ప్రజా ఆయుధం ఓటు మాత్రమేనని, ఆలోచించి ఓటు వేయకపోతే గోస తప్పదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్‌గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజల చేతిలో ఉండే ఓటు అనే ఆయుధం తలరాతలను మారుస్తుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌కే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ పుట్టింది రాష్ట్ర సాధనకోసం, ప్రజల హక్కుల ≫7




## నేడు, రేపు ప్రియాంక
# ప్రచారం
### మళ్లీ రానున్న రాహుల్, మరికొందరు అగ్రనేతలు

**హైదరాబాద్, నవంబర్23,ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్ అగ్రనేతలు ఇక తెలంగాణపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించే సమయం మొదలైంది. రాహుల్ గాంధీ,ప్రియాంక వధేరా ఇద్దరు కలిసి తెలంగాణలో ప్రచారం నిర్వహించేందుకు పూర్తి సమయం ≫2

## సిపిఐ తరపున మాణిక్ సర్కార్ రాక

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం 19 స్థానాల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 19 స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థుల తరపున సీపీఐఎం జాతీయ నాయకులు పాల్గొంటున్నారు. అభ్యర్థుల తరపునాయకులు ప్రచారంలో పాల్గొంటున్న నేపథ్యంలో రేపటినుంచి త్రిపుర మాజీముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. అందులో భాగంగా నేడు(శుక్రవారం) మధిర నియోజకవర్గంలోని ముదిగొండలో జరిగే సభలో అలాగే ఖమ్మం నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించనున్నారు. రేపు(శనివారం) భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడులో సాయంత్రం నిర్వహించే రోడ్‌షోలో పాల్గొననున్నారు. ఈ నెల 26న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచిలో నిర్వహించే సభలో ≫2

## టికెట్ రాని నేతలు 'ఎఫ్‌బి' నుంచి పోటీ!

**హైదరాబాద్, నవంబరు 22 , ప్రభాతవార్త:** టికెట్‌లు ఆశించి భంగపడిన నేతలు ఆలిండియా ఫార్వార్డ్‌బ్లాక్ (ఎఐఎఫ్‌బి )పార్టీ తరపున అభ్యర్థులుగా ఎన్నికల రణరంగంలో పోటి చేస్తూ పలు నియోజకవర్గాలలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు చెమటలు పట్టిస్తున్నారు. ముఖ్యంగా బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల తరపున టికెట్‌లు ఆశించిన వారే ఫార్వార్డ్ బ్లాక్ తరపున పోటిలో ఉండటం విశేషం. హామీలు, బుజ్జగింపులకు లొంగని వారే ఎన్నికల సమరంలో ఉన్నారు. వీళ్లే ముప్పుగా మారారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ వారిని గడగడలాడించిన నేతాజి సుభాష్ చంద్రబోస్ స్థాపించిన పార్టీ ≫2

## ముఖ్యమంత్రి కెసిఆర్ చెల్లని
# నకిలీ నోటు
## జేబులో ఉంటే జైలుకే
### ఆత్మగౌరవం పేరిట ఈటల నయవంచన
### కాంగ్రెస్ రాగానే హుజురాబాద్‌ను పివి జిల్లా చేస్తాం: పిసిసి చీఫ్ రేవంత్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చల్లని నకిలీనోటని, ఆ నోటును జేబులో పెట్టుకుంటే జైలుకు వెళ్లడం కాయమని రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా విజయభేరి సభకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన జనాన్ని చూసి, రెట్టింపు ఉత్సాహంతో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ పోరాటాల గడ్డ.. ఇక్కడి ఎర్ర జెండాలు ఎగిరిన నేల, తెలంగాణ ఉద్యమకారులను తయారుచేసిన హుజురాబాద్ ప్రాంతం ఎందరో యువకుల బలిదానాలపై ఏర్పడ్డ తెలంగాణను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బంగారు తెలంగాణగా పేరిట మారుస్తానంటూ రాష్ట్రాన్నిఅప్పుల కుంపటిగా మార్చాడని రేవంత్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణరాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ, పాలన కొనసాగిస్తున్నది కేసిఆర్ కుటుంబమని, అన్ని వర్గాల ప్రజలను నయవంచనకు గురిచేసి, దొరలపాలనను కొనసాగిస్తున్నాడని ఆయన విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో దొరలపాలన పోవాలని, ప్రజాస్వామ్య పాలన రావాలని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయ్యాలని రేవంత్‌రెడ్డి సూచించారు. హుజురాబాద్ గడ్డమీద మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహారావుతో పాటు ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పివి నర్సింహారావు పేరున హుజురాబాద్‌ను 13 మండలాలతో కూడిన ≫2



గురువారం జమ్మికుంట విజయభేరి సభలో ప్రసంగిస్తున్న రేవంత్



గురువారం గచ్చిబౌలిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

## హైదరాబాద్‌లో 7 కోట్లు సీజ్
### కొండాపూర్‌లో 5, పెద్ద అంబర్‌పేటలో 2 కోట్ల నగదు పట్టివేత

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 23 ప్రభాతవార్త:** కొండాపూర్‌లో భారీ ఎత్తున నగదు పట్టుబడడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. కారులో తరలిస్తున్న 5కోట్ల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల వేళ భారీ ఎత్తున డబ్బు పట్టుబడడం శేరిలింగంపల్లిలో సంచలనంగా మారింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈసంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ బొటానికల్ గార్డెన్ రహదారి చిరాక్ పబ్లిక్ స్కూల్ వద్ద గురువారం ఉదయం 4గంటల ప్రాంతంలో మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు, గచ్చిబౌలి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ≫7

## కాళేశ్వరాన్ని రాజకీయం
# చేయొద్దు
### కాంగ్రెస్‌కు పవర్ ఇస్తే ప్రజలకు కరెంటు నిల్
### తెలంగాణకు అప్పు పుట్టకుండా కేంద్రం కుట్ర: మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై హైదరాబాద్‌లోని ఐటీసి గ్రాండ్ కాకతీయలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని, ఇందుకోసం రూ.37వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా 58లక్షల కుటుంబాలకు నీరు అందిస్తున్నామని, మిషన్ భగీరథను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని. దీని స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్ జల్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రాజెక్టుల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టడమే కాకుండా.... నాలుగేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని నిర్మించినట్లు మంత్రి కెటిఆర్ వివరించారు. కాలువలు తవ్వి పాలమూరు ఎత్తిపోతల పథకాన్నీ పూర్తి చేశామన్నారు. రాజకీయాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయవద్దని ఈ సందర్భంగా కెటిఆర్ కోరారు. కాళేశ్వరాన్ని బద్నాం చేసి రాష్ట్రానికి అప్రతిష్ట పాటు చేయవద్దని, కాళేశ్వరం కామధేను, కల్పతరువు అని దేశంలో ప్రగి ఒక్కరు చెప్పక తప్పని పరిస్థితి వస్తుందన్నారు. కాళేశ్వరం సామర్థ్యం 160 టిఎంసీలు అని, గృహ అవసరాలు,పరిశ్రమలకు కాళేశ్వరం ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. కాళేశ్వరంలో 1531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్స్, 203 కిలోమీటర్ల టన్నెల్ అని తెలిపారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు,20 రిజర్వాయర్లు,20 లిఫ్టులని చెప్పారు. ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సర్వసాధారణమని... ప్రకాశం,దవళేశ్వరం,కడెం జలాశయాల్లోనూ సమస్యలు వచ్చాయని తెలిపారు. సాగర్ కట్టిన తర్వాత కూడా లీకేజీ సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం శ్రీశైలం పంపులు కూడా నీట మునిగాయన్నారు. హరితహారం కార్యక్రమం చేపట్టి మొక్కలునాటి సంరక్షిస్తున్నామన్నారు. ≫7



ఉత్తరాఖండ్ టెన్నెల్‌లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

## తుదిదశకు 'టన్నెల్' రెస్క్యూ ఆపరేషన్
2లో



## నటుడు ప్రకాశ్‌రాజ్‌కు ఇడి
# నోటీసులు
### రూ.100 కోట్ల స్కామ్ కేసులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 23:** నటుడు ప్రకాశ్ రాజ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసింది. ఓ నగల దుకాణానికి సంబంధించి రూ.100 కోట్ల పోంజి స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన్ను ఈడీ ప్రశ్నించనుంది. తమిళనాడులోని తిరుచునాపల్లికి చెందిన ప్రణవ్ జ్యుయెలర్స్‌కు ప్రకాశ్‌రాజ్ ప్రచారకర్తగా వ్యవహరించారు. ఈ ఏడాది అక్టోబరులో ప్రణవ్ జ్యుయెలర్స్ బోర్డు తిప్పేయడంతో ఆ సంస్థ యాజమాని మదన్‌పై తమిళనాడులోని ఆర్థిక నేరాల విభాగం కేసు నమోదు చేసింది. నవంబరులో ఆయనపై లుక్‌అవుట్ నోటీసు కూడా జారీ చేయింది. ఈ కేసుకు సంబంధించి చెన్నై, పుదుచ్చేరిలో ప్రణవ్ జ్యుయెలర్స్ బ్రాంచ్‌లు, ≫2



గురువారం సూర్యాపేట రోడ్‌షోలో పవన్

# ధర్మయుద్ధం చేస్తున్నాం
### బిజెపికి నా పూర్తి మద్దతు
### సూర్యాపేట రోడ్‌షోలో పవన్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ధర్మయుద్ధం చేసేందుకే ఎన్నికల బరిలో నిలిచామని, బిజెపితో కలిసి పని చేస్తూ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం నిర్వహిస్తు న్నట్లు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోడ్‌షోనిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన జనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. బిసిల ≫2





కాంగ్రెస్‌కు బలమూ, బలహీనత అదే!

## తెలంగాణలో
# క'ర్ణాటకం'!
### 'గ్యారెంటీ'లపై తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు
### కన్నడ రైతుల వ్యతిరేక ప్రచారంతో గుబులు..
### అయినా ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

**హైదరాబాద్,నవంబర్ 23,ప్రభాతవార్త:** కర్నాటక శాసనసభ విజయం తెలంగాణ కాంగ్రెస్‌కు జవసత్వాలు అందించింది. కర్నాటక నమూనాతో తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల బరిలోదిగింది. కర్నాటక సంక్షేమపథకాలు ఇక్కడ ఆరు గ్యారెంటీల రూపంలో ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల బరిలో వేగంగా దూసుకుపోతుండటంతో ప్రతిపక్షాలు కూడా ముల్లును ముల్లుతోనే తీయాలనే సంకల్పంతో అదే కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ విధానలతోనే ఎదరుదాడి ప్రచారం మొదలు పెట్టారు. తెలంగాణలో బిజెపి, బిఆర్‌ఎస్ స్థానిక నాయకులు కర్నాటక ఐదు గ్యారెంటీల పథకం డొల్లతనం ఆవిష్కరించే ప్రయత్నం చేశాయి.కానీ కర్నాటక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇతర మంత్రులు అక్కడ అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. కర్నాటక ప్రతిపక్షం, అక్కడి రైతుసంఘాలు కూడా కాంగ్రెస్ కర్నాటక విధానం ఎండగట్టేందుకు ప్రత్యక్షంగా రంగంలో దిగాయి. దీనితో తెలంగాణలో కాంగ్రెస్‌కు కొంత ఇబ్బందిగా మారింది. మాజీ కర్నాటక ముఖ్యమంత్రి జెడిఎస్ సెక్యూలర్ పార్టీ అధినేత కుమారస్వామి తెలంగాణ ఎన్నికలను ప్రభావితం చేసేలా విలేఖరుల సమావేశాలతో దాడిని మొదలు పెట్టారు. గృహఅవసరాలకు ఫ్రీ కరెంటు 200యూనిట్లు ఇస్తామని చెప్పి విద్యుత్ చార్జీలు పెంచారని ఐదు గ్యారెంటీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు, పిఎం కిసాన్ యోజనపథకం కింద సంవత్సరానికి ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయంకు తోడు గత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అదనపు నాలుగువేల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోత విధించిందని ఆయన ఆరోపణలు చేశారు. రైతుబంధు పథకం,24గంటల ఉచిత విద్యుత్ పథకం అమలు చేసే రాష్ట్రంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ≫2

వార్త


ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.

-పుల్లర్

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉన్నది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనలు పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలుసు.అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా, మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు.ఇందులో ఈపార్టీ,ఆపార్టీ అని లేదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు.ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు పెడుతున్న ఖర్చు, చేస్తున్న విన్యాసాలు, వాగ్దానాలు చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమేనాననిపిస్తున్నది. తెలంగాణలో మరోవారం రోజుల్లో పోలింగ్ జరుగుతుండడంతో ప్రచార హోరు తారాస్థాయికి చేరుకుంది. ప్రధానమంత్రి మోడీతోసహా బిజెపి పెద్దలు, అటు కాంగ్రెస్ అధిష్టానం, స్థానికంగా ఉండే బిఆర్ఎస్ నేతలు సుడిగాలిపర్యటనే చేస్తున్నారు. ఈసారి ప్రత్యేకంగా రోడ్డు మార్గంలోనేకాక ముఖ్యనేతలు కొందరు గాలిమార్గంలో హెలికాప్టర్లలో నిర్విరామంగా పర్యటనలు చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ప్రచార సెగలు నగరాలతోపాటు గ్రామాలను చుట్టుముట్టాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపదమొక్కులు మొక్కుతున్నారు. రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ కనిష్టంగా పదికోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వందకోట్లకు చేరుకోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక రోడ్‌షోలకు, బహిరంగ సభలకు పెడుతున్న వ్యయం అంచనాలకే అందడం లేదు. ఆరంభంలో రోజూ ఒక వ్యక్తికి భోజనంతోపాటు రూ.500 ఇచ్చినా ప్రస్తుతం వెయ్యి రూపాయలకుపైగా పెరిగిపోయింది. గ్రామాల్లో అధికశాతం కూలీలు తమ పనులకు స్వస్తిచెప్పి ప్రచారంలో పాల్గొంటున్నారు. జరు గుతున్న తంతు చూస్తే అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నది. పంపిణీ చేస్తున్న దాంట్లో పట్టుబడుతున్నది అత్యంత స్వల్పం అనేది అందరికి తెలిసిందే. ఇంకొకపక్క జంకు, బొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. ఉపసంహరణల నాడు కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ప్రచారం ఉంది. బుజ్జగింపుల్లోనూ పది, పదిహేను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన అభ్యర్థులు ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి. ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలు చేసినా, మరెన్ని ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున డబ్బు, మద్యం స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి వాహానాలతోసహా వ్యక్తులను అరెస్టు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు ఎన్నో కారణాలున్నా అందుకు చట్టాల్లోని లొసుగులు కొందరి అవినీతి అధికారుల చేతివాటం కూడా కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.కానీ ఆ కేసులను పకడ్బందీగా తిరుగులేని సాక్ష్యాలతో, రుజువులతో న్యాయస్థానాల ముందు పెట్టి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణలో మొత్తం 1649 కేసులు నమోదు కాగా అందులో శిక్షపడినవి ఐదు వందలలోపే. వీటిలో కూడా కొన్ని హైకోర్టులకు, ఆపై కోర్టులకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో పడిపోతున్నది. 2019లో నమోదైన కేసుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఆశ్చర్యకరంగా ఇంకా కొన్ని దర్యాప్తు, విచారణ దశలోనే ఉన్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇవ్వడం, ఆశ చూపడం, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)సెక్షన్171/బి, 171/ఇ ప్రకారం ఒక సంవత్సరం జైలుశిక్ష వేయాలి.వివిధ మతాలు, ప్రాంతాలు కులాలు, జాతుల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసినా కరపత్రాలు పంపిణీ చేసినా,ఐసిపి సెక్షన్ 505 ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష. ఇక ఎన్నికల్లో ఓటర్లను తరలించేందుకు ఉచిత వాహనాలు సమకూరిస్తే సెక్షన్ 127 ప్రకారం ఆరునెలల జైలుశిక్ష ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలున్నాయి.అయినా వాటిని ఏమాత్రం పాటిస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఎవరికైనాఅర్థమవుతుంది. సభలు, సమావేశాలు పెట్టాలంటే కోట్లల్లో ఖర్చుపెట్టాల్సిందే. రోజువారీ కూలీ చెల్లించి బీరు, బిర్యాని ఇస్తే తప్ప కదలిరావడం లేదు. అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకు చర్యలు తీసుకున్నారో ఎందరికి చట్ట ప్రకారం శిక్షలు వేయిస్తున్నారో పరిశీలిస్తే అధికారుల సామర్థ్యం చెప్పకనే చెబుతుంది. అందుకే మద్యం, డబ్బు పంపిణీ యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదే పరిస్థితి. ఫలితంగా ఎన్నికల ప్రక్రియే ఒక మిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్యవాదుల ఆందోళన. రానురాను ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందింది. అడ్డదారులే రాజమార్గాలయ్యాయి. ఈ ఆరాటంలో చేయకూడని, చేయరాని పనులకు తెగబడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుంది.

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.




ఐజాక్ గోల్డ్‌బర్గ్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న మోసగాళ్లు

ప్రపంచంలోఎక్కడి నుండైనా బిలియన్లకొద్దీ ప్రజలను చేరుకోవడానికి సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గం. నకిలీ వ్యక్తిత్వాన్ని తయారుచేయడం సులభం లేదా, స్నేహితులనుపొందడానికి స్కామర్లు ఇప్పటికే ఉన్న ప్రొఫైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సోషల్ మీడియాలో వ్యక్తులు పంచుకునే వ్యక్తిగత వివరాలను అధ్యయనం చేయడం ద్వారా వారి విధానాన్ని చక్కగా తీర్చిదిద్దే సామర్థ్యంఉంది.వాస్తవానికి స్కామర్లు వారి వయస్సు,ఆసక్తులు లేదా గత కొనుగోళ్ల వంటి వ్యక్తిగత వివరాల ఆధారంగా బూటకపు ప్రకటనలతో వ్యక్తులను క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకోవడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రకటనకర్తలకు అందుబాటులో ఉన్న సాధనాలను సులభంగా ఉపయోగించవచ్చు.ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లలో స్కామర్లకు, ప్రత్యేకించి బోగస్ క్రిప్టోకరెన్సీ పెట్టుబడులతో కూడిన స్కామర్లకు సోషల్ మీడియా ఒక సాధనం అని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లవల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్ మీడియాలో ప్రారంభమైందని చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్‌మీడియాలో ప్రారంభమైందని చెప్పారు.

-సువర్ణం మహేష్, సదుం

### శబ్దకాలుష్యం

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వాహనాల మైకులు, డిజే శబ్దాలు ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లెనుండి పట్నంవరకు ప్రచారహోరులో భాగంగా అధిక శబ్దాలతో చెవిలోని కర్ణభేరి కూడా ఈ శబ్దాలను వినలేకపోతున్నాయి. నాయకులపర్యటనలతో అభిమానం చాటుకోవడానికి టపాకాయలు కూడా అధిక శబ్దం చేయడం వలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు శబ్ధకాలుష్యం వినలేకపోతున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### జాగ్రత్తలు తీసుకోవాలి

బ్లూమ్‌బర్గ్ సంస్థ ప్రతి నాలుగు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా అందరూ భుజించడమాని, పీచు, మాంసకృతులతో సవమైన ఆహారం తీసుకుంటూ,శారీరక శ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, మధుమేహం, గుండె, రక్తనాళ వ్యాధులతోపాటు పలు రుగ్మతలకు దారితీసే స్థూలకాయం నుంచి బయటపడేందుకుజాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### బందోబస్తు ఏర్పాటు చేయాలి

ఈనెల 30వ తారీఖున తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలి. ఈ సమస్యాత్మాక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలి. ప్రతిఒక్కరు స్వేచ్ఛాయుత వతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్క ఓటర్ కూడా ఎలాంటి భయభ్రంతులకు గురికాకుండా చూడవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. ఈ గ్రామాలను గుర్తించి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల్

### సిబ్బందికి అవగాహన కల్పించాలి

ఇటీవల కాలంలో రెవెన్యూశాఖలో ఉన్న విఆర్ఓలను, గ్రామ సహాయకులను ఇతర శాఖలలో వారి విద్యార్హతలను బట్టి విలీనం చేశారు. ఇతర శాఖలలో వారిని సర్దుబాటు చేసినప్పటికీ, విలీనమైనటువంటి శాఖకు సంబంధించిన విషయాలపై వారికి అవగాహన పూర్తిస్థాయిలో రావడం లేదు. కాబట్టి ఇలాసర్దుబాటు అయినటువంటి వారిని, ఆ శాఖ విషయాలు అర్థం కావడానికి శిక్షణ ఇప్పించాలి. ప్రతిఒక్కరికి అంటే విలీనమైన వారందరికి కొన్ని రోజులు శిక్షణ ఇప్పిస్తే వారికి శాఖ కార్యకలాపాలు, ఇతర రికార్డుల నిర్వహణ, సర్వీస్‌కు సంబంధించిన విషయాలు అర్థం చేసుకొని తడబడకుండా తమ ఉద్యోగ నిర్వహణ చేసుకోగలుగుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వారి పేర్లు పెట్టడమేంటి?

రిటైర్డ్ అయిన క్రీడాకారులెందరో ఉన్నా వారికి ఏ పదవులు ఇవ్వరు. వారివసలు పట్టించుకోరు. రాజకీయ నాయకులకి కేంద్ర మంత్రుల కొడుకులకి క్రీడలకు సంబంధించిన పదవులు ఇస్తారు. క్రీడల్లో వారు చెప్పినట్లు అందరు నడుచుకోవాలి. వారు సిఫార్సు చేసినవారికి అవకాశాలు, అలానే దివంగతులైన క్రీడాకారుల పేరు మీద క్రీడా మైదానాలు ఉండవు. రాజీవ్ గాంధీ నరేంద్రమోడీ, అరుణ్‌జైట్లీ, వాజ్‌పేయి వంటి రాజకీయ నాయకుల పేర్ల మీద క్రీడామైదానాలున్నాయి. గతంలో కన్నా ఇప్పుడు క్రీడల్లో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువగా ఉంటోంది. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి. క్రీడాకారులకు అందాల్సిన పదవులను వారికే కట్టబెట్టాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచ ఆహార సూచిలో మనమెక్కడ?

**భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతి నిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గేవిధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చిదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి.**

**డి.జె. మోహన్‌రావు**

ఆకలి అనేది సాధారణ, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి రోజువారీ కేలరీలు తగినంతగా తీసుకోకపోవడం వల్ల కలిగే ఓ అవాంఛనీయ అనుభూతి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - జి.హెచ్.ఐ (ప్రపంచ ఆకలి సూచీ) 2023 నివేదిక ఈ మధ్యనే విడుదలయింది. ఇది కన్సర్న్ వరల్డ్‌వైడ్, వెల్తుంగర్ హిల్ఫ్ అనే ప్రభుత్వేతర సంస్థల ద్వారా అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ ఆకలిని సమగ్రంగా కొలిచి, ట్రాక్ చేసే లక్ష్యంతో వార్షిక ప్రాతిపదికన ప్రచురించబడే ఒక నివేదిక. ఈ నివేదికలో వివిధ దేశాల ప్రజల ఆకలి స్థాయిని స్కోర్ రూపంలో తెలియచేస్తారు. ఈ స్కోర్ నాలుగు సూచికలపై ఆధారపడి లెక్కిస్తారు. అవి ఒకటి పోషకాహారలోపం, రెండు చైల్డ్ స్టంటింగ్ (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో వయస్సుకు తగ్గఎత్తు లేకపోవడం) పిల్లల వృథా (వేస్టింగ్ -ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలలో ఎత్తుకు తగ్గబరువు లేకపోవడం), పిల్లల మరణాలు (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణం). ఈ స్కోర్ 100 పాయింట్ల స్కేలుని కలిగి ఉంటుంది. ఈ స్కోర్ 9.9 కంటే తక్కువ ఉంటే తక్కువస్థాయి అని, 10 నుండి 19.9 మధ్యన ఉంటే మధ్యస్థం అని, 20 నుండి 34.9 మధ్యన ఉంటే తీవ్రమైన స్థితి అని, 35నుండి 49.9 మధ్యన ఉంటే ఆందోళనకరమైన స్థితి అని, 50 కంటే ఎక్కువ ఉంటే అక్కడ ప్రజలు భయంకరమైన స్థితిలో ఆకలి స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. సహారా దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ ప్రాంతాలు 27.0 జి.హెచ్.ఐ స్కోర్‌తో అత్యధిక ఆకలి స్థాయిలను కలిగి ఉన్న ప్రపంచ ప్రాంతాలుగా, పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా జి.హెచ్.ఐ 11.9 స్కోర్‌తో సాధారణమైన ఆకలిస్థాయిని సూచిస్తూ మూడవ అత్యధిక ఆకలిస్థాయిని కలిగి ఉన్న ప్రాంతంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ స్కోర్ 2015 సంవత్సరంలో 19.1 ఉండగా 2023 సంవత్సరంలో ఒక పాయింట్ తగ్గి 18.3గా ఉంది. 2000 సంవత్సరంలో ఏడు దేశాలు భయంకరమైన ఆకలి స్థాయిలో ఉండేవి. ఇదే సంవత్సరంలోనే 31 దేశాలు ఆందోళనకరమైన, 29 దేశాలు తీవ్రమైన, 36 దేశాలు మధ్యస్థ, 19 దేశాలు తక్కువ ఆకలి స్థితిలో ఉండగా 2023 సంవత్సరం వచ్చేసరికి ఈ ఆకలిస్థాయిలు వరుసగా 9దేశాలు, 34 శాతం,37 దేశాలు, 50 దేశాలుగా ఉన్నాయి. పోషకాహార లోపం ప్రాబల్యం 2017 నుండి 57.2 కోట్ల నుండి సుమారు 73.5 కోట్లకు పెరిగింది. మనదేశంలో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ స్కోర్ 2000లో 38.4 నుండి 2008లో 35.5, 2015లో 29.2కి మెరుగుపడింది. గత ఎనిమిదేళ్లలో, దేశంలో కేవలం జిహెచ్ఐ 0.5 పాయింట్లు మాత్రమే పెరిగింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023లో మొత్తం 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. తైమూర్ -లెస్ట్, మొజాంబిక్, అఫ్ఘానిస్థాన్, హైతీ, గినియా-బిస్సావు, లైబీరియా, సియోర్రా లియోన్,చాద్, నైజర్, లెసోతో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణ సూడాన్, బురుండి, సోమాలియా దేశాలు మనకంటే అధ్వాన్నంగా ఉన్నాయి.కాగా పొరుగు దేశాలైన పాకిస్థాన్ (102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69),శ్రీలంక (60) తర్వాత మనదేశం ఉండటం గమనార్హం. 2022లో మనదేశం 107వ స్థానంలో ఉండేది. 2023 సంవత్సరంలో మనదేశం ప్రపంచంలోనే అత్యధికంగా 18.7 శాతం పిల్లల వృధా రేటు కలిగిఉంది. పోషకాహార లోపం రేటు 16.6 శాతం, ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు 3.1 శాతం, స్టంటింగ్‌రేటు 35.5 శాతం, 15,24 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీలలో రక్తహీనత ప్రాబల్యం 58.1 శాతాలుగా ఉన్నది. కుంగిపోవడం, పోషకాహార లోపం,రక్తహీనత తగ్గించడం లక్ష్యంతో మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2018లో పోషన్ అభియాన్ ప్రారంభించింది. మహిళా, శిశుఅభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా అమలు చేయబడిన కేంద్ర ప్రాయోజిత పథకం, ప్రసూతి ప్రయోజన కార్యక్రమైన ప్రధాన మంత్రి మాతృవందన యోజన పతకం, కీలకమైన విటమిన్లు, ఐరన్, అయోడిన్, జింక్ వంటి ఖనిజాలు, ఎ, డి విటమిన్లతో మెరుగుపరిచిన ఫుడ్ పోర్టిఫికేషన్ లేదా ఫుడ్ ఎన్‌రిచ్‌మెంట్ పథకం, 75 శాతం గ్రామీణ జనాభాకు 50శాతం పట్టణ జనాభాకు టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు చట్టబద్ధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం 2013, 12వ్యాధులు నివారించే టీకా మిషన్ ఇంద్రధనుష్ పథకాలను మన దేశం అమలుపరుస్తోంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్2023లో 18.7శాతంతో పోలిస్తే, పోషన్ ట్రాకర్ ద్వారా నిర్ణయించబడిన పిల్లల వృధా నిష్పత్తి స్థిరంగా నెలవారీగా 7.2 శాతంకంటే తక్కువగా ఉందని ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ఆకలి,లోపభూయిష్ట కొలతగా కొనసాగుతోంది. ఇది భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతినిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చి దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి. ●



# ఎన్నికల నిర్వహణలో మార్పురావాలి!

**పులిరాజు**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాశారు. ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆ ప్రాంతం మీద ఆ నాయకులకు పట్టు దొరకడం కోసం కావచ్చు. ఐదుసంవత్సరాలు ప్రభుత్వం ఉండాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే అంబేద్కర్ గారు రాజ్యాంగం రాస్తే మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఉండాలని రాసేవారేమో! భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం.భారతదేశంలో ఎన్నికల నిర్వహణ అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కాకుండా ఒక శాసనసభ అభ్యర్థికి సుమారు వందల కోట్లలో ఖర్చు అవుతుంది. గతంలో ఎన్నికల ఖర్చు వేలలో, లక్షలలో ఉండేది. ఇప్పుడు కోట్ల రూపాయల్లో ఖర్చవుతున్నాయి. కోట్ల రూపాయల ఖర్చు అనేది ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలిపెట్టు. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాల వరకు ప్రజాసేవ కోసం ఎన్నికల్లో నిలబడి గెలిచేవారు. కానీ ఇప్పుడు ప్రజాసేవ పేరుతో వాళ్ల ఆస్తులను పెంచుకోవడానికి, పంచుకోవడానికి, కాపాడుకోవడానికి రాజకీయాల్లోకి వస్తున్నారు. ఎన్నికల బరిలో నిలుచున్న అభ్యర్థుల ఆస్తుల వివరాలు కోట్ల రూపాయలలో ఉన్నాయి. ఓటర్ల దగ్గరికి ఓట్ల కోసం వచ్చే నాయకులు తమ బతుకులు బాగు చేస్తారని ప్రజలు నమ్మడం మానేసి చాలాకాలం అయింది. అందుకే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దూమ్‌దామ్ చేసే ఒక జాతరల, బీరు, బిర్యాని,నోట్లను పంచే ఒకపండుగలాగా మారిపోయాయి. కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వంలోనికి రావాలని కోరుకోవడం లేదు. కేవలం అధికారంలోకి వచ్చి ఆస్తులను కాపాడుకొని కొన్ని ఆస్తులను సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఏర్పాటుకు కోరుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల తీరు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ విధంగానే ఉంటుంది. ప్రస్తుతం ఆయా రాజకీయ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వారివారి మేనిఫెస్టోల్లో ప్రజలకు కొత్తకొత్త హామీలను ఇచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకుంటూ గత రెండు నెలలుగా ఆయా గ్రామాలలో తిరుగుతున్నారు.



ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు కొంత మేరకు ప్రయోజనం చేకూరే హామీలను ఈ విధంగానైనా ఇస్తున్నారు. అన్ని ప్రధాన పార్టీలు గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూ కొత్తగా గ్యాస్ సిలిండర్ 500/400, వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం రైతుబంధు ఎకరాకు 15/16 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు, మహిళలకు నెలకి 2500పెన్షన్, నెలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు నెలకు 4000/5000 రూపాయలు పెన్షన్ రైతులకు, రైతు కూలీలకు ఉచిత బీమాసౌకర్యం, తెలంగాణ అమరవీరులకు నెలకు 25వేల రూపాయల గౌరవ వేతనంతోపాటు 250గజాల ప్లాటు ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ, ఇంటింటికి సన్నబియ్యం, 15లక్షల వరకు ఆరోగ్యబీమా, పెట్రోల్ డీజిల్‌పైన ధర తగ్గింపు, ఉద్యోగస్తులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున జీతాలు లాంటి పథకాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన వివిధ పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతోనే కానీ ప్రజల స్థితిగతులు మెరుగుపడాలనే ఉద్దేశంతో మాత్రం కాదు. ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలకు ఉపయోగపడే హామీలు ఇస్తూ వాటిని అమలుచేస్తూ రాజకీయ నాయకులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటారు. ఎన్నికలు సమీపించే ఆరు నెలల ముందు నుండే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో ప్రజలు చీదరించుకున్న,మాట్లాడకున్న వారితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రజలు చెప్పిన ప్రతి మాటను కోపానికి రాకుండా సావధానంగా వినడంచూస్తున్నాం. ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి బట్టలు ఇస్త్రి చేయడం,చాయ్ పోయడం, పంటపొలాలకు పోవడం,కడుపులో తలపెట్టడం,అందరితో కలిసి భోజనం చేయడం ఇలా వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఓటర్లను ఓట్లు వేయమని అడుక్కుంటారు. గెలిచిన తర్వాత వారి వారి నియోజకవర్గాల్లో ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆ గ్రామాలకు వెళ్లని ఎమ్మెల్యేలే ఎక్కువ.కొంత మంది ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో చిన్నచిన్నగ్రామాలను కూడా మరిచిపోయిన వారుకూడా ఉన్నారంటే అతిశయోక్తికాదు. ప్రతి నాయకుడు ఈ నెలరోజులు ప్రజలతో ఉన్న సంబంధాలను ఐదుసంవత్సరాలలో కనీసం పదిశాతంమేరకు ఉంటే కూడా ప్రజలు తప్పకుండా వారిని ఎప్పుడైనా పార్టీలకతీతంగా గెలిపించుకుంటారు.అందుకే మూడుసంవత్సరాలకు ఒక్కసారి ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఎన్నికలువస్తే ప్రజలకుఎన్నో రకాల సంక్షేమపథకాలు ఇచ్చి అమలు చేస్తారు. ఓడిపోతామేమో అనే భయంతో నాయకులుప్రజలకు అందుబాటులో ఉంటారు.●

# పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు మెరుగు!

**బి. లలితానంద ప్రసాద్**

ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారు వారానికి 70 గంటల పని ప్రస్తావన పెద్ద దుమారమే లేపింది. వారికి అనుకూలంగా ప్రతికూలంగా కూడా. వారి గురించి ప్రారంభం, ఎదుగుదల, ప్రస్తుతస్థాయితెలిసిన వారు ఎవరూ వారి నిజాయితీని శంకింపలేరు. ఇప్పటికీ వారి నిరంతర కృషితో జిజ్ఞాసతో సంపాదించిన అపార జ్ఞానాన్ని తన అతిథి ప్రసంగాల ద్వారా వివిధ దేశాల్లో వ్యాప్తిచేస్తూనే ఉంటారు. వారికిసానుకూలంగా స్పందించిన వారిలో అనేకులు కార్పొరేట్ రంగానికి చెందినవారు ఉండటం విశేషం. అది అత్యంత సహజమే. పెట్టుబడి, లాభం, అవిభాజ్యం, పరస్పరం పర్యాయపదాలు అయినందున ప్రతికూల స్పందనలో కొన్ని వాస్తవాలు ఉన్నప్పటికీ విస్మరించిన, లేకుంటే అంధుల దృష్టిలో 'ఏనుగు' సామెత అవుతుంది. వీటిలో దేశానికి, అంతర్జాతీయానికి సంబంధించినవి అనేకం ఉన్నాయి. దేశీయంగా ఇప్పటికే విస్తారంగా ప్రస్తావించిన అధిక జనాభా, నిరుద్యోగం లాంటివితోపాటు ఇంకా అనేకం ఉన్నాయి. ఇలాంటి సందర్భాల్లోనే భావోద్వేగాల కన్నా వివేకం, విజ్ఞత, విచక్షణలకు ప్రాధాన్యత ఇవ్వగల పరిణితి ఎక్కువగా అవసరం. ఉత్పాదన గరిష్టస్థాయిలో పొందుటకు కేవలం శ్రమశక్తి ఒకటే ఏ విధంగానూ సరిపోదు. ఆఖరికి 24 గంటలు చేసినా సరే.ఈ ప్రక్రియలో మిగతా భాగాలైన భూ వనరుల తోపాటు పెట్టుబడి, నిర్వహణ తగు రీతిలో తగినంతగా అవసరం. ఏది లోపించినా శ్రమశక్తి శ్రమంతా బూడిదలో పోసినపన్నీరు కాగలదు. శ్రమశక్తి ఎంతగా కష్టించినా నిర్వహణ సామర్థ్యం వైఫల్యంలో వేలాది సంస్థలు నిరంతరం మూతపడుతూనే ఉన్నాయి. లక్షలాది కోట్ల బ్యాంకుల రుణాల రూపంలో ప్రజల సొమ్మును నిర్వాహకుల పేరుతో కైంకర్యం చేస్తూనే ఉన్నారు.మనదేశంలో మూడింట రెండు వంతుల శ్రమశక్తి వ్యవసాయంపై ఆధారపడి ఉంది.వారికి అందుబాటులో ఉంది అత్యంత చిన్నచిన్న కమతాలు. వారికి అందే సమయానుకూల పెట్టుబడి అంతంత మాత్రం. వారి బతుకంతా ప్రకృతితో జూదమే. గిట్టుబాటు ధరల గోడు అరణ్య రోదనమే. వారి కడగండ్ల పునాదలపైనే అందరి సౌధాలు. వారి శ్రమకు పగలు, రాత్రి, ఎండ, వాన ఉండవు. ఇంత చేసి ఆ శ్రమ శక్తి అంతా ఏమి బాపుకుంటుంది? వీరిలో ఎవరైనా, ఏనాడైనా వాటిని చూశారా? వారి అగచాట్లు అంతానికి ఎన్నడైనా అంగిట్లో నుంచి అక్షరాలు వచ్చాయా? అసలు గ్రామీణ భారతం ఎంతగా కునారిల్లుతుందో కనీసం ఏనాడైనా ఊహించగలిగారా! మరి వారి జీవితమంతా చాకిరీకి అంకితమైనా వారి బతుకులలో వెతలు తప్ప ఏమి మిగులుతున్నాయి? మనదేశంలో పెట్టుబడులన్నీ అతి తక్కువ శ్రామికులు అవసరం ఉన్న చోటే కేంద్రీకృతం అవుతుంటాయి. అందులో అత్యంత నైపుణ్యాల విస్తరణతో, మన శ్రామిక శక్తిలో కార్పొరేట్ ఇండియాలో 7/8 శాతం మాత్రమే ఉంది. మిగతా అంతా అత్యంత దయనీయ పెట్టుబడితోనే సర్దుకు పోవాల్సి వస్తుంది. అత్యధిక పెట్టుబడి అత్యంత తక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంటే ఇది ఎవరికి కళ్లకీ కనిపంచదు. ఎవరూ ఏమాత్రం పట్టించుకోరు.ఆర్థిక సంస్కరణలు మొదలై మూడు దశాబ్దాలు అయినా తలసరి సగటు ఉత్పాదక శక్తిలో మన దేశం దిగువస్థాయిలో ఉంది. దీనికి కారణాల్లో కార్పొరేట్ రంగం



తమ పెట్టుబడిని అధిక ఉపాధి కల్పించే రంగాలకు తరలించడమే. నేటి భారతంలో ఇప్పుడు ఉన్నంత నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేదని గణాంక వివరాలు తెలుపుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక విధానాల పుణ్యమా అని గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో దాదాపు 14 కోట్ల మంది ఉపాధి అవకాశాలు కోల్పోయినట్లు వివిధ సర్వేల్లో వెల్లడయింది. దీని ఫలితాలు 2023లో ప్రపంచ ఆకలి సూచికలో మనదేశం స్థానం దిగజారడంద్వారా బహిర్గతం అయ్యాయి. ప్రపంచంలో ఆయా దేశాలు పనిగంటలను పరిశీలిస్తే అధిక ఉత్పాదనకు అధిక పని గంటలకు సంబంధం లేదని రుజువు అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పనిగంటలు వారానికి 40 నుంచి 48 గంటల మధ్య మాత్రమే ఉన్నాయి.అభివృద్ధి చెందిన దేశాలలో ఐదు రోజులలో వారం, నాలుగు రోజుల వారం పద్ధతి అమలు చేస్తున్నారు. ఫ్రాన్స్ 35 గంటల పనివారం అమలు చేస్తున్నది. అమెరికాలో గతంలో 60 గంటల పని వారం ఉంటే దాన్ని ఇప్పుడు 33 గంటలకు తగ్గించారు. నెదర్లాండ్‌లో 27 గంటల పనివారం అమల్లో ఉంది. జర్మనీ 25.6 గంటల సగటు పని వారం అమలు చేస్తున్నది. ఇటలీలో సంవత్సరం మొత్తం 1692 గంటల పనిరోజులు అమలవుతున్నాయి. అలాగే జపాన్‌లో 1607 గంటలు,రష్యాలో 1874 గంటలు, ఇంగ్లాండ్ 1531 పనిరోజులు అమలు చేస్తున్నాయి. మనదేశంలో రోజుకి ఎనిమిది గంటలు వారానికి 48 గంటల పనిరోజులు అమల్లో ఉన్నాయి. ఐరోపాలో వివిధ ప్రాంతాల భౌగోళిక శీతోష్ణ పరిస్థితులను బట్టి పని గంటలు ఉన్నాయి. పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఆరోగ్య, రక్షణ, పనిసామర్థ్యంపెంపు, ఉత్పాదకత అవసరం. నిరుద్యోగం, శ్రామికశక్తి లభ్యం వంటిఅంశాలు పనిగంటలను ప్రభావితంచేస్తాయి. ఈ దష్ట్యానే ప్రపంచ ఆరోగ్యసంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ ఎక్కువ పనిగంటలు నిర్ణయిస్తే వ్యాధుల బారినపడతారని, సుదీర్ఘ పనిగంటలు వద్దని చెప్పాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో గత 150 సంవత్సరాల నుండి పనిగంటలు తగ్గడం గమనార్హం. జర్మనీలో ఇవి 59శాతం, 1870లో వారానికి 68 గంటల నుండి 2017లో 28 గంటలలోపునకు వచ్చాయి. జపాన్‌లో 1961లో 44 గంటలు.ఇది 1950తర్వాత అత్యంత ఎక్కువ. అది క్రమంగా 2017లో 35 గంటలకు తగ్గింది. అక్కడ ఆదాయం పెరిగే కొలదీ పనిగంటలు తగ్గడంతోపాటు విశ్రాంతి పెరిగింది. నిజానికి అధిక ఉత్పాదక స్తోమత ఆర్థిక వ్యవస్థలలో కార్మికుల తక్కువగా శ్రమిస్తారు. అందుకు భిన్నంగా ఉత్పాదకశక్తి తక్కువగల వారు అత్యధికంగా శ్రమిస్తారు. వీటన్నింటిని పరిగణించే ప్రపంచకార్మిక సంస్థ పనికాలాన్ని, శ్రమ జీవితాల్ని సమతుల్యానికి తగిన ప్రమాణాలు ఏర్పరిచింది. పరిమితులు విధించింది. అవి శ్రామికులపై చూపే శారీరక, మానసిక ప్రభావం అపరిమితం. వీరి ప్రకారం పనికాలం వారానికి 70 గంటలు అయితే వారి జీవితాల్లో వెలుగు రేఖలు ఏమైనా మిగిలిఉంటే అవన్నీ అర్థాంతరంగా హరించుకుపో తాయి. ఆ ప్రమాదం ముంచుకు రాకుండా చూడాలి.ఇప్పటికే ఐటి ఉద్యోగులపై ప్రపంచవ్యాప్తంగా పలు విధాల అపసవ్య వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో వాస్తవాలు ఆ రంగంలో వారికి బాగా తెలిసిఉండాలి. తీవ్ర ఒత్తిడితో ఎవరైనా ఎంతకాలం సమర్థవంతంగా పనిచేయగలరు? ఇంత చెప్పే వీరంతా(ప్రభుత్వంతో కలిపి) పరిశోధనలపై పెట్టిన పెట్టుబడి 2021 నీతి ఆయోగ్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ ప్రకారం2018లో ఇండియా స్థూల వ్యయం పరిశోధన అభివృద్ధిపై ప్రపంచం మొత్తంలో అట్టడుగున జిడిపిలో 0.65శాతంగా ఉంది. మనం ప్రపంచ మార్కెట్లో ఎందుకు పోటీపడలేకపోతున్నాం అనేది మూర్తిగారు,వారి మద్దతుదారులు వీటిపై దృష్టిపెడితే, వీటి పెంపునకు అన్నివిధాల దోహదపడగలిగితే దేశానికి అందునా ప్రజలకు శ్రేయస్కరం కాగలదు. ●

# చైనాలో తలెత్తిన మరో మహమ్మారి



## మళ్లీ కరోనా తరహా విలయం?

**బీజింగ్, నవంబరు 23:** చైనా పుట్టిన మరో వ్యాధి ప్రపంచాన్ని భయాందోళనలకు గురి చేస్తోంది. ఇప్పుఇడిప్పుడే చైనాలో పుట్టిన కరోనా మిగల్చిన విషాదం నుంచి ప్రపంచ దేశాలు కోలుకుంటు న్నాయి. ఇంతలోనే అక్కడి నుంచి మరో వ్యాధి పుట్టుకురావడం ప్రపంచాన్ని కలవరానికి గురి చేస్తోంది. చైనాలోనిపాఠశాల్లో అంతుచిక్కని న్యుమోనియా వ్యాధి విజృంభిస్తోంది. ఈ ప్రధానంగా చిన్నారులపై ప్రభావం చూపిస్తుండడం కలవర పరుస్తోంది. దీని కారణంగా పిల్లల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, జ్వరం వంటివి వ్యాపిస్తున్నాయి. దీంతో బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని ఆస్పత్రులు బాధిత చిన్నా రులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఈ అంటు వ్యాది ప్రజలకుండా చైనాలోని స్కూళ్లకు తాత్కాలిక సెలవులు ప్రకటించారు. టీచర్లలో కూడా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుండడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. చైనాలో కనోనా నియంత్రణ కోసం విధించిన ఆంక్షలు ఎత్తివేయడంతో ఇన్‌ఫ్లూయెంజా, మైకో ప్లాస్మా, న్యుమోనియా, శ్వాసకోశ సిన్సిట ియల్ వైరస్ వంటి అంటువ్యాధులు ప్రబలుతున్నా యని, ఈ వ్యాధికారక వ్యాప్తికి చైనా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

ఈ క్రమంలో దేశంలోని ఉత్తరాన వ్యాపిస్తున్న శ్వాసకోశ అనారోగ్యాలకు సంబంధించిన మరింత సమాచారం ఇవ్వాలని చైనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించ డానికి చైనీయులు చర్యలు తీసుకోవాలని సూచిం చింది.. డబ్ల్యుహెచ్ఒ ప్రకారం గత మూడేళ్లలో ఇదే కాలంలో ఉత్తర చైనాలో ఇన్‌ఫ్లుయెంజా అనారోగ్యం పెరుగుతోంది. 'పిల్లలలో శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల, న్యుమోనియా సమూహాలను నివేదిం చడంపై వివరణాత్మక సమాచారం ఇవ్వాలని డబ్ల్యుహెచ్ఒ చైనాకు అధికారిక అభ్యర్థన చేసింది.' అని ఐక్యరాజ్యసమితి ఆరోగ్య సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌ఫ్లుయెంజా, సార్స్ కోవ్-2 (కోవిడ్-19కు దారితీసే వైరస్), శిశువులను ప్రభావితం చేసే ఆర్ఎస్‌వి, మైకోప్లాస్మా న్యుమో నియాతో సహా తెలిసిన వ్యాధికారక వ్యాప్తిలో ఇటీవలి పోకడలపై కూడా డబ్ల్యుహెచ్ఒ అదనపు సమాచారాన్ని కోరింది. ఈలోగా టీకాలు వేసుకో వడం, అనారోగ్య వ్యక్తుల నుంచి దూరంగా ఉండడం, మాస్కులు ధరించడం వంటి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరింది.

చైనాలో వ్యాపిస్తున్న ఈ న్యూమోనియా వ్యాధి గురించి ప్రోమెడ్ బయటపెట్టింది. ప్రోమెడ్ అనేది ప్రపంచ దేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధుల గురించి ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫాం. ఈ ప్రోమెడే చైనాలోని న్యుమోనియా వ్యాప్తి గురించి బయటి ప్రపంచానికి చెప్పింది. 2019లో చైనాలో పుట్టిన కరోనా గురించి ఈ ప్రోమెడ్ సంస్థనే మొదట బయటపెట్టింది. అయితే చైనాలో ప్రస్తుత న్యుమోనియా వ్యాధి ఎప్పుడు మొదలైందనే విషయం స్పష్టంగా తెలియదని ప్రోమెడ్ తెలిపింది.

అయితే ఈ న్యూమోనియా కూడా మరో కరోనా మహమ్మారి మాదిరిగా మారు తుందా? లేదా అనేది కూడా ఇప్పుడే చెప్పలేమని వివరించింది. అయితే దీని కారణంగా మరోసారి కరోనా తరహా విలయం తప్పదేమోననే భయం కూడా పలువురిలో ఉంది.





## మహువా వివాదంలో
# మౌనం వీడిన మమతా బెనర్జీ!

**కోల్‌కతా, నవంబరు 23:** సొమ్ములు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు లేవనెత్తారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్‌ఎంపి మహువా మొయిత్రా వివాదంపై పార్టీ అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఎట్టకేలకు మౌనం వీడారు. లోక్‌సభ నుంచి మహువాను బహిష్క రించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కానీ, లోక్‌సభ ఎన్నికల ముందు ఇవి ఆమెకు సహాయపడతాయన్నారు. కోల్‌కతా లోని నేతాజీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీదీ మహువా వ్యవహారంపై తొలిసారి స్పందించారు. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటున్న కేంద్ర సంస్థలు 2024 ఎన్నికల తర్వాత బిజెపితోనే వెళతాయి. కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఉండేది మరో మూడు నెలలే. వివిధ కేసుల్లో మా పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారు. ఎంపి మహువా మొయిత్రాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే ఆమెకు సాయం చేస్తుంది అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోల్‌కతా లేదా ముంబయిలో జరిగితే భారత్ విజయం సాధించి ఉండేదని మమతా బెనర్జీ వ్యాఖ్యానిం చారు. భారత ఆటగాళ్లను చూసి గర్వపడుతున్నా మని అన్నారు. దేశం మొత్తాన్ని కాషాయీకరణ చేయాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని ఆరో పించారు. ఆటగాళ్ల జెర్సీలు మొదలు, కొన్ని రైళ్లను ఆ రంగులోనే రూపొందిస్తున్నారని విమర్శించారు. ఇదిలా ఉంటే డబ్బులు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని లోక్‌సభ నైతిక విలువల కమిటీ సిఫార్సు చేసినట్లు వార్తలువచ్చాయి. ఈ వ్యవహా రంపై తొలినుంచి మౌనంగా ఉంటోన్న తృణమూల్ కాంగ్రెస్ కొన్ని రోజుల నుంచి ఆమెకు మద్దతుగా మాట్లాడటం మొదలుపెట్టింది. ఇటీవలే మహువాకు పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించిన టిఎంసి ఓ జిల్లాకు పార్టీ అధ్యక్షురాలిగా నియమించింది.



### హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం
## ప్రాంతీయ సంక్షోభంగా మార్చొద్దు
### జి-20 దేశాలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ఇజ్రాయెల్-హమాస్ పోరు ప్రాంతీయ సంక్షోభంగా రూపుదాల్చకుండా అడ్డుకోవాలని ప్రధాని మోడీ జి-20 దేశాలకు పిలుపునిచ్చారు. బుధవారం జి-20 శిఖరాగ్ర సదస్సు వర్చువల్ భేటీ సందర్భంగా జి-20 దేశాధి నేతలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్రమోడీ ప్రసం గించారు. 'ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదు. ఉగ్రవాదం కారణంగా ప్రపంచంలో ఎక్కడ పౌరులు మరణించినా తీవ్రంగా ఖండించాల్సిందే. బందీలను వదిలేస్తామంటూ హమాస్ ఉగ్రవాదులు ప్రకటించడం నిజంగా స్వాగతించాల్సిన విషయం. గాజాలో నిరంతర మానవతా సాయం అందించడం తప్పనిసరి. ఇజ్రాయెల్-హమాస్‌యుద్ధం ప్రాంతీయ సంక్షోభంగా పరిణామం చెందకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థితర నెలకొనాలి' అని ప్రధాని మోడీ వ్యాఖ్యా నించారు. 'ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ (ఎఐ) దుర్వినియోగం ఆందోళనకరం. ఈ విషయంలో భారత వైఖరి సుస్పష్టం. ఎఐ రంగం అంతర్జాతీయ క్రమబద్ధీకరణకు ప్రపంచ దేశాలతో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని మోడీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో మాదిరిగా గాజాస్ట్రిప్‌లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తనను షాక్‌కు గురిచేసిందని భేటీ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు.

## కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### నలుగురు దుర్మరణం

**లక్నో, నవంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకెళ్లిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఐదుగురు తీవ్రంగా గాయ పడ్డారు. కాన్పూర్ దేహత్ జిల్లా ఎసిపి మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. అతి వేగంగా దూసు కొచ్చిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. డ్రైవర్, నలుగురు చిన్నారులు తీవ్రగాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని సమీపం లోని ఆస్పత్రికి తరలించారు.

### భూ ప్రకంపనలతో మరోసారి
## వణికిన నేపాల్

**కఠ్మాండు, నవంబరు 23:** హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుఝామున మక్వాన్‌పూర్ జిల్లాలో భూమి కంపించింది. దీని తీవ్రత 4.5గా నమో దయిందని నేపాల్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. భూకంప కేంద్రం చిట్లాంగ్‌లో ఉన్నదని వెల్లడించింది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. ఇళ్ల నుండి రోడ్లపైకి పరు గులు తీశారు. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబం ధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ నెల 3న నేపాల్‌లో 6.4 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. భూకంపం ధాటికి పెద్ద సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో 157 మంది మరణించారు. దీని ప్రభావంతో ఉత్తర భారతదేశంలో భూమి కంపించింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

# ప్రపంచ వ్యాప్తంగా హమాస్ వేట

## రంగంలోకి మొస్సాద్: నెతన్యాహు



**జెరూసలెం,నవంబరు 23 :** హమాస్ మూలాలను లక్ష్యంగా చేసుకొని గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్ తన వేట విస్తరించినుంది. విదేశాల్లో ఉంటున్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకునే బాధ్యతను ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాదకు అప్పగించినట్లు ప్రధాని నేతన్యాహు ప్రకటించారు. హమాస్ దళాల ఏరివేత లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ ప్రభుత్వం తన ఆపరేషన్‌ను విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. ఇందు కోసం నిఘా సంస్థ 'మొస్సాద్‌'ను రంగంలోకి దించింది. ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహు స్పష్టం చేశారు. ప్రధానంగా గల్ఫ్ దేశాలైన ఖతార్, లెబనాన్‌లోని హమాస్ ఉగ్రనేతలు ఉంటున్నారని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా.. బందీల విడుదలపై ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం .. 50 మంది బందీలను హమాస్ విడుదల చేయాల్సి ఉంది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతోపాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందం అమలు కాస్త ఆలస్యం కానుంది. శుక్రవారం వరకు కాల్పులు జరుపుతా మని ఇజ్రాయెల్ ప్రభుత్వం తెలిపింది. కాగా.. ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం.. హమాస్ అగ్రనేతలపై చర్యలకు 'మొస్సాద్'కు ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు.

**అల్‌షిఫా ఆసుపత్రి కింద టన్నెల్**

ఇజ్రాయెల్, హమాస్ భీకర పోరులో గాజాలోని అతి పెద్ద ఆసుపత్రి అల్‌షిఫా కీలక కేంద్రంగా ఉంది. ఆ ఆసుపత్రిపై పట్టు సాధించిన ఇజ్రాయెల్ దళాలు దానికింద ఉన్న టన్నెల్ దృశ్యాలను వెలుగులోకి తీసుకువచ్చాయి. దీనిని హమాస్ మిలిటెంట్లు మిలిటరీ కార్యకలాపాలకు ఉపయో గిస్తున్నారని వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ సైన్యం ట్విటర్‌లో టన్నెల్ దృశ్యాలను షేర్ చేసింది. పైభాగంలో అల్‌షిఫా ఆసుపత్రి కింద హమాస్ కాంప్లెక్స్ హమాస్ మిలిటెంట్లు ఆసు పత్రుల కింద నక్కుతున్నారు. ఈ వాదనకు తిరుగు లేని సాక్ష్యాలు ఈ దృశ్యాలు. హమాస్ ఆసుపత్రుల నుంచి యుద్ధం చేస్తోంది. ఈ గ్రూప్ చర్యలను ప్రపంచం ఖండిస్తుందా? అని సైన్యం ప్రశ్నించింది. సైన్యం ఈ టన్నెల్ వద్దకు కొందరు పాత్రికేయుల్ని కూడా తీసుకెళ్లింది. ఇది నగరం నుంచి ఆసుపత్రి వరకు ఉన్న అతి పొడవైన టన్నెల్ ఆసుపత్రిని మానవ కవచంగా వాడుకుని మిలిటెంట్లు అక్కడ సుదీర్ఘకాలం ఉండగలరు అని తెలిపింది. టన్నెల్‌లో వాష్‌రూం, కిచెన్, ఎసి మీటింగ్ రూం కూడా ఉన్నట్లు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన విషయం తెలిసిందే. వందలమంది ప్రాణాలు బలితీసుకొని 240 మందిని అపహరించి గాజాలో బందీలుగా చేసుకుంది. అనంతరం ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతోన్న పోరులో ఇప్పటివరకు 13వేల మందికిపైగా స్థానిక ప్రజలు ప్రాణాలు కోల్పో యారు.

ఈ క్రమంలోనే నాలుగు రోజులపాటు యుద్ధానికి విరామమిచ్చేలా ఇజ్రాయెల్ ప్రభుత్వానికి, హమాస్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బందీలుగా ఉన్న 50 మందిని హమాస్ విడుదల చేస్తుండగా బదులుగా ఇజ్రాయెల్ తమ దేశంలోని జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతో పాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు ముందుకొచ్చింది.

# ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమే



### జీ 20 భేటీలో పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో,నవంబరు 23 :** ఉక్రెయిన్‌లో సైనిక చర్యను ముగించేందుకు శాంతి చర్చలకు తాము సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లోని పరిస్థితులు విషాదకరమేనన్నారు. యుద్ధ పరిష్కారం కోసం చర్యలను తామెప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. భారత్ అధ్యక్షతన జరి గిన జీ20(జి20) దేశాధినేతల పర్చువల్ సద స్సులో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అవును సైనిక చర్య ఎప్పటికీ విషాదరకరమే. దీన్ని ఎలా ఆపాలన్న దానిపై మనం ఖచ్చితంగా ఆలోచనలు చేయాలి. ఉక్రేయిన్‌తో శాంతి చర్యలను రష్యా ఎప్పుడూ తిరస్కరించలేద్ను అని ప్రపంచ నేతలతో పుతిన్ అన్నారు. ఈ భేటీలో పుతిన్ దాదాపు 17 నిమిషాలు ప్రసంగించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధ వారం సాయంత్రం ఈ సదస్సు జరిగింది.

దీనిలో పలువురు జీ20 దేశాధినేతలు పాల్గొనగా.. చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మాత్రం ఈభేటీకి దూరం గానే ఉన్నారు. ఆయన స్థానంలో చైనా ప్రధాని లి కియాంగ్ హాజరయ్యారు. ఉగ్రవాదం తోపాటు ఇజ్రాయెల్- హమాస్ పోరుతో పశ్చిమా సియాలోనెలకొన్న పరిస్థి తులపై దేశాధినేతలు చర్చించారు. సైనిక చర్య పేరుతో 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా.. ఏడాదిన్నరకు పైగా యుద్ధం కొనసాగిస్తూనే ఉంది.అయితే ప్రస్తుతం అక్కడ మళ్లీ శీతాకాలం వచ్చేసింది. దీంతో రష్యా దాడులను ఎదుర్కోవడం కాస్త కష్టంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల అన్నారు.

# డీప్‌ఫేక్‌లు సృష్టించేవారికి పెనాల్టీ



### కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,నవంబర్ 23 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడి కోసం త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో అలజడి సృష్టిస్తున్న డీప ఫేక్ వీడియో వ్యాప్తి కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అమల్లోకి రా నుంది. ఈ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామజిక మాధ్య మాలకు భారీ జరిమానా విధించే యోచ నలో ఉన్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోల కట్టడిపై చర్చించేందుకు కేంద్రం గురువారం కీలక సమావేశం నిర్ణయించింది. సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేధపై పనిచేసే నిపుణులతో చర్చించింది. ఈ సమావేశం అనం తరం కేంద్ర ఐటీ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. మన ప్రజాస్వామ్యా నికి డీప్‌ఫేక్ సరికొత్త ముప్పుగా పరిణమించిం దని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కట్టడి చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. రాబోయే కొన్ని వారాల్లో దీనికి సంబంధించిన కొత్త నిబంధనలను సవరించడమో లేకపోతే కొత్త చట్టం తీసుకురావడమో చేస్తాం అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

డిసెంబరు తొలివారంలో దీనిపై మరోసారి చర్చిస్తామన్నారు. ఇటీవల సినీ తారలు, రష్మిక, కాజోల్, కత్రినాకైఫ్,సచిన్ కుమార్తె సారా సహా పలువురు సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. టెక్నాలజీ దుర్విని యోగంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే ఈ చర్యలకు సిద్ధమైంది.

## 'సుప్రీం'తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత

**తిరువనంతపురం,నవంబర్ 23 :** సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ గురువారం కేరళలో కన్నుమూశారు. గతంలో తమిళనాడు గవర్నర్‌గా కూడా పని చేశారు. సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవి (96) కన్నుమూశారు. కేరళలోని కొల్లాం లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ సంతాపం తెలియ జేశారు. తొలి మహిళా సుప్రీం కోర్టు న్యాయ మూర్తిగా జస్టిస్ ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జస్టిస్ ఫాతిమా బీవి. 1927,ఏప్రిల్ 30న కేరళలోని పతనం తిట్టలో జన్మించారు. తండ్రి ప్రోత్సాహంతో ఆమె న్యాయవాద విద్య అభ్యసించారు. 1950లో కేరళ బార్ కౌన్సిల్‌లో పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించిఇన తొలిమ హిళగా రికార్డు నెలకొల్పారు. అనంతరం 1974లో జిల్లాలో సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా



బాధ్యతలు చేపట్టారు. 1980లో ఇన్‌కమ్‌ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో జ్యుడిషియల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. 1983 నుంచి 1989వరకు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అనతంరం 1989 అక్టోబర్ 6నుంచి 1992 ఏప్రిల్ 29 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 1997లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ ఆమెను తమిళనాడు గవర్నర్‌గా నియమించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,629కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,136మంది కోలుకోగా 198 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33,295కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,926కి చేరగా,80,23,350మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,598కి చేరింది. అందులో 68,35,468 మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది.అందులో 40,48,551మంది కోలుకున్నారు.40,359మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,745కి చేరింది.అందులో 35,72, 650 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,501మందికి కరోనా సోకింది.21,21,729మంది కోలుకున్నారు. 23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది.అందులో 21,04,984మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు.

### కర్ణాటక పేదల ఖాతాలకు
## 68వేల కోట్లు
### - సిద్దరామయ్య

**బెంగళూరు,నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో పేదల సంక్షేమం కోసం అమలుచేస్తున్న 5 గ్యారంటీ పథకాలకు ఇప్పటివరకు 38వేల కోట్లు రూపాయలను వారి ఖాతాల్లో వేశామని ఇది వచ్చే ఏడాది 68వేలకోట్లు పెరగనుందని సిఎం చెప్పారు. ఆయన గురువారం బాగలకోట జిల్లా హున గుందలో జరిగిన కెఎస్ ఫౌండేషన్ ఉచిత కెఎఎస్ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభం సభలో మాట్లాడారు. పేద మహిళల సాధికారత కోసం అమలవుతున్న శక్తి,గృహజ్యోతి,గృహలక్ష్మి,అన్నభాగ్య గ్యారంటీ పథకాలకు 38వేల కోట్ల రూపాయలు లబ్ది పొందా రని తెలిపారు.

ఇది వచ్చే ఏడాది 68వేల కోట్లు వెచ్చిస్తామని అన్నారు.పేదలబాగు కోసం గ్యారంటీ పథకాలను తాను ప్రకటించి అమలుచేస్తే రాష్ట్ర ఖజానా దివాలా తీస్తుందని విపక్షాలు చేసిన ఆరో పణలకు బదు లిస్తూ ఎక్కడ ప్రభుత్వం దివాలా తీసిందని ప్రశ్నించారు. పేదల బాగు కోసం సర్కారు సొమ్మును బ్యాంకు ఖాతాలకు వేస్తే దివాలా తీసినట్లా అని నిలదీశారు.కాంగ్రెస్ నాయకురాలు వీణా కాశప్పనవరు బాగలకోట జిల్లాలో పేద విద్యార్థులను కర్ణాటక అడ్మినిస్ట్రేషన్ సర్వీసులకు ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వటం సంతోషంగా చెప్పారు. ఈసారి 200మందికి ట్రైనింగ్ ఇస్తారు.వచ్చే జనవరి నుంచి 1500మంది పేద విద్యార్థులకు కెఎఎస్ మరియు సబ్ ఇన్‌స్పక్టర్ ట్రైనింగ్ ఇస్తారు.బీహార్‌లో నితీషకుమార్ పేదల కోసం కులగణన జరిపి నివేదిక ప్రకటిస్తే అక్కడి సర్కారు పడిపోయిందా అని ప్రశ్నించారు.

### ఆహారం కోసం స్థానికుడిని కొట్టిన ఉగ్రవాదులు
## ఎన్‌కౌంటర్ చేసిన సైన్యం

**జమ్మూకశ్మీర్,నవంబర్ 23 :** తమ అవసరాలు తీర్చలేని స్థానికులను హింసించిన ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. ప్రస్తుతం కాల్‌కోట్‌లో జరు గుతున్న ఎన్‌కౌంటర్‌లో లష్కరే కీలక కమాండర్‌ను మన దళాలు హమర్చాయి. కశ్మీర్‌లోని ఓ గ్రామంలో ఆహారం కోసం కొందరు ఉగ్రవాదులు స్థానికులను దారుణంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన సైనికులు భారీ ఆపరేషన్ చేపట్టంది. ఈ క్రమంలో ఐదుగురు సైనిక సిబ్బంది మృతి చెందారు. అయిన లెక్కచేయకుండా ఆపరేషన్ కొనసాగించి ఉగ్ర సంస్థ టాప్ కమాండర్‌ను మన దళాలు మట్టుబెట్టాయి.జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లా కాల్‌కోట్ అడవుల్లో దాదాపు 24 గంటల నుంచి జరుగుతున్న భీకర ఎన్‌కౌంటర్‌లో పురోగతి కనిపించింది. నేడు భద్రతా దళాలు లష్కరే తోయిబా సంస్థకు చెందిన ఒక టాప్ కమాండర్‌ను, ఒక స్నైపర్‌ను హతమార్చాయి. మృతులను పాక్ జాతీయులుగా గుర్తించాయి. కశ్మీర్ ఉగ్రవాదాన్ని మళ్లీ ఎగదోయడమే లక్ష్యంగా అతడు పాక్ నుంచి వచ్చాడు. ఐఈడీలను పేల్చడం, గుహల్లో దాక్కొని ఉగ్రకార్యకలాలపాలు జరపడంలో నిపుణుడిగా అతడి సైన్యం గుర్తించింది. ఈ ఎన్‌కౌంటర్‌పై సైన్యం పీఆర్‌వో మాట్లాడుతూఖారీ అనే ఉగ్రవాది అఫ్గానిస్థాన్, పాకిస్థాన్‌లలో శిక్షణపొందాడని పేర్కొ న్నారు. అతడు లష్కరే ఉన్నత స్థాయి హోదాలో పనిచేస్తున్నాడని వెల్లడించారు. ఇక మరణించిన రెండో ఉగ్రవాది అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన స్నైపర్‌గా పేర్కొన్నారు.ఇటీవల బిజిమర్ గ్రామంవద్ద ఆహారం ఇవ్వలేదని స్థానిక గుజ్జర్‌ను కొందరు ఉగ్రవాదుల దారుణంగా కొట్టారు. దీంతో ఆగ్రహిం చిన గ్రామస్థులు భద్రతా దళాలకు సమాచారం అందించారు. వెంటనే సైన్యం ఇతర దళాలను సమ న్వయం చేసుకొంటూ యాంటీ టెర్రర్ ఆపరేషన్ చేపట్టింది. కాకపోతే పర్వతాల్లో నక్కిన ఉగ్రవాదులకు అక్కడి పరిజ్ఞానం ఉండడంతో మన దళాలపై కాల్పుల జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు కెప్టెన్లతోపాటు మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కొల్పొయారు. ఈ ఘటనలో గాయపడిన మరో సైనికుడు నేడు మరణించాడు.


**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 443 of 2023**

Between:
M/s. YES Bank Ltd., ...Applicant
And
Mr. Mora Venkata Naga Sai Tilak Reddy ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
1. Mr. Mora Venkata Naga Sai Tilak Reddy S/o. Mr. M VSA Prasad Reddy, H No 11-1/57/302, SSV Residency, Sai Priya Colony, Opp Petrol Bunk, Dammaiguda, Nagaram, KV Ranga Reddy, Hyderabad-500083.
2. Mrs Mora Lakshmi, W/o. Mr. MVSA Prasad Reddy, H No 11-1/57/302, SSV Residency, Sai Priya Colony, Opp Petrol Bunk, Dammaiguda, Nagaram, KV Ranga Reddy, Hyderabad-500083. ....Defendants

Please take the summons in the above O.A.No. 445 of 2023 filed by the Applicant for Recovery of money of Rs.45,95,334.26/- (Rupees Forty Five Lakh Ninety Five Thousand Three Hundred Thirty Four And Twenty Six Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu daily newspaper and posted the matter to 28/12/2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 28/12/2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 22nd of November 2023.

(By order of the Court)
Sd/- Registrar,
Debts Recovery Tribunal-II, Hyderabad

# ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి

## బిఆర్ఎస్ పాలనను పాతరేద్దాం
## నిజామాబాద్ ఎంపి దర్మపురి ఆరవింద్



బిజెపి రోడ్‌షోలో మాట్లాడుతున్న ధర్మపురి ఆరవింద్

**దుబ్బాక, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రశ్నించే గొంతుకకు ప్రజలు పట్టం కట్టాలని, దొరల పాలనలను పారదోలాలని నిజామబాద్ ఎంపి దర్మపురి ఆరవింద్ అన్నారు. గురువారం దుబ్బాక నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునంధన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో నిజామబాద్ ఎంపి దర్మపురి ఆరవింద్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో సిఎం కేసిఆర్ పాలన కుటుంబ పాలన అయ్యిందే తప్ప ఏ మంత్రికి, ఎమ్మెల్యేకు కూడా ప్రధాన్యత లేదన్నారు. తెలంగాణలో దోరల పాలన అంతమొందించి బిజెపి పార్టీకి పట్టం కట్టాలన్నారు. ప్రశ్నించే గొంతుక రఘునంధన్‌రావు అని దుబ్బాక గడ్డపై మరో సారి ప్రశ్నించే గొంతుకకు పట్టం గట్టాలన్నారు. అభివృద్ధి అంటే కేసిఆర్ కుటంబం మాత్రమే అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏ మాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో డంఫ్ షెడ్‌లు, సిసి రోడ్లు, వీధిదీపాలు ఇలా అనేక అభివృద్ధి పనుల్లో కేంద్రం వాట ఉందన్నారు. లక్షల కోట్ల పేదల పైసలు ప్రాజేక్ట్‌ల పేరుతో దోచుకున్నారన్నారు. తెలంగాణలో కల్వకుంట కుటంబం దొచుకుంది అంత కక్కిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని గెలిపించి మోడీ ప్రభుత్వాని బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు నమ్మితే మోసపోతారు

## ● హిమాచల్‌ప్రదేశ్ మాజీ సిఎం జైరాంఠాకూర్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ హామీలను నమ్మితే మోసంపోతారని హిమాచల్ ప్రదేశ్ మాజీ సిఎం జైరాం ఠాకూర్ అన్నారు. గురువారం సోమాజిగూడ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన అమలుకు నోచుకోని హామీల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ 10 గ్యారంటీలను ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ అబద్దపు గ్యారెంటీలను మీ ముందు ఉంచేందుకు వచ్చానని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి యేడాది అయిన ఇప్పటి వరకు ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇచ్చిన మామీలు అమలు చేశామని, అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. 18 సంవత్సరాలు దాటిని మహిళలకు ప్రతినెల రూ.1500 ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క మహిళలకు ఇవ్వలేదన్నారు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆవుపేడ కిలో రెండు రూపాయలకు కొంటామని హామి ఇచ్చిందన్నారు. ఉద్యోగులకు ఓపిఎస్‌పై మొదటి కేబినెట్‌లోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పిందన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హామిలు నమ్మితే మోసపోతారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తోందని, అంతటా అవినీతే కనిపిస్తోందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోవాలని, అవినీతి నేతలకు శిక్ష పడాలన్నారు.

# నీట్ యుజి పరీక్షల్లో అర్హత ప్రమాణాల సవరణ

## ఎన్ఎంసి స్పష్టీకరణ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ మెడికల్ కోర్సుల్లో చేరడం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్ష అర్హత ప్రమాణాల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్పులు చేసింది. గుర్తింపు పొందిన బోర్డుల నుంచి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ లేదా బయో టెక్నాలజీతోపాటు అదనపు సబ్జెక్టుగా ఇంగ్లీష్‌తో 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు నీట్-యుజి పరీక్షకు అర్హులవుతారని ఎన్ఎంసి జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. గతలో దరఖా స్తులు తిరస్కరణకు గురైన విద్యార్థులకు సైతం ఈ నిర్ణయం వర్తిస్తుందని స్పష్టం చేసింది. అభ్యర్థులు 11, 12 తరగతుల్లో రెండేళ్లు కచ్చితంగా ఇంగ్లీష్‌తోపాటు పైసబ్జెక్టులను క్రమం తప్పకుండా అధ్యయనం చేసి ఉం డాలని ఎన్ఎంసికి చెందిన అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ నోటీసులో పేర్కొంది.

### నీట్‌లో సిలబస్ తగ్గింపు

నీట్-యుజిలో పాఠ్యాంశాలను తగ్గిస్తున్నట్లు జాతీయ పరీక్ష మండలి (ఎన్‌టిఎ) వెల్లడించింది. సిబిఎస్ఇ పాఠ్యాంశాల్లో జరిగిన మార్పులకు అనుగుణంగా నీట్-యుజిలోనూ సిలబస్‌ను హేతుబద్ధీకరించినట్లు తెలిసింది. వచ్చే యేడాది మే 5న నిర్వహించే పరీక్షలోనూ ఈ విధానాన్ని అమలుచేస్తున్నట్లు ప్రకటించింది. నవీకరించిన పాఠ్యాంశాల కోసం నీట్ వెబ్ సైట్‌ను చూడాలని విద్యార్థులు, విద్యా సంస్థలను ఎన్‌టిఎ కోరింది.

# కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర టూవీలర్ మెకానిక్స్ మద్దతు

## అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం: మాణిక్‌రావుఠాక్రే

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టూవీలర్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. గురువారం ఇందిరాభవన్‌లో ఎఐసిసి ఇన్‌చార్జి మాణిక్ రావ్‌ఠాక్రే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షుడు తోడేటి బాబు మాట్లాడుతూ కాం గ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మెకానిక్‌లకు సొంత ఇంటి కోసం భూమిని మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ మెకానిక్‌లకు పదివేల పింఛన్ నెలకు ఇవ్వాలని కోరారు. 85వేల మంది గ్యారేంజి ఓనర్లు, రెండున్నరలక్షల మంది మెకానిక్‌లు మొత్తంగా మూడున్నర లక్షల మంది వున్నామని తెలిపారు.

# కొండపాకలో అష్టాదశ శక్తిపీఠ ఆలయం

## ● రేపటి నుంచి మూడురోజుల యంత్ర ప్రతిష్ఠ: డా. కెవి రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 23, ప్రభాతవార్త :** భారతదేశంలోనే తొలి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రం త్రయాహ్నిక దీక్షతో తెలంగాణ రాష్ట్రం సిద్ధిపేట జిల్లా కొండపాక గ్రామం వందెకరాల ఆనంద నిలయం ప్రాంగణంలోని 5 ఎకరాల స్థలంలో అష్టాదశ శక్తిపీఠసహిత రామ లింగేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 5.50కోట్లతో నూతనంగా నిర్మించిన అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వరస్వామి శివాలయంలో ఈ నెల 25, 26వ తేదీల్లో వివిధ శాస్త్రోక్త పూజలు, హోమాల నిర్వహణాంతరం 27 కార్తీకమాస పౌర్ణమి సోమవారం ఉదయం 5.11గంటలకు శ్రీపుష్పగిరి పీఠాధీశులు జగద్గురువులు అభినవోద్దండ విద్యాశంకరభారతీస్వామి, గురుమదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీస్వామివార్ల కరకమలాల మీదుగా స్వామివార్ల, అమ్మవార్ల యంత్ర, విగ్రహ, ప్రాణ, శిఖర ప్రతిష్ఠలు, కళాన్యాసములు, షోడశతత్వ న్యాసములు, పూర్ణాహుతి, కుంభాభిషేకములు, స్వామివార్ల అనుగ్రహ ఆశీర్వచనములు, మహదాశీర్వచనములు తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి మీడియా తెలిపారు.

ఈ ఆలయంలో అష్టాదశ శక్తిపీఠాలు శాంకరీదేవి, కామాక్షీదేవి, శృంఖలాదేవి, చా ముండేశ్వరిదేవి, జోగులాంబాదేవి, భ్రమరాంబి కాదేవి, మహాలక్ష్మిదేవి, ఏకవీరాదేవి, మహాకాళీ దేవి, పురుహూతికాదేవి, గిరిజాదేవి, మాణి క్యాంబా దేవి, కామరూపీదేవి, మాధవేశ్వరీదేవి, వైష్ణవీదేవి, మంగళగౌరీదేవి, విశాలాక్షీదేవి, సరస్వతీదేవి, ఉమా రామలింగేశ్వరస్వామి, పార్వతీదేవి, సుబ్రహ్మణ్యస్వామి, గణపతి స్వామివార్ల మొత్తం 22 విగ్రహాలను ప్రతిష్ఠిండ చడం జరుగుతుందని, దీనివల్ల ఒకేచోట శక్తి కేంద్రీకృతమవుతుందని, భక్తులంతా ఈ క్షేత్రాలన్నింటినీ ఒకేచోట దర్శించుకొనే అవకాశం కలుగుతుందని రమణాచారి వివరించారు. గట్టు రాంరాజేశం గుప్త సత్సంకల్పం, కోటిన్నర ప్రథమ విరాళంతోపాటు 23మంది ఫౌండర్ ట్రస్టీలు ఒక్కొక్కరు 9లక్షలు, 25మంది ట్రస్టీ సభ్యులు ఒక్కొక్కరు 3లక్షల చొప్పున విరాళాలు, వివిధ ప్రాంతాలకు చెందిన మరికొంతమంది దాతల విరాళాలతో 5.50కోట్లను సమకూర్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వందెకరాల ఆనందనిలయం ప్రాంగణంలో ఒక వృద్ధాశ్రమం, బాలసదనం, కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం, గోశాల, సత్యసాయి ట్రస్ట్ బాలికల జూనియర్ కాలేజీ, చిన్నారుల హృద్రోగ సత్యసాయి వైద్యాలయం నడుపబడు తున్నాయని వివరిస్తూ ఉమారామలింగేశ్వరస్వామి క్షేత్ర ప్రారంభోత్సవ పవిత్ర పుణ్యకార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులెల్లరూ ఉచితంగా పాల్గొని స్వామివార్ల, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ ట్రస్టీలు, డా. కె.వి.రమణాచారి కోరారు.



అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి దేవాలయం

# ఎన్నికల ప్రచారంలో అపశ్రుతి

## గుండెపోటుతో కార్యకర్త మృతి

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త:** అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో బుధవారం రాత్రి పెనువిషాదం చోటు చేసుకుంది. రాత్రి 10 గంటల సమయంలో అశ్వారావుపేట మండలం లోనిమల్లాయ గూ డెంలో ప్రచారం ఉధృతంగా ఉండగా, ఇందులో ప్రచారరథం మీద ఉత్సాహంగా పాల్గొన్న స్థానిక నాయకుడు గన్నె రమేష్(47) గుండెపోటు కారణంగా అక్కడికక్కడే కుప్పకూలి మరణించడంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెల కొన్నది. ఈయన మల్లాయగూడెం గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు. రమేష్ మరణానికి మెచ్చా నాగేశ్వరరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.



రమేష్ (ఫైల్)



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పుష్పలీల

# పాతబస్తీ అభివృద్ధి చేయని బిఆర్ఎస్

## మాజీ మంత్రి పుష్పలీల

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** హైదారాబాద్ పూర్తిగా వెనుకబడటానికి బిఆర్ఎస్ ఎంఐఎం కారణమని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు.

గాంధీభవన్‌లో మీడియాతో గురువారం మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను కెసిఆర్ తాగుబోతులుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం 18లక్షల రేషన్‌కార్డులను రద్దుచేసింది.

ఒక్క రేషన్ కార్డు కొత్తది ఇవ్వలేదు. 14లక్షల మందికి కరోనా సోకితే రాష్ట్రప్రభుత్వ ఆదుకోలేదు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేసి ప్రైవేటు పాఠశాలలు మూసివేసి ప్రైవేటు పాఠశాలలను మూసి వేశారు. ఆరోగ్యశ్రీ అమలు చేయక పేదలకు తీవ్ర అన్యాయం చేశారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తున్నారా?

## విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలపై నివేదిక సమర్పించండి
## ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు, విచారణ 4 వారాలు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** విద్యాసంస్థల్లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) భద్రతా మార్గదర్శకాలను ఎంత వరకు పాటిస్తున్నారో సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి తో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారి చేసింది. రాష్ట్రంలో ఉన్న 3700 పాఠశాలలు , కళాశాలల్లో సుప్రీంకోర్టు, ఎన్‌డిఎంఎ సిఫార్సులను అమలు చేయటం లేదని, అరకొర, సౌకర్యాలతో విద్యాసంస్థలు నడుపుతున్నారని, నిబంధనల మేరకు నడిపించే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. విద్యాసంస్థల్లో 33 లక్షలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ధర్మాసనానికి నివేదించారు. విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాలు, 2009, 2017లో సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన ఉత్పర్వు లను ప్రభుత్వం పాటించడం లేదని విన్నవిం చారు. వాదనలు విన్న ధర్మాసనం సమగ్ర నివేదిక కోరుతూ ప్రతివాదులకు నోటిసులు జారీ చేసింది.

# పేద విద్యార్థులకు ఎస్‌బిఐ స్కాలర్‌షిప్‌లు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** ప్రతిభావంతులైన పేదవిద్యార్థులను ప్రోత్స హిచే నిమిత్తం స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ప్రభు త్వ రంగంలోని అతి పెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ఎస్‌బిఐఎఫ్ ఆశా స్కాలర్‌షిప్ పేరుతో తన ఫౌండేషన్ ద్వారా ఏడాదికి రూ. 10 వేలను అందించాలని నిర్ణయించింది. ప్రధానంగా 6వ తరతి నుండి 12వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయనుంది. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు దీన్ని అమలు చేయనుంది. ఇందుకు ఈ నెల 30 లోపుగా ఎస్‌బిఐ ఫౌండేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఇందుకు గత విద్యా సంవత్సరంలో కనీసం 75 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. అలాగే సంబంధిత విద్యార్థి కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. 3 లక్షలు మించకూడదని ఎస్‌బిఐ స్పష్టం చేసింది.

# నేటి నుంచి ఎంఇడి, ఎంపిఇడి కౌన్సెలింగ్‌కు వెబ్‌ఆప్షన్లు

## 26న సీట్ల కేటాయింపు, కాలేజీల్లో చేరడానికి 28 వరకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023కు సంబంధించి ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌కు దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. దరఖాస్తు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో నేటి(శుక్రవారం), శనివారం రెండు రోజుల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ నెల 25న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేపడతారు. సీటు పొందిన వారు ఈ నెల 28 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించారు.

# ముగిసిన లాసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తు ప్రక్రియ

## నేడు అర్హత కలిగిన వారి లిస్టు ప్రకటన
## 25 నుంచి 27 వరకు వెబ్‌ఆప్షన్లు, 30న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. ఈ నెల 11న నోటిఫికేన్ జారీ చేయగా.. ముందుగా 21 వరకు దరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. అదికాస్త 23 వరకు పొడిగించారు. ఆ గడువు కూడా గురువారంతో ముగిసింది. దరఖాస్తు గడువు ముగియడంతో నేడు(శుక్రవారం) అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటించనున్నారు. అర్హత కలిగిన వారికి ఈ నెల 25 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్ల ఎడిట్ సౌకర్యం కల్పించారు. 30న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు డిసెంబర్ 1 నుంచి నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి.

రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 22 కాలేజీల్లో 4790 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 19 కాలేజీల్లో 2280 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో రాష్ట్రంలో 17 కాలేజీల్లో 930 సీట్లు అందబాటులో ఉన్నాయి. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.



సాల్మన్‌రాజ్‌ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసొసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ క్రిస్టియన్ కమ్యూనిటీ డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ పార్టీస్ సంయుక్త ఆధ్వర్యంలో అసొసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఆరునూరైనా నూరు ఆరైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, దీనికి తెలంగాణ ప్రజలే సాక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసొసి యేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు బిషప్ కె.తిమోతి, పి.మెన్నో జోయెల్, కోశాధికారి ఎం.పురుషోత్తమ్, జయ కుమార్ జాచియోస్, సహాయ కార్యదర్శి బెన్ననాయ్ రిచర్డ్, కార్యవర్గసభ్యులు ప్రమోద్ విల్సన్, ఆర్.కిషోర్, డి.జయపాల్, సి.హేమ లత, ఎం.షాలిని, రేఖల భద్రాద్రి, జి.సుకుమార్ ఆరూన్, విషాల్ తదితరులు పాల్గొన్నారు. గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 28 నియోజకవర్గాల్లో చాలా స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని, ఈ దఫా అటువంటి పరిస్థితులు లేకుండా నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీకే అసొసియేషన్ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా ఉంటే, మేమంతా మీవెంటే అని అన్నారు.

# అన్నివర్గాల అభివృద్ధే సిఎం కెసిఆర్ ధ్యేయం




ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్‌అలీ

**హుస్నాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. గురువారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిం ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక

## హుస్నాబాద్‌లో రెండు కోట్లతో ముస్లిం షాదీఖానా
## హోంమంత్రి మహమూద్ అలీ

తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడంతోపాటు ముస్లిం, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీలకు ప్రత్యేక బడ్జెట్, మైనారిటీ గురుకులాలు, మైనారిటీ విద్యార్థుల కొరకు ఓవర్‌సిస్ పథకం, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు షాదీముభారక్ వంటి పథకాలు ప్రవేశపెట్టిన విషయాలను గుర్తుచేశారు. కెసిఆర్ పథకాల వల్ల అన్నివర్గాల ప్రజలు ఆనందంలో ఉన్నారన్నారు. సతీష్‌కుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఇక ఈ హుస్నాబాద్ ప్రాంతంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మైనార్టీలకు షాదీఖానా నిర్మాణం కొరకు రూ 2కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎమ్మెల్యే తండ్రి కెప్టెన్ లక్ష్మికాంతరావుతోపాటు సతీష్‌కుమార్ ఉద్యమానికి ప్రాణం పోసారన్నారు. సమ్మేళనంలో ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వాహబ్ అన్వర్, ఇంతియాజ్‌తోపాటు ముస్లిం మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు తల నరుక్కుంటారు?

**దళితుడే ముఖ్యమంత్రి అన్నారు.. మాట తప్పితే తల నరుక్కుంటా అన్నారు**

**దళిత, అణగారిన వర్గాలను మభ్యపెట్టి పబ్బం గడుపుకోవాలనే కుట్ర చేస్తున్నారు**

**సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రానికి 20శాతానికిపైగా ఉన్న దళిత, అణగారిన వర్గాలను మభ్యపెట్టి పబ్బం గడుపుకోవాలనే కుట్రచేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. ఎన్ని సార్లు తరుక్కుంటారు అంటూ ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్రం ఉధృతంగా నడుస్తున్న రోజుల్లో దళిత వర్గాలకు మభ్యపెట్టేందుకు మీరు ప్రయోగించిన అస్త్రం దళిత ముఖ్యమంత్రి అన్నారు. ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన బహిరంగ సభలలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి దళితుడే ముఖ్యమంత్రి అన్నారు. ఆ తరువాత కూడా ఎన్నో సార్లు ప్రకటించారన్నారు. కెసిఆర్ మాట చెబితే తల నర్కుంటాడు కానీ మాట తప్పను అంటూ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన మీరు అధికారంలోకి రాగానే మీరు మాట మార్చారన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే తెలంగాణాకు తొలి బిసిని అందిస్తామని తాము చెబితే మీ సుపుత్రుడు కులం ముఖ్యంన కాదు, గుణం ముఖ్యం అని ప్రకటించారు. ఇది చాలదా మీ కుటుంబానికి బిసిల పట్ల అగౌరవానికి నిదర్శనం అన్నారు. నాకు ఏ పదవులు వద్దూ, నేను తెలంగాణాకు కాపలా కుక్కలా ఉంటానని పదేపదే వల్లెవేసిన మీరు అధికారంలోకి రాగాను మాది ఫక్తు రాజకీయ పార్టీ అని చెప్పి కెసిఆర్ మాట, నీటి మూట అని నిరూపించారన్నారు. మిగులు బడ్జెట్‌ను అప్పుల పాలు చేశారన్నారు. ఉద్యమ సమయంలో అమెరికాలో ఉన్న మీ కుమారుడిని, కూతురిని తెలంగాణ ప్రజలపై రుద్దారు. మియా బీబీ పదాన్ని మియాపూర్ భూముల వరకు విస్తరించారు. మీ బిడ్డ కవితమ్మే బతుకమ్మ అన్నట్లు ప్రజల నెత్తుల మీదు బలవంతంగా పెట్టరన్నారు.

2019 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఆ బురువును దించక పోతే ఆమె తెలంగాణ రెండో పవన్ సెంటర్ అయ్యేవార నడంలో ఎలంటి సందేహం లేదన్నారు. మరోవైపు సంతోష్‌కుమార్, వినోద్‌కుమార్ అంటూ వేలు విరిచిన చుట్టాలంతా రాష్ట్రంపై పడ్డారన్నారు. అల్లుడు హరీష్‌రావు విషయంలో మీరు మింగలేక, కక్కలేక నెట్టుకొస్తున్నారన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో మీ గుర్రం ఎగిరితే కనుక వారసత్వ పదవులతో తృప్తిపడే రాహుల్‌గాంధీ వంటి వారిని పక్కను కూర్చుని కేంద్ర ప్రభుత్వంతో పదవిని అలకరిండ్దామ నుకున్న మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. మీ పుత్రరత్నంను తెలంగాణ ముఖ్యమంత్రిని చేయాలని ఆశపడ్డాం న్నారు. మీ అత్యాశను గమనిస్తే మీకు స్వచ్ఛమైన మనస్సుతో పాటు బంగారు తెలంగాణు నిర్మించే ఉద్దేశ్యం లేదని, మీ కుటుంబాన్ని మాత్రమే బంగారు మయం చేసుకోవాలని తాపత్రయ పడుతున్నారేది సుస్పష్టం అన్నారు. దేశ ప్రజల అదృష్టం కొద్ది అప్పటి మీ అంచాలు తప్పడంతో మీ కుమారుడిని రాజకీయ కేంద్రంగా మార్చి రాష్ట్ర ప్రజలను మరోసారి మభ్యపెడుతు న్నారన్నారు. ఇలా మీరు మాట తప్పితే తలనరుక్కుంటాననే మాటపై నిలబడి ఉండే ఇప్పటి వరకు ఎన్నిసార్లు తలనరుక్కోవాల్సి న వచ్చేదో అన్నారు. పదిమంది దశకంతులలా వంద తలలున్నా సరిపోయేది కాదేమో అన్నారు. ఇన్ని రకాలుగా రాష్ట్రాన్ని మోసం చేసిన మీకు, మీ పార్టీకి రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్తారంటూ లేఖలో పేర్కొన్నారు.

# టి20 తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం

**2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన సూర్య సేన**

**అవలీలగా ఛేదించిన 208 ఆసిస్ లక్ష్యం**

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** 208 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆటగాళ్లు ఒకింత తడబడినా, తదుపరి తేరుకుని ఆసిస్ తమ ముందుంచిన భారీ లక్ష్యాన్ని అవలీలగా ఛేదించింది. 2 వికెట్లు తేడాతో 20 ఓవర్లు, 214 పరుగులు చేసిన సూర్యకుమార్ సేన ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించారు. దీంతో ఐదు టీ 20 సిరీస్‌లో 1-0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. కొండంత లక్ష్య ఛేదనలో భారత్ బౌలర్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లను ఉతికి ఆరేశారు. ?షాన్ కిషన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీతో ఆసిస్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఆ వెంటనే ఆగా సంఘా ఓవర్లో ఔట్ అయ్యాడు. మరో ఎండ్‌లో సూర్యకుమార్ యాదవ్ చెలరేగడంతో 55 పరుగులతో హాఫ్ సెంచరీని చేసి, తదుపరి దాన్ని కూడా దాటాడు. సియాన్ అబాట్ ఓవర్లో భారీ సిక్సర్‌తో సూర్య ఫిఫ్టీ సాధించాడు. 25 పరుగులకే 2 వికెట్లు పడిన సమయంలో ఇషాన్‌తో సూర్య మోడో వికెట్‌కు 133 పరుగులు జోడించాడు. ?షాన్ వెనుదిరగడంతో తిలక్ వర్మ 3 పరుగులతో క్రీజులోకి వచ్చాడు. 14 ఓబర్లకు 3 వికెట్ల నష్టంతో 133 పరుగులకు చేశారు. తొలుత కేవలం 3 ఓవర్లలోనే భారత్ ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. భారీ షాట్లతో కనిపించిన యశస్వీ జైస్వాల్ 21 పరుగులతో స్మిత్‌కు సులువుగా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకు ముందు రుతురాజ్ గైక్వాడ్ ఒక్క పరుగు కూడా చేయకుండానే రనౌట్ అయ్యాడు.

విశాఖపట్నంలో జరుగుతున్న తొలి టీ 20 టోర్నీలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 208 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లీస్ 50 బంతుల్లో 110 పరుగులు, 11 ఫోర్లు, 8 సిక్సర్లతో భారత్ యువ బౌలర్లపై విరుచుకుడ్డాడు. స్టీవ్ స్మిత్ 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగడంతో ఆసిస్ 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 208 పరుగులు చేసింది. విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో గురువారం టీ20 సిరీస్ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య ప్రారంభమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మాథ్యూ షార్ట్ 13 పరుగులుతో పాటు, స్మిత్ శుభారంభం ఇచ్చారు. కానీ యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన తొలి ఓవర్లలోనే షార్ట్‌ను బౌల్డ్ చేశాడు. దాంతో మొదటి వికెట్‌కు 31 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కానీ ఆ తర్వాత బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసి ఇంగ్లీస్ అతడు వేసిన 12వ ఓరల్లో సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. తొలి ఓవర్ నుండి దంచుడే పనిగా పెట్టుకున్న కంగారూ ఆటగాళ్లు 19వ ఓవర్ దాకా అదే జోరు కొనసాగించారు. చివర్లో టిమ్ డేవిడ్ 19 పరుగులు చేసి నాటౌట్‌తో ధనాధన్‌గా ఆడి జట్టు స్కోర్‌ను 200 పరుగులు దాటించాడు. అలాగే ప్రసిధ్, అక్షర్ పటేల్ బౌలింగ్‌ను నియంత్రిస్తూ సెంచరీ చేశాడు. టీ20లో అతడికి ఇదే మొదటి సెంచరీ కావడం విశేషం. చివరకు ప్రసిధ్ ఓవర్లో ఇంగ్లీష్ భారీ షాట్ ఆడోబోయి యశస్వీ చేతికి చిక్కాడు. అక్కడితే స్కోర్ కాసింత నెమ్మదించింది. భారత్ బౌలర్లలో ముఖేష్ కుమార్ వికెట్ తీయకున్నా తక్కువ పరుగులు ఇచ్చారు. ?ఇలా భారత్ ఫీల్డర్ల వైఫల్యం కూడా ఆసిస్ పరుగుల ప్రవాహానికి తోడైంది.

# జహీరాబాద్‌కు ‘సంగమేశ్వర’ నీరు

**కాంగ్రెస్ వస్తే పటేల్ - పట్వారీ తప్పదు..**

**ప్రజా ఆశీర్వాదసభలో సిఎం కెసిఆర్**

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ పటేల్, పట్వారి వ్యవస్థ వస్తుందని, ధరణిని తీసేస్తే రైతు బంధు బంద్ అవుతదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే దశాబ్ద కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు 15 సంవత్సరాల పాటు పోరాటం చేశామని, పోరాట ఫలితంగానే కాంగ్రెస్ నాయకత్వం దిగివచ్చి తెలంగాణు 2004లో ఏర్పాటుకు హామి చేసిందని, తాను అమరదీక్షకు దిగడంతో 2009లో తెలంగాణ ఏర్పాటుకు ప్రకటన చేసిందన్నారు. 2009లో తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే తమను మోసం చేసిందని విచారం వ్యక్తం చేశారు. 1969లో 4వందల మందిని, మలిదశలో తెలంగాణ ఉద్యమంలో 1200 మంది యువకుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమైందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ధరణి తీసేస్తే దళారుల రాజ్యం : కెసిఆర్**

ధరణి తీసేస్తే దళారుల రాజ్యం వస్తుందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కలు చెబుతున్నారని వాపోయారు. రైతులు, ప్రజలు ఆలోచించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని అంటున్నా డని, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇటీవల తాండూర్ సమావేశంలో మాట్లాడుతూ తాము 5గంటల కంరెంటు మాత్రమే ఇస్తున్నామని తెలిపారని గుర్తు చేశారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చే 3 గంటల కరెంటు కావాలా, బిఆర్ఎస్ ఇచ్చే 24 గంటలు కరెంటు కావాలా అని ప్రజలను కేసిఆర్ అడిగారు.

## 2022-23లో బిఆర్ఎస్‌కు రూ.683 కోట్ల విరాళాలు

**కేంద్ర ఎన్నికల సంఘానికి వివరాల అందజేత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 23:** బిఆర్ఎస్‌కు అందిన విరాళాల వివరాలను ఆ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. 2022-23 ఏడాదిలో బిఆర్ఎస్‌కు మొత్తం 683 కోట్ల విరాళాలు అందాయి. ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా రూ. 529 కోట్లు,ఎలక్ట్రోరల్ ట్రస్ట్ ఫండ్ ద్వారా రూ.90 కోట్ల విరాళాలు అందాయని పేర్కొన్నారు. మంత్రి గంగుల కమలాకర్ రూ.10కోట్లు, మంత్రి మల్లారెడ్డి రూ.4కోట్లు, గాయత్రీ గ్రానైట్స్ రూ.10కోట్లు, హన్స్ పవర్ కంపెనీ రూ.10 కోట్లు, రాజపుష్ప ప్రాపర్టీస్ రూ.10 కోట్లు అందించినట్లు బిఆర్ఎస్ వివరాలు తెలిపింది.


# షాద్‌నగర్‌లో ఘనంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

**● హాజరైన సినీనటి అనసూయ భరద్వాజ్, పట్టణ ప్రముఖులు**

**షాద్‌నగర్, నవంబరు 23, ప్రభాతవార్త :** వస్త్ర రంగంలో రాణిస్తు అన్ని రకాల కస్టమర్లకు అందుబాటులో ఉండేవిధంగా షాద్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్‌మాల్‌ను గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సినీనటి అనసూయ భరద్వాజ్, టీడీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పట్టణ పురప్రముఖులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు రిబ్బెన్ కట్ చేసి లాంఛనంగా షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు.

అనంతరం సినీనటి, యాంకర్ అనసూయ జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం షాప్‌లో ఉన్న పట్టుచీరలను, విభిన్న రకాల దుస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీఎంఆర్ షాపింగ్ మాల్ ఎంతో నాణ్యతతో కూడిన దుస్తులను అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దారని, షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడానికి ఇక్కడి రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

మొత్తంగా 27 బ్రాంచీలను దిగ్విజయంగా నడుపుతున్న నేడు షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు సహితం తమ సేవలు అందించ డానికి నూతన బ్రాంచీ ప్రారంభించడం చాలా అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... పట్టణంలో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇకపై హైదరాబాద్ వంటి మహానగరాలకు ఇక్కడి ప్రజలు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల దుస్తులు లభించేలా ఏర్పాటు చేశారని నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం సినీనటి అనసూయకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తిరుపతి దేవస్థానం లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు,



పట్టుచీరలను పరిశీలిస్తున్న సినీనటి అనసూయ భరద్వాజ్

ప్రముఖ వ్యాపరవేత్త పాతూరి వెంకట్‌రావు, టీడీపీ సీనియర్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, అన్మారి వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, భవన యాజమని పలబట్ల బాల్‌రాజ్, కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యేడాదిలో ‘పాలమూరు’

≫ సాధన కోసమేనని అన్నారు. కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో..బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలు బేరీజు చేసుకోవాల్సి న అవసరం ఎంతైన ఉందన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కాదా అని ఆయన మండిపడ్డారు. వారి స్వార్థపూరిత ఆలోచనల వల్లనే 60 ఏండ్ల పాటు తెలంగాణ ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా రాష్ట్రం దూసుకెళ్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎంతోమంది నిరుపేదలకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ వంటి పథకాలు ప్రవేశపెట్టడంతో పేదల ఇండ్లల్లో పెండ్లి బాజాలు మోగుతున్నాయని పేర్కొన్నారు. రైతు బంధు పథకం దేశానికే తలమానికం అని, దేశంలోని ఇతర రాష్ట్రాలు సైతం రైతు బంధు పథకాన్ని అవలంభించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని అమలు చేసి రైతుల కష్టాలు తీర్చిందని గుర్తు చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో పాటు రైతు భీమా పథకాలు అమలు చేసి రైతుల కష్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒకరి భూమి మరొకరికి పట్టాలు మార్పిడి చేసి లోనిపోని కొట్లాటకు కారకులయ్యారని, అలాంటి అవకాశం లేకుండా ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి రైతుల భూములకు భద్రత కల్పించామని తెలిపారు. రైతు వేలి ముద్ర వేస్తే తప్ప..సీఎం సైతం మార్చలేని విధంగా ధరణి పోర్టల్ అద్భుతంగా రైతుల భూములకు భద్రత కల్పిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా కల నెరవేర్చడంతో పాటు ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో వికారాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, ఐటీ కార్యకలాపాలు నిర్వహించేలా పరిశ్రమలు సైతం ఇక్కడ నెలకొల్పేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో పాటు, శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను అడ్డుకున్నది కాంగ్రెస్ వారేనని ఆరోపించారు. మళ్ళి అధికారంలోకి వచ్చిన యేడాదిలోపే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను మరో సారి గెలిపిస్తే ఒకే విడతలో దళితబంధు పథకం అమలు చేసి నియోజకవర్గంలోని నిరుపేద దళితులను ధనికులుగా మారుస్తానని హామీ ఇచ్చారు. కత్తి ఒకరికి ఇచ్చి..యుద్ధం మరొకరిని చేయమనడం సరైందికాదని, ప్రతిఒక్కరు ఆలోచించి ఓటువేసి మరోసార్టీ బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని సీఎం కోరారు.

# హుజూర్‌నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**ఆడ కెసిఆర్.. ఈడ ఎస్ఎస్ఆర్ గడ్డం పెంచితే గబ్బర్‌సింగ్ అవుతారా? ఆలోచించి ఓటెయ్యండి : మంత్రి కెటిఆర్**

**హుజుర్‌నగర్(గరిడేపల్లి) నవంబరు 23, ప్రభాతవార్త:** హుజుర్‌నగర్ గడ్డపై గులాబి జెండాను ఎగురవేయాలని శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. హుజుర్‌నగర్ లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆడ కెసిఆర్ ముఖ్యమంత్రి కావటం తథ్యం ఈడ ఎస్ఎస్ఆర్(శానంపూడిసైదిరెడ్డి) ఎమ్మెల్యే కావటం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పనిచేసిన ఎమ్మెల్యే శానంపూడి రెండు సంవత్సరాలు కరోనా సమయాన్ని కాటేసిందని, కేవలం రెండు సంవత్సరాల కాలంలో 4వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని వాటిలో కొన్ని పూర్తికాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన శానంపూడి సైదిరెడ్డిని పూర్తిస్థాయి కాలంలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ పది సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాలలో చేశారని తెలిపారు. ఉత్తమ్ గతమని... భవిష్యత్ కావాలంటే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. గడ్డం పెంచినంత మాత్రాన గబ్బర్‌సింగ్‌లు అవుతారా అని ఆయన ఎద్దేవా చేశారు. సైదిరెడ్డి యువకుడని ప్రతి విషయంలో దూసుకెళ్తున్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి సైదిరెడ్డికావాలా....అవుట్‌డేటేడ్ వ్యక్తి అయిన ఉత్తమ్ కావాలో ఆలోచించాలని కోరారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఒక కుటంబానికి ఒకే టికెట్ అని తీర్మానించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మాత్రం కుటుంబానికి రెండు మూడు టికెట్లు ఇచ్చి వారు పెట్టుకున్న నిబంధనలనే కాలరాసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే చెందుతుందన్నారు. పట్టణాలను



హుజుర్‌నగర్‌లో ప్రసంగిస్తున్న కెటిఆర్

మున్సిపాలిటీలుగా, తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. కరెంటు కావాలో కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఆరు గ్యారెంటలని కాంగ్రెస్‌పార్టీ బిల్డప్ ఇస్తుందని, సొంతపార్టీ ఇచ్చిన డిక్లరేషన్‌ను తుంగలోతొక్కిన కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మవద్దన్నారు. అభివృద్ధి సైదిరెడ్డి రూపంలో మీముందున్నాడని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి అనే రెండు కళ్లలాగా పాలన అందించిందన్నారు. వర్షం వచ్చినా......కెటిఆర్ హుజుర్‌నగర్ చేరే సమయానికి వర్షం వచ్చింది. అయినా పెద్ద ఎత్తున వచ్చిన జనం వర్షంలోనే కెటిఆర్ రాక కోసం ఎదురు చూశారు. కెటిఆర్ కూడా వర్షంలోనే తన ప్రసంగాన్ని కొనసాగించారు. వచ్చిన జనాన్ని చూస్తే ఇది ఎన్నికల ర్యాలీ కాదని, విజయోత్సవ ర్యాలిగా ఉందన్నారు. 24 గంటలు కరెంటు, రైతుబంధు ఇచ్చిన కెసిఆర్ ఈసారి గెలిపిస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికి నెలకు 3వేల రూపాయలు అందించటం జరుగుతుందని, వృద్దులకు పించను 5వేలకు పెంచుతునా న్నమని, గ్యాస్ సిలిండర్‌ను 4వందలకే ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాసోజు శంకరమ్మ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరాన్ని రాజకీయం చేయొద్దు

≫ తెలంగాణలో గ్రీన్ కవర్ 7.7శాతం పెరిగిందని, హరితనిధి ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని, కేజీ టు పీజీ వరకు విద్యను ఉచితంగా గురుకులాల్లో అందించే యత్నాల్లో ఉన్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 2 మెడికల్ కాలేజీలు ఉండేవని, తెలంగాణ వచ్చాక 34 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. వరంగల్‌లో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేశామన్నారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామన్నారు.

తెలంగాణ అద్భుతంగా అభివృద్ధి చెందిందని, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని, కెసిఆర్ వచ్చినంకనే కొత్త జిల్లాలు ఏర్పాటు జరిగాయన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని, జిఎస్డీపీలో అత్యంత వేగంగా తెలంగాణ పెరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం పేదరికాన్ని అత్యంతంగా తగ్గించిందని వివరించారు. పచ్చని పంటలతో తెలంగాణ కళకళలాడుతోందని, తెలంగానలో పంటల దిగుబడి పెరిగిందని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ అన్నపూర్ణగా మారిందన్నారు. 2014లో ధాన్యం ఉత్పత్తి 68లక్షల టన్నులు, 2023లో 3.5 కోట్ల టన్నులు అని తెలిపారు. 46వేల చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించినామని, సాగునీరు రావడంతో సంపద సృష్టించబడిందన్నారు. రైతును రాజును చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని, తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని కేంద్రమే చెప్పిందని తెలిపారు. నల్లగొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేశామని, గ్రామ పంచాయతీలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని, గ్రామీణాభివృద్ధిలో తెలంగాణకు అవార్డులు వస్తున్నాయని, పల్లె ప్రగతితో గ్రామ స్వరాజ్యం స్థాపిస్తున్నామన్నారు. ధరణితో పారదర్శకంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భూలావాదేవీల విషయంలో వేలి ముద్రకు అధికారమిచ్చింది ధరణి మాత్రమేనని తెలిపారు.

## హైదరాబాద్‌లో 7 కోట్లు సీజ్

≫ కాగా ఈ దారిలో ఓ మారుతీ బ్రీజా కారు (టిఎస్02 ఈవై2678) అనుమానితంగా కనిపించడంతో పోలీసులు తనిఖీ చేశారు. కారును నిలిపి అందులో ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా, రెండు బ్యాగుల్లో భారీగా నగదు కనిపించింది. దీంతో వెంటనే పోలీసులు నగదుతో పాటు నగదు తరలిస్తున్న కారు, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నగదును పోలీస్ స్టేషన్‌కు తరలించగా, మొత్తం 5కోట్ల రూపాయల నగదుగా గుర్తించారు. కాగా కారులో ఉన్న వ్యక్తులు డి.సంతోష్, నరేష్, సంపత్‌లు నగదుకు సంబంధించిన సరైన లెక్కలు చూపకపోవడంతో నగదును సీజ్ చేశారు.

**పెద్దఅంబర్‌పేటలో..**

**హైదరాబాద్ (హాయత్‌నగర్), నవంబరు 22 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగురోడ్డు సమీపంలో కారులో తరలిస్తున్న 2 కోట్ల రూపాయల నగదును ఎస్.ఓ.టీ, హయత్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... పెద్దఅంబర్‌పేటలోని సదాశివ ఎన్‌క్లేవ్ నుంచి కారులో 2 కోట్ల రూపాయలను తరలిస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న ఎస్.ఓ.టీ పోలీసులు హయత్‌నగర్ పోలీసులతో కలిసి ఔటర్ రింగురోడ్డు సమీపంలో మాటువేశారు. కారు ఔటర్ జంక్షన్ సమీపంలోని తాజ్‌హోటల్ సమీపంలోకి రాగానే పోలీసులు కారును ఆపి తనిఖీ చేసి అందులో 2 కోట్ల నగదును గుర్తించారు. సదరు డబ్బులు రియల్‌ఎస్టేట్ వ్యాపార లావాదేవీలకు సంబంధించినవిగా కారులోని ఐదుగురు వ్యక్తులు పోలీసులకు తెలిపారు. ఈమేరకు ఉన్నతాధికారులకు సమాచారం అందించిన పోలీసులు నగదును లెక్కించి వారి వివరాలను నమోదు చేసుకున్నారు.



# ఎన్నికల ప్రక్రియ మొదలైంది..

## అలంపూర్ అభ్యర్థి నామినేషన్ విషయంలో జోక్యం చేసుకోలేం: హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** అలంపూర్ బిఆర్ఎస్ అభ్యర్థికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని దాఖలైన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున అలంపూర్‌లో నామినేషన్ వేసిన అభ్యర్థి విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. బిఆర్ఎస్ అలంపూర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విజయుడు జిల్లాలోని ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారని , తన ఉద్యోగానికి రాజీనామా చేయకుండా నామినేషన్ దాఖలు చేయడం నిబంధనలకు విరుద్ధమని ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని ఇదే నియోజకవర్గం నుంచి బిఎస్‌పి తరపున పోటీ చేసిన ఆర్ఎస్ ప్రసన్నకుమార్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే , జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం గురువారం విచారించింది. ప్రసన్నకుమార్, ఎన్నికల కమిషన్ వాదనలు విన్న ధర్మాసనం అభ్యర్థి నామినేషన్ విషయంలో జోక్యం చేసుకోలేమని పిటిషన్‌ను తిరస్కరించింది.

# కాంగ్రెస్ ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్‌గా దివ్యవాణి చౌదరి

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్‌గా కొర్రపాటి దివ్వావాణిచౌదరి నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బి మహేశ్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మధుయాష్కీ ఛైర్మన్‌గా, దివ్వావాణి సంయుక్త కన్వీనర్‌గా తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం వేగం పెంచుతారని మహేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. దివ్వావాణి చౌదరి తెలుగుదేశం నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు.

# పోస్టల్ బ్యాలట్ కొరతతో ఓటు హక్కు వినియోగానికి అడ్డంకి

## ఇసికి కాంగ్రెస్ నేత నిరంజన్ ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** పోలింగ్ డ్యూటీలో వుండే ప్రభుత్వ ఉద్యోగులకు అరకొరగా పోస్టల్ బ్యాలెట్ సరఫరా చేస్తుండటతో ఓటుహక్కు వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా పోస్టల్‌బ్యాలెట్‌లు అందించాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందలేదని వెంటనే ఎన్నికల సంఘం జాయింట్ కమిషనర్ సర్ఫరాజ్ అలి చర్యలు తీసుకోవాలని లేఖరాసి విజ్ఞప్తి చేశానని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఆర్‌వో వద్ద ఓటు వినియోగించే అవకాశం వారికి ఉందని ఆయన గుర్తుచేశారు. వరంగల్ ఈస్ట్‌లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అమరవీరుల స్థూపం వద్ద గోరెటి వెంకన్న కెటిఆర్ ఇంటర్వ్యూ సిఇసి డిజిపి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. కెటిఆర్ అనుమతి ఇస్తేనే రాజకీయ పార్టీలకు సమావేశాల అనుమతి వస్తున్నదని నిరంజన్ ఆరోపించారు.

# హిందీ కోర్సులు విద్వాన్, మాధ్యమ, విద్వాన్ డిగ్రీతో సమానం కాదు

## ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కొన్ని హిందీ కోర్సులు డిగ్రీతో సమానం కాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. హిందీలో నిర్వహిస్తున్న విద్వాన్, విశారద, మాధ్యమ కోర్సులు డిగ్రీతో సమానం కాదని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్సులు డిగ్రీతో సమానమా ? కాదా? తేల్చాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ఇటీవల ఆదేశించింది. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ పలు రాష్ట్రాలను సందర్శించి ఈ కోర్సులకు ఇస్తున్న గుర్తింపుపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదికలో హిందీ కోర్సులు రాష్ట్రం నిర్వహిస్తున్న డిగ్రీ కోర్సులతో సమానం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే విషయాన్ని హైకోర్టుకు నివేదించినట్లు సమాచారం.

# బంగాళాఖాతంలో 26 నాటికి ఉపరితల ఆవర్తనం

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఈ నెల 26వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది 27వ తేదీ కల్లా అండమాన్ తీరంలో వాయుగుండంగా బలపడనుంది. ఇది 28వ తేదీకి ఉత్తర ఈశాన్యంగా దిశ మార్చుకుని బంగ్లాదేశ్ వైపు ప్రయాణిస్తుందని, ఈ క్రమంలో బలపడి తుపాన్‌గా మారనుందని అంచనా వేసింది.

వీటి ప్రభావంతో తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు జల్లులు పడ్డాయి. హైదరాబాద్‌తో పాటు, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట్, భువనగిరి, మహబూబాబాద్, కొత్తగూడెం తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు జల్లులు పడ్డాయి.

# భారీగా తగ్గిన చికెన్ ధరలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** చికెన్ ధరలు భారగా తగ్గాయి. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో ఇంట్లో పూజలు, వ్రతాలతో పలువురు నాన్ వెజ్‌కు దూరంగా ఉంటారు. దీంతో కార్తీక మాసంలో చికెన్ ధరలు పడిపోవడం సర్వసాధారణం. ఈ క్రమంలోనే ఈ ప్రస్తుతం చికెన్ రేట్లు పడిపోయాయి.

ఇటీవల చికెన్ కిలోకు 250 రూపాయల నుండి 300 రూపాయల వరకూ అమ్మకాలు జరిగాయి. కానీ ప్రస్తుతం కిలో చికెన్ విత్ స్కిన్ అయితే 150 రూపాయలు, స్కిన్ లెస్ 170 రూపాయలుగా ఉంది. గడచిన 4 నెలల కాలంలో కిలో చికెన్ ధర చేరుకున్న కనిష్ట ధర ఇదే కావడం విశేషం.

రాబోయే రోజుల్లో చికెన్ ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే కోడిగుడ్ల ధరలు మాత్రం యధావిధంగానే ఉన్నాయి. ఏ మాత్రం వాటి రేట్లు తగ్గ లేదు. ఒక్క కోడి గుడ్డు 6 రూపాయల ధరకు విక్రయిస్తున్నారు.

# కర్ణాటక కరెంటుపై కెసిఆర్ చర్చకు సిద్ధమా?

## కాంగ్రెస్ 90 శాతం హామీలు అమలు పరిచాం
## అన్నభాగ్యకు పది కిలోల బియ్యం ఇస్తున్నాం
## ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కెసి జార్జ్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కర్ణాటక కరెంటు విధానంపై కెసిఆర్, కెటిఆర్ అబద్దపు ప్రచారం చేస్తున్నారని చర్చకు సిద్ధమా అని కర్ణాటక విద్యుత్‌శాఖ మంత్రి కెసి జార్జ్ సవాల్ విసిరారు. గురువారం కెసిజార్జ్ మీడియా ఇంచార్జ్ అజయ్‌కుమార్, మాజీకేంద్రమంత్రి జెడిశీలం, సామరాంమోహన్‌రెడ్డి, వచన్‌కుమార్‌లతో కలిసి గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడారు. కర్ణాటకలో 90శాతం హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది అని ఆయన చెప్పారు. కర్ణాటకలో ఐదుగ్యారెంటీలు అమలు అవుతున్న తీరు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారు, కేంద్రం బియ్యం సరఫరా చేయకపోయినా మేము ప్రభుత్వంకు అన్నభాగ్యపథకం పేరుతో పదికిలోల బియ్యం ఇస్తున్నాం. పేదల కోసం ఇందిరమ్మ చేసిన ఇరువై సూత్రాల పథకం ఇప్పటికి అమలవుతున్నాయి. కర్ణాటకలో కరెంటు లేదని కెసిఆర్ కెటిఆర్ అబద్ధం ఆడుతున్నారు,. రైతుకు అవసరమైన కరెంటు ఇస్తున్నాం. అవాంతరాలు వచ్చినా అమలు చేస్తున్నాం. రైతులు సంతోషంగా కరెంటును అనుభవిస్తున్నారు.

బిఆర్ఎస్ కరెంటు ఇరువైనాలుగు గంటలు ఇవ్వడానికి కాంగ్రెస్ చేసిన కృషి కారణం అని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ,సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక కారణంగా బలపడుతోంది. కాంగ్రెస్ దేశం కోసం శ్రమిస్తోంది. కర్ణాటకలో 200 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నాం దేశంలో మొదట్టమొదటి సారి ఉచిత కరెంటు గృహఅవసరాలకు అందించిన రాష్ట్రం కర్ణాటక అని ఆయన అన్నారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంకు తెలంగాణ డిస్కమ్ 3వేల కోట్ల రూపాయలు బకాయిపడింది. తెలంగాణలో కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారు. ఈ రోజు సాయంత్రం 6 వరకు గాంధీభవన్‌లోవుంటాను కెసిఆర్ కెటిఆర్ చర్చకు రావాలి రైతుకు సరిపడే కరెంటు ఇస్తున్నామన నిరూపిస్తాం అని జార్జ్ మాట్లాడుతూ సవాల్ విసిరినా బిఆర్ఎస్‌నేతలు ముఖంచాటేశారు.

# అసెంబ్లీ ఎన్నికల బరిలో మహిళామణులు

## గెలుపు కోసం హేమాహేమీలతో ఢీ
## గత ఎన్నికలలో ఆరుగురికే ప్రాతినిధ్యం.. ఈసారి బరిలో 33 మంది

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్నది. ఈసారి ఎన్నికల బరిలో 33 మంది మహిళా అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఓటమి అంటూ ఎరుగని నేతలకు సైతం ముచ్చెమటలు పట్టిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. 25 ఏళ్లకే రాజకీయ అరంగేట్రం చేసిన యువతులు రాజకీయ కురువృద్ధులకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఎంతో అనుభవం ఉన్న నేతలు ఈసారి ఎన్నికలలో కూడా తమ గెలుపు నల్లేరు మీద నడకే అని భావిస్తున్న సమయంలో ఈ మహిళా అభ్యర్థుల ధాటికి తట్టుకోలేక కనీసం ఒక్క ఓటుతో గెలిచినా చాలనే స్థాయికి తీసుకొచ్చారు. గత తెలంగాణ అసెంబ్లీలో ఆరుగురు మహిళా ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించగా, ఈసారి ఎన్నికలలో ఏకంగా 33 మంది మహిళా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో ఎంత మందికి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించే అవకాశం వస్తుందో...ఎంత మంది దురదృష్టవంతులో అనే చర్చ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది. కాగా, ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బీఆరెస్, కాంగ్రెస్, బీజేపీ నుంచి 33 మంది మహిళలు ఎన్నికల బరిలో దిగారు. వీరిలో బీఆరెస్ 8 మందిని పోటీలో దింపగా, కాంగ్రెస్ 12, బీజేపీ 13 మంది మహిళలకు తమ పార్టీ పక్షాన ఎన్నికల బరిలో నిలిచే అవకాశం కల్పించాయి. బీఆరెస్ నుంచి మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు సునీతా లక్ష్మారెడ్డి, గొంగిడి సునీత, బాణోతు హరిప్రియ, కోవ లక్ష్మిలు మరోసారి ఈ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కాంగ్రెస్ నుంచి గతంలో మంత్రులుగా పనిచేసిన కొండా సురేఖ, పద్మావతితో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క, మరోసారి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి తొలిసారిగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న వారిలో పీజేఆర్ కూతురు విజయా రెడ్డి, కోట నీలిమ, మొగిలి సునీత, జీవీ వెన్నెల, ఇందిర, యశస్విని రెడ్డి, రాగమయి ఉన్నారు. ఇక అసెంబ్లీలో అడుగుపెట్టే లక్ష్యంగా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అతి పిన్న వయస్కుల్లో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి రాజకీయ ఉద్ధండుడు మంత్రి ఎర్రబెల్లి దయాకరావును ఢీకొడుతోంది. నారాయణపేట కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్టెం పర్ణికా రెడ్డి వైద్య విద్యాభ్యాసం చేస్తూ అధికార పార్టీ అభ్యర్థికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఇక ఎం.ఎ, ఎంసీజే పూర్తి చేసి జర్నలిస్టుగా రాణించిన రాణి రుద్రమ రెడ్డి మంత్రి కేటీఆర్‌ను సిరిసిల్లలో ఢీకొంటున్నారు. హుజూర్‌నగర్‌లో చల్లా శ్రీలతా రెడ్డి, వరంగల్ వెస్ట్‌లో రావు పద్మ, నాగార్జున సాగర్ నుంచి కంకణాల నివేదిత ఎన్నికల బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.



# రాహుల్‌కు ఇసి నోటీసులు

## ప్రధాని మోడీపై 'పనౌటీ' వ్యాఖ్య వివాదం

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ చేసిన పనౌటీ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం రాహుల్ గాంధీకి నోటీసులు పంపింది. అహ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ అక్కడికి వెళ్లడం వల్లే ఇండియా మ్యాచ్ ఓడిపోయిందనే ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేశారు. మన ఆటగాళ్లు దాదాపుగా వరల్డ్ కప్ గెలిచారు, కానీ చెడు శకునం వల్ల ఓడిపోయారు అంటూ వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై బిజెపి విరుచుకుపడింది. ఈ వ్యాఖ్యలతో ఆయన మానసిక పరిస్థితి ఏంటో తెలుస్తోందని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిం ది. ఈ వ్యాఖ్యలపై బిజెపి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ రోజు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని ఇసి నోటీసులు పంపింది. ఈ నెల 25న రాజస్థాన్‌లోని అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలు అక్కడ విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇరు పార్టీల నేతలు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ మరో మారు అధికారంలోకి రావాలని అనుకుంటుంటే, బిజెపి కాంగ్రెస్‌ని గద్దె దించాలని ప్రచారం చేస్తోంది. ప్రధాని మోడీతో పాటు బిజెపి కీలక నేతలు, కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ వంటి వారు ప్రచారం చేస్తున్నారు.

# డిసెంబరు 1, 2, 3 తేదీల్లో మెగా ప్రాపర్టీషో

## హోమ్ లోన్ వితరణలో ఎస్‌బిఐ మార్కెట్ లీడర్
## దేశంలో గృహనిర్మాణ రంగానికి రూ.6.80 ట్రిలియన్ల విడుదల
## 2023-24 ఆర్థిక సంవత్సరం ట్రిలియన్ రూపాయ రుణం విడుదల
## ఎస్‌బిఐ చీఫ్ జనరల్‌మేనేజర్ రాజేశ్‌కుమార్




**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** దేశంలో హోమ్‌లోన్ వితరణలో ఎస్‌బిఐ మార్కెట్ లీడర్‌గా విరాజిల్లుతున్న ఎస్‌బిఐ డిసెంబర్ 1వతేది నుంచి 3వతేదీ వరకు మెగా ప్రాపర్టీ షోను హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబీషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయబోతున్నామని చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ ప్రకటించారు. గురువారం ఎస్‌బిఐ హైదారాబాద్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెగాషోలో 70 బిల్డర్స్ వారికి సంబంధించిన నిర్మాణం లో వున్న 600 ప్రాజెక్టులు ప్రదర్శిస్తారు. సొంత ఇంటి కల సాకరం చేయడానికి వన్‌స్టాప్ పరిష్కారం చేయాలనే సంకల్పంతో ఈ ప్రాపర్టీ షో ఏర్పాటు చేయబోతున్నాం అని ఆయన తెలిపారు. దేశంలో ఎస్‌బిఐ 23వేల శాఖలలో ఇప్పటివరకు 6.80ట్రిలియన్ రూపాయల హోమ్‌లోన్ రుణాలు వితరణ చేసిందని తెలిపారు. 2023-24ఆర్థిక సంవత్సరం 1ట్రిలియన్ రూపాయల హోమ్‌లోన్ వితరణ చేశామని చెప్పారు. తెలంగాణ, హైదరాబాద్ సర్కిల్‌లో 20636 వినియోగదారులకు రూ. 57వేల కోట్లు హోం లోన్ ఇచ్చాము. టాప్‌అప్ రుణాలు రూ.8200 కోట్ల ఇచ్చాము. హైదరాబాద్ సర్కిల్‌లో బిల్డర్‌లకు రూ.700కోట్లు ఈ ఆర్థిక సంవత్సరం కేటాయింపులు చేయగా కొత్తగా రూ.470 కాగా మంజూరు చేయగా 370కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బిల్డర్ టై అప్ ప్రాజెక్టులు 620 వరకు ఉన్నాయని రాజేశ్‌కుమార్ ప్రకటిం చారు.162 బిల్డర్ టైఅప్ సమ్మతి తెలిపామని చెప్పారు. వై ఓ ఎన్ ఓ యాప్ ఓసిఎస్ ద్వారా బ్యాంకు రాకుండానే రుణం పొందవచ్చును అని ఆయన అన్నారు.

# మళ్లీ అధికారంలోకి వస్తే దేవరకొండ మరింత అభివృద్ధి చేస్తాం

## రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

**దేవరకొండ, నవంబరు 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేవరకొండను మరింత అభివృద్ధి చేస్తాంఅని,వందల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం అని మంత్రి కెటిఆర్ అన్నారు.రాష్ట్రంలో 18ఏళ్ల నిండిన ప్రతీ ఆడబిడ్డకు నెలకు 3వేలు,ప్రతి ఇంటికి సన్నబియ్యం ఇస్తామని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం దేవరకొండ పట్టణంలో మీనాక్షి సెంటర్‌నుండి డిండి రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో కెటిఆర్ పాల్గొని మాట్లాడారు. పేదలకు మోడి సర్కార్ మోపిన బండ భారాన్ని తగ్గించేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కంకణం కట్టుకుని ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాక 400వందలకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిదంగా మేనిఫెస్టోలోని ప్రణాళిక ప్రకారం సన్న బియ్యం, కెసిఆర్ బీమా, పెన్షన్, రైతుబందు పెంపు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి చేసుకున్నామని ,కాంగ్రెస్‌కు 11సారు అవకాశం ఇస్తే కరెంటు,మంచినీళుల ఇవ్వలేదని,కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలు వస్తాయన్నారు. బిఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

తండాలను గ్రామపంచాయతీ లుగా చేసిన ఘనత కెసిఆర్‌కె దకినకందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో దేశానికి ఆదర్శంగా ఎన్నో పథకాలను అమలు చేశామన్నారు. స్కాములు చేసి రాష్ట్రాన్ని దోచేయడమే కాంగ్రెస్ పార్టీ నినాదమని కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణపై కెసిఆర్‌కు ఉన్న ప్రేమ కాంగ్రెస్‌వాళ్లకు ఉండదని, తెలంగాణలో కెటిఆర్‌ను కట్టడి చేయడానికి ఢిల్లి పెద్దలు కుట్రలు చేస్తున్నారని అన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి రామావత్ రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కెటిఆర్ రాకతో భారీఎత్తున గులాబి శ్రేణులు తరలి రావడంతో ఒక్కసారిగా దేవరకొండ పట్టణమంతా జనసంద్రంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యానాయక్, వడ్యా రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, హనుమంతు వెంకటేష్‌గౌడ్,వివిద మండలాలు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.

# అధికారమిస్తే తెలంగాణలో యుపి తరహా పథకాలు

## మహనీయుల కలలు కన్న రాజ్యాన్ని నిర్మిస్తాం: బిఎస్‌పి అధినేత్రి మాయావతి




గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నిక సభలో అభివాదం చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిఎస్‌పి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కెసిఆర్ దళిత వ్యతిరేకి అని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి అన్నారు. దళితులను కెసిఆర్ ప్రభుత్వం వారిని చిన్నచూపు చూస్తూ, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తూ, రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆమె ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అణిచివేతకు గురైన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు వచ్చాయని అన్నారు. మండల కమీషన్ సిఫారస్సులు అమలు చేయాలని దేశవ్యాప్తంగా కాన్షిరాం ఉద్యమం చేయడం వల్లే ఓబిసిలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు దక్కాయని అన్నారు.

1989లో మొదటి సారి తాను ఎంపీగా గెలిచాక నాటి విపి సింగ్ ప్రభుత్వం తనకు కేంద్ర మంత్రి పదవి ఇస్తానంటే మంత్రి పదవి వద్దు, మండల కమీషన్ అమలు చేయాలని విపి సింగ్ ప్రభుత్వం మెడలు వంచి దేశంలో మండల్ కమిషన్ సిఫారస్సులను అమలు చేయించామని అన్నారు. దేశంలో బిఎస్‌పి అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలనలో బహుజన వర్గాలకు న్యాయం జరగలేదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం దక్కలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితుల పక్షాన పోరాడుతున్నట్లు బయటకు కనిపిస్తున్నా, కెసిఆర్ మాత్రం దళిత వ్యతిరేకని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంతలా పాలిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌పై, అతని కుమారునిపై పునీత్‌పై పోలీసులు అక్రమంగా తప్పుడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారని విమర్శించారు.

బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా ఆర్థిక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. యూపిలో బిఎస్‌పి నాలుగు సార్లు అధికారంలోకి వచ్చి భూమి లేని పేదలకు భూమి పంచి, లక్షలాది మంది యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. తెలంగాణలో కూడా బిఎస్‌పి అధికారంలోకి వస్తే అటువంటి పథకాలు అమలు చేసి బహుజన మహనీయులు కలలు కన్న రాజ్యాన్ని నిర్మిస్తామని అన్నారు.

# కేరళలో భారీ వర్షాలు, రహదారులు జలమయం

## అస్తవ్యస్తమైన జనజీవనం.. రెడ్అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ

## శబరిమలలో భక్తులకు ఇబ్బందులు, నిలిచిపోయిన దర్శనాలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో ఆ రెండు రాష్ట్రాలలో జనజీవనం అస్తవ్యస్థమైంది. రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. జలమయం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆ రాష్ట్రంలోని ఆయా జిల్లాల యంత్రాంగం ముమ్మరంగా సహాయక చర్యలను చేపట్టింది. పతనంతిట్ట, తరువనంతపురం జిల్లాలలో బుధ, గురువారాలలో కురిసిన భారీ వర్షానికి రహదారులు పూర్తిగా జలమయ్యాయి. పంబ నదీతో పాటు మరికొన్ని నదులలో నీటి మట్టం భారీ స్థాయిలో పెరిగింది.

ఇదిలా ఉండగా, పవిత్ర పుణ్యక్షేత్రమైన శబరిమలలో కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉండటంతో అక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. అయ్యప్ప ఆలయానికి సమీపంలో భారీ స్థాయిలో నీరు నిలిచిపోయింది. ఇప్పటికే భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దర్శనం కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న భక్తులకు తప్ప మిగతా వారికి అవకాశం ఇవ్వడం లేదు. వాతావరణం మెరుగు పడిన తరువాత మాత్రమే సాధారణ భక్తులకు దర్శనానిని అనుమతించడం జరుగుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు.

దీంతో పాటు లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పంబా నదీ తీర ప్రాంత వాసులు జాగ్రత్తగా ఉండాలనీ, మరో రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.




# అభ్యర్థుల హామీల జోరు

హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్

ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులకు స్థానికులకు హామీల జల్లు కురిపిస్తున్నారు. ఎప్పటి నుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యాసంస్థలు, వీధి దీపాలతో పాటు స్థానికంగా నిరుపేద కుటుంబాల్లో యువతుల వివాహానికి లక్ష రూపాయలు, ఉచిత వైద్య సదుపాయం వంటివి కల్పిస్తామని కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులు హామీలు గుప్పిస్తున్నారు.

## అమలయ్యే దాఖలాలు శూన్యం

మరికొందరు ఉచితంగా హెలికాప్టర్ ఎక్కిస్తామని ప్రజల్లో ఆశలు రేపుతున్నారు. మరికొందరు షిరిడి, తిరుమల, శబరిమల, అయోధ్య వంటి ఆలయాలకు తమ ఖర్చులతో తీసుకు వెళతామని, ఈసారి ఓటు తమకు వేసి గట్టెక్కించమని కోరుతున్నారు. అపార్ట్‌మెంటుకు పెయింట్ వేసి కొత్తగా మారుస్తామని, నీటి కొరత ఉన్న ప్రాంతంలో బోర్లు వేస్తే ఖర్చు తామే భరిస్తామని చెబుతున్నారు. అవసరమైతే సంవత్సరం పొడవునా ఉచితంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెబుతున్నారు. వర్షాకాలంలో చాలా కాలనీలు నీటమునుగుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో తమ



ఖర్చులతో భారీ డ్రైయిన్లు నిర్మిస్తామని భరోసా ఇస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు ఏర్పాటుచేసే బాధ్యత తీసుకుంటామని, లేకపోతే రాజీనామా చేసి తప్పుకుంటామని మరికొందరు హామీ ఇస్తున్నారు. అదేవిధంగా కమ్యూనిటీ హాలులో జిమ్‌ల ఏర్పాటు, నిర్వహణ, ఆటల కోసం పరికరాల సరఫరా, వాటితో పాటు వార్డు సమావేశాలకు అయ్యే ఖర్చును తామే భరిస్తామని చెబుతున్నారు. అంతే కాకుండా కాలనీకి బస్సు, ఇతర రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేస్తామని హామీ ఇస్తున్నారు. స్మశాన వాటిక లేనిచోట ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్న స్థానికులకు ఆ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నారు. విద్యుత్ స్మశాన వాటిక వల్ల తక్కువ స్థలంలో త్వరగా ఏర్పాటుచేయవచ్చని, అనుమతులు, ఖర్చులు తాము భరిస్తామని అభ్యర్థులు చెబుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో బస్టాండ్లు, షెల్టర్లు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. అదేవిధంగా దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఈ కాలనీలకు సమీపం నుంచి వెళ్లే విధంగా రూట్ మారుస్తామని, దీనివల్ల స్థానికులకు సౌకర్యంగా ఉంటుందని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తాము చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను ఒక బాండ్ కాగితంపై రాసి ఇస్తున్నారు. తమను గెలిపిస్తే ఈ బాండ్‌ను దగ్గర ఉంచుకుని తనను ప్రశ్నించవచ్చని స్పష్టం చేస్తున్నారు. మొత్తం మీద అభ్యర్థులు హామీలు గుప్పిస్తూ ఏదో విధంగా ఓటర్లను ఆకర్షించి ఎన్నికల్లో గట్టెక్కాలని ప్రయత్నిస్తున్నారు. ఈ హామీలు ఎంతవరకు అమలవుతాయో లేదో కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# గల్ఫ్ ఓట్లపై ఆశలు

**గల్ఫ్ కార్మికుల కుటుంబాల మద్దతు ఎటువైపో**

**గల్ఫ్ నుంచి స్మార్ట్ ఫోన్లతో ఎన్నికల ప్రచారం**

జగిత్యాల బ్యూరో - ప్రభాతవార్త

జగిత్యాల నియోజకవర్గంలో గల్ఫ్ దేశానికి ఉపాధికి వెళ్లిన వారి కుటుంబాల ఓట్లు ఎవరికి వైపు ఉంటాయన్న అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. పొట్టచేతిన పెట్టుకుని విదేశాలకు వెళ్లిన పలువురు అమాయకులు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. అన్యాయం జరిగిందని ఎవరికిమొరపెట్టుకున్నా ఆదుకునేవారు లేరన్న ఆవేదన వారిలో ఉంది. ఈ శాసన సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా 5 స్థానాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీ చేయగా గల్ఫ్ కార్మికుల కుటుంబాలు ఎవరికి మద్దతు తెలిపి ఓటేస్తారో అని సందిగ్ధంగా ఉంది. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు, గత పదేళ్లలో గల్ఫ్ నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో నివసిస్తున్న మరో 15 లక్షల మంది గల్ఫ్ కార్మికులు,వారి కుటుంబ సభ్యులు నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావం చూపనున్నారు.

ఒక ప్రవాసికి తన కుటుంబంలో ముగ్గురు, నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఒక కోటి గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నట్లే. ప్రధానపార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలరు. తమ హక్కులు,సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో గల్ఫ్ గండం పొంచి ఉన్నది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కేసిఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఆత్మ రక్షణలోకి నెట్టేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవల డిచ్‌పల్లి సభలో తెల్ల రేషన్‌కార్డుదారులకు ఇవ్వనున్న రూ.5 లక్షల భీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపజేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. భారీగా విదేశీ మారకద్రవ్యాన్ని పంపిస్తూ దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు.సిరిసిల్ల నుండి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని కృష్ణ ఇండిపెండెంట్‌గా టివి రిమోట్ గుర్తుతో మంత్రి కెటిఆర్‌తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం గుర్తుతో నాలుగు నియోజక వర్గంలో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు.గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ), గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడి కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్ రావు (కోరుట్ల) ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు.

### గల్ఫ్ నుండి గ్రామాలకు కాల్స్..

5 స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా,యుఎఈ (దుబాయి), ఓమాన్ (మస్కాట్), కువైట్, ఖతార్, బహరేన్, ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుండి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్దఎత్తున వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఒ,లాంటి యాప్‌లతో ఆడియో, వీడియో కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్ ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్ దేశాలతో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ దయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సాప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరినొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు.

### గల్ఫ్ ఓటరు ఎవరి వైపు..

గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముథోల్, ఖానాపూర్ (ఎస్టీ), చొప్పదండి (ఎస్సీ), బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్‌లతో పాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూర్ (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలలో గల్ఫ్ ఓటు బ్యాంకు ఎవరిపైపు మొగ్గు చూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున, గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బిజెపిలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది.ఎవరిని వరిస్తుందో చూడాలి.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమి లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తానని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం



చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది.ఈ నేపథ్యంలో గల్ఫ్ కార్మిక కుటుంబాలు 5 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న గల్ఫ్ నాయకుల అభ్యర్థులకు మద్దతు తెలిపి ఓటు వేస్తారని నమ్మకంతో గల్ఫ్ అభ్యర్థులు ఉండగా, అలాగే ఇతర ప్రాంతాల్లో ఉన్న గల్ఫ్ కార్మిక కుటుంబాలు బిజెపి కాంగ్రెస్ పార్టీల్లో ఏ పార్టీకి మద్దతు ఇచ్చి ఓట్లు వేస్తారో సందిగ్ధ పరిస్థితుల్లో గల్ఫ్ సంఘాల అభ్యర్థులు కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు వేయికళ్లతో వేచి చూస్తున్నారు.


# మైనారిటీ ఓట్ల కోసం మల్లగుల్లాలు

హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్

తెలంగాణ ఎన్నికల్లో మైనారిటీ ఓట్లు కీలకంగా ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తే మరికొన్ని నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసిస్తున్నారు. హైదరాబాద్, నిజామబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మైనారిటీల ప్రాబల్యం అధికంగా ఉంటుంది. పాతబస్తీ పరిధిలోని సుమారు ఏడెనిమిది అసెంబ్లీ సిగ్మంట్లలో మైనారిటీ ఓట్ల ప్రభావం అత్యధికంగా ఉంటుంది. ఆరేడు నియోజకవర్గాలో మైనారిటీలకు పక్షాన నిలిచే మజ్లీస్ ఇత్తేహాదుల్ ముస్లమీన్ (ఎంఐఎం) పార్టీ పట్టు సాగిస్తూ వస్తోంది. ఈ నియోజకవర్గాల్లో పాగా వేయాలని పలు పార్టీలు ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. పాతబస్తీలో పట్టు సాధించిన మజ్లీస్ క్రమంగా ఇతర రాష్ట్రాల్లో కూడా పోటీ చేసి విజయం సాధించింది. తెలంగాణలో మాత్రం పాతబస్తీకే పరిమితం అయినప్పటికీ ఏదో ఒక పార్టీకి మద్దతుగా నిలుస్తూ వస్తోంది. గతంలో కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా ఉండే మజ్లిస్ గత ఎన్నికల నుంచి బిఆర్ఎస్ పక్షాన నిలబడింది. ఈసారి పాతబస్తీతో పాటు జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్‌లలో అభ్యర్థులను బరిలో దిగింది. తమ అభ్యర్థులు లేని సిగ్మెంట్లలో బిఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ బహిరంగ ప్రకటన చేశారు. సాధారణంగా ముస్లింలు ఎక్కువ మంది బిజెపికి వ్యతిరేకంగా ఉంటూ వస్తున్నారు. బిజెపి మద్దతు తెలిపిన పార్టీకి ఓట్లు వేయవద్దని కొందరు ముస్లిం పెద్దలు ప్రచారం చేస్తుంటారు. ఈ కారణంగా ప్రస్తుతం బిజెపి కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయ్యిందని బిఆర్ఎస్ శ్రేణులు, బిఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం చేసుకుందని కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నారు. ఇలాంటి ప్రచారం వల్ల మైనారిటీలు తమకే ఓట్లు వేస్తారని ఆయా పార్టీలు భావిస్తున్నాయి. అయితే బిజెపి నేతలు మాత్రం తమకు ఈ రెండు పార్టీలతో సంబంధం లేదని చెబుతున్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింలకు పెద్దపీట వేశారు. దీనితో ముస్లిం మైనారిటీలు బిఆర్ఎస్‌కు అనుకూలంగానే ఉన్నారు. అయితే జాతీయ స్థాయిలో పలు సందర్భాల్లో బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ వ్యవహరించిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా కాశ్మీర్‌లో 370 చట్టాన్ని రద్దు చేయడం, ట్రిపుల్ తలాఖ్ అమలు కాకుండా నిలిపివేయడం వంటి కీలక బిల్లులు వచ్చినప్పుడు బిజెపికి అనుకూలంగా బిజెపి వ్యవహరించిందని భావిస్తున్నారు.

## బిజెపిని సాకుగా చూపించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ యత్నం

అయితే క్షేత్రస్థాయిలో మాత్రం బిఆర్ఎస్, బిజెపిలు పరస్పర ఘాటు విమర్శలతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వాస్తవానికి జాతీయ స్థాయిలో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారు. అయితే తెలంగాణలో స్థానిక పరిస్థితులు, ఎంఐఎం మద్దతుతో బిఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తారు. దీనికి అనుగుణంగానే బిఆర్ఎస్ పార్టీ ముస్లింలకు ప్రత్యేకంగా షాదీ ముబారక్, రంజాన్ తోఫా వంటి పథకాలతో పాటు మహ్మమూద్ ఆలీని ఎమ్మెల్సీగా గెలిపించుకుని కీలకమైన హోంమంత్రి పదవిని ఇచ్చింది.



దీనితో ఈసారి తమకు ముస్లిం మైనారిటీలు మద్దతుగా ఉంటారని బిఆర్ఎస్, జాతీయ స్థాయి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని తమ వైపే ఉంటారని కాంగ్రెస్ భావిస్తోంది. ఇలా ఎవరికి వారు ముస్లిం మైనారిటీలు మద్దతుగా ఉంటారని భావిస్తున్నారు. మహిళలకు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందిగా ఉన్న ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేయడం వల్ల ఆయా వర్గాలు తమకు ఓట్లు వేస్తాయని బిజెపి కూడా అంచనాలు వేసుకుంటోంది.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో పొలిటికల్ హీట్..

ప్రభాతవార్త-ప్రతినిధి, జనగామ

**కడియంకు అగ్నిపరీక్ష**

**ఈసారైనా గెలిచేందుకు ఇందిర ప్రయత్నాలు**

**వికసించేందుకు కమలం ఎదురుచూపు**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సింగపురం ఇందిర, బీజేపీ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి గుండె విజయరామారావు బరిలో నిలిచారు. నియోజక వర్గంలో మొత్తం 9మండలాలు ఉండగా, 119గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 290పోలింగ్ స్టేషన్లతో మొత్తం 2,42,981 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,20,848 మంది, మహిళలు 1,22,132 మంది ఉన్నారు. నియోజకవర్గ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న కడియం శ్రీహరికి ఈ ఎన్నిక ఒక సవాల్‌గా, ఒక అగ్నిపరీక్షగా మారింది. నాలుగుసార్లు డాక్టర్ టి.రాజయ్య ఎమ్మెల్యే ఉన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని కడియం శ్రీహరికి బీఫామ్ ఇచ్చారు. కేసీఆర్ కడియం శ్రీహరిపై పెట్టుకున్న నమ్మ కాన్ని వమ్ముచేయకుండా ఎలాగైనా విజయం సాధించాలని కడియం శ్రీహరి నియోజక వర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా కేసీఆర్ నియోజక వర్గంలో ఏర్పాటుచేసిన సభలకు హాజరై ప్రజలను ప్రభావితం చేస్తుండడం, తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే విజయం సాధించడంపై వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొసమెరుపుగా నియోజకవర్గం మొత్తం గ్రామ అధ్యక్షులు, మండల అధ్యక్షులు అంతాకూడా రాజయ్యవర్గం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉండడం గమనార్హం. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న సింగపురం ఇందిర 2018లో పోటీచేసి ఓడిపోయారు. మరోమారుగా ప్రస్తుత ఎన్నికల్లో టికెట్ సంపాదించి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా మాదిగ సామాజికవర్గం, క్రిస్టియన్ మైనార్టీ ఓటర్లు ఉండడంతో తమకు కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్థానిక మహిళగా, అత్యధికంగా మహిళ ఓటర్లు ఉండడంతో ఈసారి ఓటువేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. గత ఎన్నికల్లో రాజకీయ అనుభవం లేకుండా మందకొడిగా సాగిన ప్రచారం నేడు ప్రచారంలో కడియంపై, ప్రభుత్వంపై విమర్శలుచేస్తూ ప్రచారానికి తెర లేపారు. అదేవిధంగా గ్రామాల్లోని ముఖ్యనాయకులతో చర్చలు జరిపి పార్టీలకు ఆహ్వానిస్తున్నారు. ఇక నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి గుండె విజయరామారావు తానే అసలైన ఉద్యమ కారుడినని ప్రచారం చేపట్టారు. దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాంతీయ పార్టీలతో అభివృద్ధి శూన్యమని, తాను స్థానికుడినని, ఇతరులు స్థానికేతరులు అంటూ ప్రజలు ఓటువేసి గెలిపించాలంటూ తెలిపారు. 75సంవత్సరాల స్వాతంత్ర్యంలో ఏ పార్టీ వ్యక్తి తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని సీఎం చేసి గౌరవిస్తామన్నారు. అదేవిధంగా మాదిగర రిజర్వేషన్లకు బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని, అది చేసి నిరూపిస్తాం అన్నారు. నంబర్ వన్ అవినీతిలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందిందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.







# అడిగింది ఇవ్వకపోతే కండువా మార్చుడే

**ఛోటా నేతల వైఖరితో అభ్యర్థులు ఇక్కట్లు**

హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్

సరిగ్గా ఎన్నికల ప్రచారం జోరందుకుందని అభ్యర్థులు సంతోషపడుతున్న సమయంలో వారితో తిరిగే ఛోటా నాయకులు షాక్‌లు ఇస్తున్నారు. తాము అడిగింది ఇవ్వాలని డిమాండ్ చేయడమే కాకుండా ఎదురుతిరుగుతున్నారు. ప్రతి అభ్యర్థితో సుమారు పది మంది వరకు ఛోటా నాయకులు తిరుగుతున్నారు వీరి అధ్వర్యంలో సుమారు 20 నుంచి 30 మంది కార్యకర్తలు వస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఛోటా నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వారి స్వంతపనులు వదులుకుని తమకోసం తిరుగుతున్నారు కాబట్టి ఖర్చుల మేరకు ఇవ్వడానికి అభ్యర్థులు కూడా వెనుకాడటం లేదు. అయితే ఖర్చు సంగతి పక్కన ఉంచి రోజువారీ మొత్తాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు ఒక్కొక్కరికి 5 వందల రూపాయలు ఇచ్చి భోజనం, టిఫిన్ పెట్టే వారు. అయితే ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతుండటంతో కార్యకర్తలు నుంచి ఛోటా నాయకులకు, ఛోటా నాయకుల నుంచి అభ్యర్థికి వత్తిడి పెరగడం ప్రారంభమైంది. కొన్ని ప్రాంతాల్లో 5 వందలు, నగరాలు, పట్టణాల వంటి ప్రాంతాల్లో 8 వందల రూపాయల వరకు చెల్లిస్తున్నారు. ఛోటా నాయకులు కొందరు లక్ష నుంచి రెండు లక్షల వరకు తీసుకున్నారు. అయితే మరికొద్ది రోజులు మాత్రమే ప్రచారానికి గడువు ఉండటం, ఆతరువాత ఓటర్లను లోబరుచుకోవడానికి నగదు, బహుమతులు ఇచ్చే కీలక కార్యక్రమాలు ఉన్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఛోటా నాయకులు తమకు మరో లక్ష రూపాయల వరకు సర్దాలని, కార్యకర్తలకు రోజుకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకేసారి ఇంత మొత్తం ఇచ్చుకునే స్థాయిలో లేమని, గెలిచిన తరువాత తామే కొంత డబ్బు చెల్లిస్తామని అభ్యర్థులు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అయితే తాము కోరిన డిమాండ్లకు అభ్యర్థులు అంగీకరించకపోతే కండువాలు మార్చడానికి ఛోటా నాయకులు సిద్ధ పడుతున్నారు. ప్రత్యర్థితో బేరసారాలు చేసి అక్కడి నుంచి కొంత మొత్తం తీసుకోవడం, తమతో తిరిగే కార్యకర్తలకు రోజువారీ ఇచ్చే మొత్తాన్ని పెంచడం వంటివి చేయడానికి ఒప్పందాలు చేసుకుంటున్నారు. మరుసటి రోజు ప్రత్యర్థి శిబిరానికి వెళ్లి కండువా మార్చుకుంటున్నారు. అంతే కాకుండా తాము ఇంతకాలం తిరిగిన అభ్యర్థి విజయావకాశాలు సన్నగిల్లాయని, ప్రజలు తిరగబడుతున్నారనో, స్పంధన ఉండటం లేదనో ప్రచారం చేస్తున్నారు. తమ దగ్గర ఇంతకాలం తిని తిరిగిన ఛోటా నాయకులు ఇలా ఏకపక్షంగా కండువాలు మార్చడంతో అభ్యర్థులు మానసిక ఆందోళనకు గురౌతున్నారు. గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికలు పోటీపోటీగా సాగుతున్నాయి. విజయవకాశాలు ప్రత్యర్థులకు సమానంగా కనిపిస్తుండటంతో పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు చేసిన ప్రచారం ఒక ఏతైతే ప్రస్తుతం నుంచి జరిగేది కీలకంగా ఉంది ఈ దశలో అందరినీ కలుపుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపైనా, అభ్యర్థులపైనా ఉంది. అయితే ఛోటా నేతల వ్యవహారశైలి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. గెలుపు ఓటముల అంశం పక్కన పెట్టి ముందు తమ డిమాండ్లు పరిష్కరించాలని వత్తిడి చేస్తున్నారు. మరో వారం రోజుల్లో అభ్యర్థులకు తమతో పని ఉండదు. అందుకే ఇప్పుడే తమ డిమాండ్ పై పోరాడదాల్సి వస్తోందని ఛోటా నాయకులు పేర్కొంటున్నారు. ఒకవేళ తాము మద్దతు ఇచ్చిన అభ్యర్థి విజయం సాధిస్తే తమను పట్టించుకోడని, తమతో మాట్లాడటానికి కూడా సమయం లేనంత బిజీగా నటిస్తారని వారు అంటున్నారు. ఒకవేళ పరాజయం పాలైతే అసలే ఓడిపోయి బాధపడుతుంటే మీరు సమస్యను ఎలా పరిష్కరిస్తానని తప్పించుకుంటారని వారు చెబుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల పోలింగ్ లోగా డబ్బు రాబట్టుకోకపోతే తమను చూసే వారు ఎవరూ ఉండరన్న భావన ఛోటానేతలు, కార్యకర్తల్లో వ్యక్తం అవుతోంది. కాగా కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు డబ్బు తీయడంలేదు. కొందరు తాము తప్పనిసరిగా గెలుస్తామని, మరికొందరు గెలుపు అవకాశాలు లేవని ఏదో ఒక కారణంగా డబ్బు బయటకు తీయడం లేదు. స్వంత డబ్బులు ఖర్చు పెట్టి వీరి వెనుక తిరిగే అవసరం లేకపోవడంతో ఆయా ప్రాంతాల్లో కండువాల మార్చుకునే కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి ఎంత ఖర్చు అవుతుందో ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్‌కు ముందు రోజు డబ్బు పంపకాలు, బహుమతులు అందించడంలో అంతకంటే ఎక్కువ ఖర్చు అవుతుందని అభ్యర్థులు వాపోతున్నారు. ఇదే పరిస్థితి దాదాపు అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల్లో కనిపిస్తోంది. ఏదో విధంగా ఎన్నికల్లో గట్టెక్కడానికి అభ్యర్థులు ఛోటా నాయకులు అడిగినంత ఇవ్వడం, పక్క పార్టీలో వారిని డబ్బుతో ఆహ్వానించడం వంటివి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చివరి క్షణం వరకు శిబిరాలు సందడిగా ఉండాలని, కార్యకర్తల హడావిడి ఉండాలని అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్‌లో టికెట్లు రెండు నెలల క్రితమే ప్రకటించడంతో అప్పటి నుంచే ఈ పార్టీ అభ్యర్థులు రంగంలో దిగారు. దీనితో వీరికి ప్రచారం ఖర్చులు మరింతగా పెరిగాయి. కాగా చాలా నియోజకవర్గాల్లో రెబల్స్‌ను మచ్చిక చేసుకోవడానికి కూడా భారీ మొత్తాల్లో ఖర్చు చేయాల్సి వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎన్నికల్లో బడ్జెట్ పెరిగిపోయిందని అభ్యర్థులు వాపోతున్నారు. మరోపక్క బడా నేతలు తమ ప్రాంతంలో పర్యటనకు వచ్చినప్పుడు ఆ ఖర్చులు కూడా తామే భరించాల్సి వస్తోందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి జాతీయ స్థాయి నేతలు పెద్ద సంఖ్యలో ప్రచారానికి వస్తుండటంతో జనసమీకరణకు భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. ఒక్కొక్క అభర్థి ఖర్చు కనీసం 7 నుంచి పది కోట్లు వరకు ఉంటోంది. ఇక పోటీ ఎక్కువగాను, బలమైన అభ్యర్థులు ఉన్న ప్రాంతాల్ల 50 కోట్ల వరకు ఖర్చుకు కూడా అభ్యర్థులు వెనుకాడలేని పరిస్థితి నెలకొంది.




ఇలాంటి పరిస్థితుల్లో స్వంత పార్టీ కార్యకర్తలే డబ్బుల కోసం డిమాండ్ చేయడం ఆందోళనకు కలిగిస్తోందని అభ్యర్థులు వాపోతున్నారు. ఆత్మీయ సభలు, వనభోజనాలు, రాతి వేళల్లో మద్యం పార్టీలు వంటివి వాటి ఖర్చులు కూడా అభ్యర్థులే భరించాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గతంలో పార్టీ అధిష్టానం నుంచి కొంత మొత్తం చేరేది. ఈసారి అలాంటి దాఖలాలు కనిపించడం లేదని ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులు కొందరు తమ కార్యకర్తల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వారం రోజుల మాత్రమే గడువు ఉండటంతో ఏదో ఒక విధంగా విజయం సాధించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

# పేర్ల తికమక

## అసలు పేరు ఒకటి.. వాడుకలో మరొకటి

### ఎన్నికల్లో అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** అసలు పేరు ఒకటైతే కొసరు పేర్లతో ప్రసిద్ధి చెందుతుంటారు కొంతమంది. ముఖ్యంగా సెలబ్రిటీల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అయితే రాజకీయ నాయకులు కూడా దీనికి తీసిపోలేదు. వారి అసలు పేరు ఒకటి కాగా, వాడుకలో ప్రాచుర్యంలో ఉన్న పేరు మరొకటి. అదే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందిగా మారే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థులు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఇదే సమయంలో తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పేర్ల గందరగోళం నెలకొంది. అసలు పేరు ఒకటి, వాడుకలో మరొకటిగా ఉండటం కొంతమంది అభ్యర్థులకు పెద్ద సమస్యగా మారింది. పోలింగ్ రోజున బ్యాలెట్ పేపర్లలో ఉన్న అసలు పేరు తెలియక, వాడుకలో ఉన్న పేరులో లేకపోవడంతో పలువురి ఓటర్లు తికమకపడే అవకాశం కన్పిస్తోంది. బ్యాలెట్ పేపర్లలో పేర్కొన్న పేర్లతో చూస్తే వీరెవరు కొత్తవారా అనుకునేటట్లుగా ఉన్నాయి. ఇటువంటి వారిలో పోచారం శ్రీనివాసరెడ్డి, శ్రావణి, సీతక్క, రసమయి బాలకృష్ణ, మధు యాష్కి, పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు ఉండటం విశేషం. రసమయి బాలక్రిష్టగా అందరికీ పరిచితుడైన బిఆర్ఎస్ అభ్యర్థి అసలు పేరు ఇరుకుల బాలకిషన్‌గా ఉంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని పాటల రూపంలో ఎలుగెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేశారు. ఇందుకు గాను తెలంగాణలో రసమయి అనే సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి దాని పేరు మీద ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేశారు. దీంతో రసమయి బాలక్రిష్టగా గుర్తింపు వచ్చింది. అప్పటి నుండీ ఆయన పేరు రసమయి బాలక్రిష్టగా స్థిరపడిపోయింది. అయితే బ్యాలెట్ పేపర్లో మాత్రం ఇరుకుల బాలకిషన్‌గా ఉంటుంది. అలాగే జగిత్యాల బిజెపి అభ్యర్థి బండారు శ్రావణి. ఈ పేరు ఎవరిదో సహజంగా స్థానికులకు తెలియదు. అదే భోగ శ్రావణి అంటే ఇట్టే గుర్తుపడతారు. అత్తవారి ఇంటి పేరు భోగ కావడంతో ఆమె భోగ శ్రావణిగా వాడుకలో ఉండగా, బ్యాలెట్ పేపర్లలో మాత్రం బండారు శ్రావణిగానే ఉంటుంది.

ఇక ములుగు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అసలు పేరు ధనసరి అనసూయ. ఈ పేరు కొంత మందికే తెలుసు. అనసూయ సీతక్కగా ఎందుకు మారాల్సి వచ్చిందనేది తెలుసుకుంటే నక్సలిజంలో ఉన్నప్పుడు ఈ పేరు ముందుకొచ్చింది. ఆ సమయంలో ఆమెను సీతక్కగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత జనజీవన స్రవంతిలోకి మారిపోయి, రాజకీయాల్లో రాణించిన ఆమె సీతక్క పేరుతోనే పిలవబడుతున్నారు. బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిది కూడా ఇలాంటిదే. ఆయన అసలు పేరు పరిగె శ్రీనివాస్‌రెడ్డి. శ్రీనివాస్ అనే పేరుతో ఎక్కువ మంది కనిపిస్తుంటారు. దీంతో ఆయన స్వగ్రామమైన బాన్సువాడ మండలం పోచారం గ్రామం పేరుతో ముడిపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామమం పేరే ఇంటి పేరుగా మారి పోచారం శ్రీనివాసరెడ్డి అయింది. అదేవిధంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి అసలు పేరు మారిపోయింది. ఆమె అసలు పేర మాధవరెడ్డిగారి పద్మ. కానీ రాజకీయాల్లో పద్మా దేవేందర్‌రెడ్డిగా గుర్తింపు పొందారు. ఇలా అసలు, వాడుకలో ఉన్న పేర్లతో పలువురు అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్నారు.

## ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఎన్నికలు జరపరా ?

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఎపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రిజిష్టర్డు నెంబరు 21/1973 ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఎస్ జ్యోతి, పద్మావతి ప్రకటించారు. ప్రభుత్వ గుర్తింపు గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్‌కు ఎన్నికల నిర్వాహణకు గత అక్టోబరులో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో ఎన్నికల నిర్వాహణకు అంతా సిద్ధమైంది. అర్హత గల నర్సింగ్ అసోసియేషన్ సభ్యులందరూ నామినేషన్లు దాఖలుకు సిద్ధమయ్యారు. అసోసియేషన్ చట్ట ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఐదు సంవత్సరాల సభ్యత్వం కలిగి ఉండాలి.

ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తదితర పదవులతో ఎన్నికలను నిర్వహిస్తారు. తొలుత ఆయా కేటగిరి ఎన్నికలు జరిగాక రాష్ట్రస్థాయి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ క్రమంలో 25వ తేదీన తొలుత జిల్లా స్థాయి ఎన్నికల నామినేషన్లు నిర్వహించి, డిసెంబర్ 13న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయమైనది. ఈ ఎన్నికలు కో ఆపరేటివ్ సొసైటీ సమక్షంలో జరిపించాలని కొందరు ప్రభుత్వ పెద్దలు నిర్ణయిస్తున్నారు. నర్సులకు ఎటువంటి సంబంధం లేని కోఆపరేటివ్ సొసైటీని ఎందుకు దించుతున్నారో అర్థం కావట్లేదు. ఇది సబబు కాదని కొందరు సభ్యులు వాపోతున్నారు. సమస్యలపై పోరాడుతున్నప్పటికి సరైన గుర్తింపు లేదు. అనివార్య కారణాల రీత్యా నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో సభ్యులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఎన్నికలు లేనందున వివిధ స్థాయిల్లో ప్రభుత్వానికి వినతులు అందచేయడానికి అసౌకర్యంగా మారింది. కరోనా సమయంలో కూడా ప్రాణాలకు సైతం తెగించి నర్సులు తమ సేవలను సమర్థవంతంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి అసోసియేషన్‌కు సత్వరమే ఎనినకలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# భారత్ జట్టుకు కొత్త హెడ్ కోచ్‌గా లక్ష్మణ్!

## ముగిసిన రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం



**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు కొత్త హెడ్ కోచ్‌గా మాజీ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్ రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ భారత్ జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వరల్డ్ కప్ 2023తో ముగిసింది. రెండేళ్ల పాటు భారత్ జట్టుకు కోచ్‌గా సేవలందించిన రాహుల్ కాంట్రాక్ట్ కాలపరిమితి పూర్తయింది. అయితే ఆయన హెచ్ కోచ్‌గా కొనసాగుతాడా లేదా, లేకుంటే బాధ్యతల నుండి తప్పుకుంటాడా అనేది ఇప్పుడు సందిగ్ధం నెలకొంది. 2021లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ పలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన టోర్నీల్లో భారత్ జట్టులో కీలకంగా వ్యవహరించాడు. కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ 2023 డబ్ల్యూటీసీ ఫైనల్, 2022 టీ 20 సెమీ ఫైనల్, తాజాగా వన్డే వరల్డ్ కప్ ఫైనల్ దాకా వెళ్లింది. అయితే రాహుల్ భారత్ జట్టుకు మళ్లీ కోచ్‌గా కనసాగడానికి ఆసక్తి చూపం లేదు. దీంతో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా భారత్ జట్టుకు కొత్త హెచ్ కోచ్‌ను ఎంపిక చేసేందుకు అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ జట్టు మాజీ ప్లేయర్ లక్ష్మణ్‌ను హెడ్ కోచ్‌గా నియమించే విషయమై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలో ఉంది. లక్ష్మణ్‌తో పాటు, మాజీ ఆటగాళ్లు వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే కూడా హెడ్ కోచ్ రేసులో ఉన్నట్లు సమాచారం. కాగా లక్ష్మణ్ ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టీ 20 సిరీస్ మ్యాచ్‌లకు తాత్కాలిక కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. 49 ఏళ్ల లక్ష్మణ్ 2013లో కోచ్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. అప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత మెంబర్‌గా అదే జట్టుకు సేవలందించి 2021లో ఎన్‌సీఏ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఎన్‌సీఏ డైరెక్టర్‌గా ఉండటం వల్ల జట్టులోని ఆటగాళ్ల పిట్ నెస్‌పై ఓ స్పష్టత కూడా ఉంటుంది. గతంలో ద్రవిడ్ డైర్వాజరీలో లక్ష్మణ్ భారత్ ఏతో పాటు సీనియర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. అలాగే అండర్ 19 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడంలో లక్ష్మణ్ కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా ఇదివరకు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లో బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించాడు. లక్ష్మణ్ కెరీర్‌లో టెస్ట్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించాడు. మొత్తం 134 టెస్ట్ మ్యాచ్‌ల్లో 45.50 సగటుతో 8,781 పరుగులు చేశాడు. అందులో 17 సెంచరీలు, 56 అర్థ సెంచరీలు ఉండగా, రెండు సారులన 200 పై బడిన స్కోర్లు చేసి రికార్డు సాధించాడు.



# వరల్డ్‌కప్ వెస్టిండీస్ విజేతపై ఆరేళ్ల నిషేధం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** వెస్టిండీస్ మాజీ క్రికెటర్, రెండు సార్లు ప్రపంచ కప్ విజేత మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల పాటు నిషేధాన్ని విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినందుకు శామ్యూల్స్ దోషిగా తేలాడు. ఇంతకు ముందు 2021 సెప్టెంబరులో శామ్యూల్స్‌పై మొత్తం నాలుగు ఆరోపణలపై అభియోగాలు మోపింది. 2023 అగస్టులో ఆ నేరాలకు సంబంధించి మాజీ వర్డ్ కప్ ప్లేయర్ శామ్యూల్స్ దోషిగా తేలాడు. వెస్టిండీస్ తరపున రెండు 120 ప్రపంచ కప్ ఫైనల్స్‌లో సభ్యుడిగా ఉన్న మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల నిషేధం ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమవుతుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ధృవీకరించింది. ఈ నిషేధం అమలులో ఉన్న సమయంలో శామ్యూల్స్ ఎలాంటి క్రికెట్ ఆడకూడదు. దీని ప్రకారం 2029 వరకూ శామ్యూల్స్ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఎక్కడా కనిపించడు. శామ్యూల్స్ దాదాపు రెండు దశాబ్దాల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హెచ్‌ఆర్ ఇంటెగ్రిటీ యూనిట్ హెడ్ అలెక్స్ మార్షల్ వెల్లడించారు. శామ్యూల్స్ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అవినీతి వ్యతిరేక సెషన్లలో పాల్గొన్నట్లు తెలిపారు. కాగా శామ్యూల్స్ 18 సంవత్సరాల పాటు వెస్టిండీస్ క్రికెట్ జట్టులో కనసాగాడు. అంతర్జాతీయ కెరీర్‌లో 300కు పైగా మ్యాచ్‌లు ఆడిన ఆయన మొత్తం 17 సెంచరీలు చేశాడు. వన్డే కెరీర్‌లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గా చేసిన అనుభవం కూడా ఉంది. 2012 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకపై వీరోచిత ఇన్నింగ్స్ ఆడి వెస్టిండీస్‌కు ఒంటి చేత్తో తొలిసారి టీ 20 ప్రపంచ కప్ అందించాడు.

# నిరాశ పరిచిన భారత్ షట్లర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** భారత షట్లర్లు మరోసారి అభిమానులను తీవ్ర నిరాశపరిచారు. ఈ ఏడాది ఆరంభం నుండి విఫలమవుతూ వస్తున్న ఇండియన్ సింగిల్స్ షట్లర్లు చైనా మాస్టర్స్-2023 టోర్నమెంట్‌లోనూ తన వైఫల్యాన్ని కొనసాగించారు. తాజగా జరిగిన సింగిల్స్‌లో భారత బ్యాడ్మింటన్ ప్లేయర్లు ప్రియాన్షు రజావత్, లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్ ఓటమిపాలై టోర్నీ నుండి నిష్క్రమించారు. తొలుత జపాన్ ఆటగాడు కెంటా నిషిమోటో చేతిలో ప్రియాన్షు రజావత్ 21-17, 21-14 తేడాతో ఓటమిపాయ్యాడు. ఆ తర్వాత చైనా ప్లేయర్ షీ యూకీతో జరిగిన మ్యాచ్‌లో లక్ష్యసేన్ సైతం 21-19, 21-18 తేడాతో పరాజయం పాలయ్యాడు. చివరిగా థాయిలాండ్‌కు చెందిన కున్లావట్ విటిసార్న్ చేతిలో కిదాంబి శ్రీకాంత్ 15-21, 21-14, 13-21 తేడాతో ఓడిపోయాడు. రెండో రౌండ్‌లో అద్భుతంగా పుంజుకున్న శ్రీకాంత్ చివరి రౌండ్‌లో మళ్లీ తేలిపోయాడు. కాగా ఈ ఏడాదిలో లక్ష్యసేన్, జపాన్ మాస్టర్స్, ఫ్రెంచ్ ఓపెన్, డెన్మార్క్ ఓపెన్, హాంకాంగ్ ఓపెన్‌లో పాల్గొనగా, తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. కిదాంబి శ్రీకాంత్ సైతం ఈ ఏడాది ఎనిమిది సార్లు తొలి రౌండ్‌లోనే ఔట్ అయ్యాడు.

# భారత్‌తో అఫ్గానిస్థాన్ తొలి ద్వైపాక్షిక సిరీస్

## జనవరి 11 నుండి మూడు రోజుల టి 20 మ్యాచ్‌లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టోర్నీ ముగిసిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ జట్లు ద్వైపాక్షిక సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు భారత్ జట్టు ఆస్ట్రేలియాతో టీ 20 సిరీస్ ఆడనుండగా, మరోవైపు ఇప్పటి వరకూ ఒక్క వన్డే టీ 20 సిరీస్ కూడా ఆడని అఫ్గానిస్థాన్ జట్టు భారత్‌కు రానుంది. దీనికి సంబంధించి భారత్‌తో అఫ్గానిస్థాన్ తొలి ద్వైపాక్షిక సిరీస్ ఖరారైంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. అఫ్గానిస్థాన్ జట్టు 2004 జనవరిలో భారత్ పర్యటించనుంది. ఈ టూర్‌లో మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. ఈ విషయాన్ని స్వయంగా అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. నిజానికి భారత్, అఫ్గానిస్థాన్ మధ్య సిరీస్ గురించి చాలా కాలంగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు అది ఖరారై షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. జనవరిలో భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య మూడు టీ 20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పర్యటనకు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు అమోదం తెలిపింది. ఈ షెడ్యూల్ ప్రకారం



జనవరి 11, 14, 17 తేదీల్లో అఫ్గానిస్థాన్ మూడు టీ 20 మ్యాచ్‌లు ఆడనుంది. మూడు సిరీస్‌ల్లో భాగంగా తొలి మ్యాచ్ జనవరి 11వ తేదీన మొహాలీలోని పీసీఏ స్టేడియంలోనూ, రెండో మ్యాచ్ అదే నెల 14వ తేదీన ఇండర్ హోల్కర్ స్టేడియంలోను, మూడో మ్యాచ్ 17వ ఏతీన బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలోనూ జరగనున్నాయి. ఇరు దేశాలు పరిమితి ఓవర్ల సిరీస్ ఆడటం ఇదే తొలిసారి. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌క సంబంధించి టోర్నమెంట్లు ఆసియా కప్‌లలో పరిమితి ఓవర్ల క్రికెట్ మాత్రమే అఫ్గానిస్థాన్, భారత్ తలపడ్డాయి. అయితే ఇరు జట్ల మధ్య ఇప్పటి వరకూ ఒకే ఒకన టెస్ట్ మ్యాచ్ జరిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నేతృత్వంలో పురుషుల క్రికెట్ వరల్డ్ కప్ 2023 కోసం ఇటీవల భారత్‌లో పర్యటించిన అఫ్గానిస్థాన్ ఇంగ్లాండ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌పై చిరస్మరణీయ విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే ఈ నెల 23 నుండి ఆస్ట్రేలియాతో భారత్ టీ 20 సిరీస్‌లో విశాఖపట్నంలో తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో వేర్వేరు ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు జరగనున్నాయి.

# అయిదేళ్లలో 3వేల కొత్త ఉద్యోగాలు: టాటా

**ముంబై, నవంబరు 23:** టెక్ దిగ్గజాల నుంచి స్టార్టప్‌ల వరకు పలు కంపెనీలు వరుస లేఆఫ్స్‌తో ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాయి. ఏకంగా లక్షల సంఖ్యలో సిబ్బందికి ఉద్వాసన పలికాయి. ఇక ఫ్రెషర్స్ విషయం అయితే మరీ దారుణం. ఆఫర్ లెటర్స్ ఇచ్చిన సంస్థలు కూడా ఆన్‌బోర్డ్ చేసేందుకు మొహం చాటేశాయి. అయితే ఇప్పుడిప్పుడే పరిస్థితులు మెరుగుపడుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల పలు కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు కొన్ని నివేదికలు వెలువడుతున్నాయి. వాటిలో లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తుల తయారీ కంపెనీ టైటాన్ కూడా ఒకటి. వచ్చే ఐదేళ్లలో దాదాపు 3వేల మంది ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తున్నట్లు కంపెనీ తాజాగా ప్రకటించింది. ఇంజినీరింగ్, డిజైన్, లగ్జరీ, డిజిటల్,డేటా అనలిటిక్స్, మార్కెటింగ్, సేల్స్ సహా పలు డొమైన్లలో



కొత్తగా ఉద్యోగులను చేర్చుకోవాలని యోచిస్తున్నట్లు టైటాన్ తెలిపింది. వీటికి తోడు సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, లేటెస్ట్ కటింగ్ ఎడ్జ్ నైపుణ్యాలు కలిగిన నిపుణుల కోసం వెతుకుతున్నట్లు స్పష్టం చేసింది. 'రాబోయే 5 సంవత్సరాల్లో బిజినెస్‌ను లక్ష కోట్ల వ్యాపారంగా విస్తరించాలని ఆశిస్తున్నాం. ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో భాగంగా 3 వేల మంది ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తున్నాం. వివిధ రంగాలకు చెందిన యువకులు, అనుభవజ్ఞులైన నిపుణుల సమిష్టి కృషితో పరిశ్రమలో మా స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాం' అని టైటాన్ హెడ్ హెచ్‌ఆర్ ప్రియా మతిలకత్ పిళ్లై ఓ ప్రకటనలో తెలిపారు.

# 'ఎక్స్'లో మరో మార్పు ..

**వాషింగ్టన్, నవంబరు 23:** దిగ్గజ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వాణిజ్య ప్రకటనల నుంచి వచ్చే ఆదాయం పడిపోతున్న తరుణంలో దాని అధిపతి ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వేదికపై షేర్ చేసే లింక్స్‌కు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించేలా తిరిగి మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే గతంలో వలే కాకుండా ఇకపై ఇమేజ్లపైనే లింక్‌కు





సంబంధించిన హెడ్‌లైన్ కనిపిస్తుందని పేర్కొన్నారు. పునరుద్ధరిస్తున్న ఈ హెడ్‌లైన్ ఆప్షన్‌కు సంబంధించి ఎలాన్‌మస్క్ ఇతర వివరాలను వెల్లడించలేదు. ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది? అసలు ఇమేజ్‌పై హెడ్‌లైన్‌ను ఎలా చూపించనున్నారే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. లింక్ ప్రివ్యూలకు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించకుండా 'ఎక్స్'లో అక్టోబరులో మార్పులు చేసిన విషయం విదితమే. దాదాపు నెల వ్యవధిలోనే తిరిగి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోనుండడం విశేషం. అక్టోబరులో చేసిన ఆ మార్పుతో వార్తలు, వ్యాసాలకు సంబంధించిన లింక్‌లు కనిపించే విధానమే మారిపోయింది. విషయం తెలుసుకోవడానికి యూజర్లు లీడ్ ఇమేజ్ పైభాగంలో కనిపించే లింక్‌పై కచ్చితంగా క్లిక్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా వార్త, ప్రచురణ సంస్థలు లీడ్ ఇమేజ్‌పైనే హెడ్‌లైన్‌ను రాయడం మొదలుపెట్టాయి. ఎక్స్‌పై యూజర్లు వెచ్చించే సమయాన్ని పెంచడం కోసం పలు మార్పులు చేస్తున్నట్లు మస్క్ ఇప్పటికే ప్రకటించారు. హెడ్‌లైన్ కనిపించడం వల్ల దృష్టి దానిపైకి మళ్లి యూజర్లు లింక్‌పై క్లిక్ చేసి ప్లాట్‌ఫామ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని ఆయన వివరించారు. పైగా లింక్స్‌ను కాకుండా నేరుగా కంటెంట్‌నే పోస్ట్ చేయాలని మస్క్ ప్రోత్సహిస్తున్నారు.

# బ్రాడ్‌కామ్ చేతికి విఎంవేర్!

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా టెక్నాలజీ సెక్టార్ లో ఓ భారీ డీల్ జరిగింది. కంప్యూటర్ చిప్స్ తయారీ సంస్థ బ్రాడ్‌కామ్ 69 బిలియన్ డాలర్లు వెచ్చించి క్లౌడ్ కంప్యూటింగ్ సంస్థ విఎంవేర్‌ను హస్తగతం చేసుకొంది. ప్రపంచవ్యాప్తంగా పలు రెగ్యులేటరీలు ఈ డీల్‌కు ఇప్పటికే ఆమోదం తెలిపాయి. ఇక చైనా రెగ్యులేటరీ నుంచి ఈ డీల్‌కు ఆమోదం ఇప్పించడంలో అమెరికా చురుగ్గా వ్యవ హరించింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీజరిగింది. అది పూర్తయిన తర్వాత చైనా నుంచి బ్రాడ్ కామ్-విఎంవేర్ డీల్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో సాన్‌జోస్ ప్రధాన కేంద్రంగా బ్రాడ్‌కామ్ కార్యకలాపాలు సాగిస్తోంది. సెమీ కండక్టర్ల డిజైన్, డెవలప్‌మెంట్, పంపిణీతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సాఫ్ట్‌వేర్‌ను సేవలు కూడా అందిస్తుంది. ఇక విఎంవేర్ పాలో ఆల్టో కేంద్రంగా పనిచేస్తోంది. ఇది వర్చువల్ స్టేసన్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తుంది. ఇవి ఒక కంప్యూటర్‌లో వర్చువల్‌గా మారో కంప్యూటర్‌ను నడిపించగలవు. ఇవి కంప్యూటర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. ఈరెండు సంస్థల విలీనానికి ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఐరోపాసమాఖ్య, ఇజ్రాయెల్, జపాన్, దక్షిణ కొరియా, దక్షిణ ఆఫ్రికా, తైవాన్, యూకే అనుమతులు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీలో విఎంవేర్ షేర్ల ట్రేడింగ్‌ను నిలిపివేశారు. ఇక బ్రాడ్‌కామ్‌కు చైనాతో, హువావే టెక్నాలజీస్‌తో మంచి సంబంధాలున్నాయి. తొలుత సింగపూర్ కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ ఆ తర్వాత అమెరికాకు ప్రధాన కార్యాలయాన్ని మార్చింది. ఈ సంస్థ 2017లో టెక్ దిగ్గజం క్వాల్‌కామ్‌కు దాదాపు 117 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేసేందుకు డీల్‌నుప్రకటించింది. కానీట్రంప్ ప్రభుత్వం దీనికి అనుమతించేందుకు తిరస్కరించింది. ఆతర్వాత అమెరికా జాతీయభద్రతా అధికారులు ఈ డీల్‌తో చైనా లబ్ధి పొందుతుందని వెల్లడించారు.

# ఐఆర్‌సిటిసి సేవల్లో స్వల్ప అంతరాయం


**న్యూఢిల్లీ, నవంబరు 23:** రైల్వే టికెట్ బుకింగ్ కోసం ఉద్దేశించిన ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో గురువారం ఉదయం అంతరాయం ఏర్పడింది. కొన్ని గంటల పాటు సేవలు నిలిచిపోయాయి. సాంకేతిక లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. తత్కాల్ సమయం కావడంతో యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కొన్ని గంటల తర్వాత సేవలు తిరిగి అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఐఆర్‌సిటిసి అధికారికంగా ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గురువారం ఉదయం నుంచి పలువురు యూజర్లు టిక్కెట్లు బుక్ చేయలేకపోతున్నామంటూ సామాజిక మాధ్యమా ల్లో పోస్టులు పెట్టారు. టికెట్ బుక్ చేస్తుంటే ఎర్రర్ మెసేజ్ వస్తోందంటూ సంబంధిత స్క్రీన్‌షాట్లు షేర్ చేశారు. టికెట్ బుక్ చేసినప్పుడు మెయింటెనెన్స్ కారణంగా ఇ-టికెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని సందేశం వస్తోందని, యాప్‌లోనూ 'అనేబుల్ టు కనెక్ట్' అనే సందేశం కనిపిస్తోం దని తమ పోస్టుల్లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఐఆర్‌సిటిసి సాంకేతిక కారణాల వల్ల ఇ-టిక్కెట్ బుకింగ్‌లో అంతరాయం ఏర్పడిందని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. టెక్నికల్ టీమ్ దీనిపై పనిచేస్తోందని పేర్కొంది. మధ్యాహ్నం 1.55 గంటలకు సేవలు అందుబాటులోకి వచ్చినట్లు మరో పోస్ట్‌లో పేర్కొంది.





# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే కిందకు దిగొచ్చాయి. అక్కడి నుంచి చివరి వరకు తీవ్ర ఒడుదుడుకుల్లో చలించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.43 పాయింట్లు క్షీణించి 66,017.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 9.85 పాయింట్లు నష్టపోయి 19,802 పాయింట్ల వద్ద ముగిసింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.34 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, టాటా స్టీల్, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మామాఎరన్త మాతృసంస్థ హొనాసా కన్జూమర్ షేర్లు గురువారం 20శాతం పెరిగి రూ.422.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.29.40 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదుచేసింది. క్రితం యేడాది ఇదే సమయంలో కంపెనీ రూ.15 కోట్ల నికర నష్టాన్ని నివేదించిందిద. వార్షిక ప్రాతిపదికన ఏకీకృత ఆదాయం 21 శాతం పెరిగి రూ.496 కోట్లకు చేరింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు ర్యాలీ చేశాయి. వరుసగా



మూడు రోజుల పాటు 12శాతం నష్టపోయిన సుజ్లాన్ ఎనర్జీ షేర్లు గురువారం పెరిగాయి. ఇపిసియేతర ఆర్డర్లపై దృష్టిసారించినట్లు కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో షేర్లు పుంజుకున్నాయి. సిఇ ఇన్ఫో సిస్టమ్స్ షేరు గురువారం 1.07శాతం పెరిగి రూ.2,240.90 వద్ద నిలిచింది. నిధుల సమీకరణపై ఓ నిర్ణయం తీసుకోవడానికి కంపెనీ నవంబరు 27న భేటీ కానుంది. రెండు కీలక కంపెనీల్లో ఎల్ఐసి తమ వాటాలను తగ్గించుకుంది. ఎల్ఐసి షేరు 2.51 శాతం పెరిగి రూ.624 వద్ద నిలిచింది.

# వాణిజ్యం

## బిపిసిఎల్ నుంచి భారీ ఆర్డర్..

**ముంబై, నవంబరు 23:** సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీకి బిపిసిఎల్ నుంచి ఆర్డర్ వచ్చింది. అయితే ఆర్డర్ వచ్చిందనే శుభవార్త మార్కెట్లోకి రావడంతో షేర్లు తుపాను వేగాన్ని అందుకున్నాయి. ఏకంగా ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ.79.10 రేటుకు చేరుకున్నాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ నుంచి ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జర్ కోసం సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ ఆర్డర్ అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బిపిసిఎల్ నుంచి





మొత్తం 2,649 ఎసి ఇవి ఛార్జర్ల కోసం ఆర్డర్‌ను అందుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ ఆర్డర్ విలువ ఎంత అనే వివరాలను మాత్రం కంపెనీ ప్రకటించలేదు. దేశవ్యాప్తంగా వ్యూహాత్మకంగా ఇవి ఛార్జర్ల తయారీ, సరఫరా, ఇన్‌స్టాలేషన్‌కు కంపెనీ బాధ్యత వహిస్తోంది. బిపిసిఎల్ ఇ-డ్రైవ్ ప్రాజెక్ట్ కింద ప్రధాన భారతీయ నగరాల్లో పెట్రోల్ పంపులను సన్నద్ధం చేస్తోంది. ఇవి ఛార్జింగ్ సొల్యూషన్‌లను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇవి ఛార్జర్‌ల పరిధిలో 3కెడబ్ల్యూ, 5కెడబ్ల్యూ ఉన్నాయి. ఎసి ఛార్జర్ల తయారీ, ఉత్పత్తి ఇప్పటికే ప్రారంభం కాగా డిసెంబర్ 15 నుంచి ఛార్జర్ల సరఫరా ప్రారంభం కానుంది. తాజా డీల్ ప్రకారం ఆర్డర్ డెలివరీ మూడు నెలల వ్యవధిలో పూర్తవుతుందని సమాచారం. సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో సర్వోటెక్‌లాభం యేడాది ప్రాతిపదికన 300 శాతం పెరిగి రూ.3.12 కోట్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 114 శాతం పెరిగి 85.93 కోట్ల రూపాయలకు చేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.